
## యం.డి జహంగీర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన సీపీఎం అడ్డగుడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్

### ప్రజా సమస్యలపై సుధీర్ఘకాలం పోరాటం చేసేది కమ్యూనిస్టులే




అడ్డగూడూర్/ఫిబ్రవరి 04 (ప్రజాకలం ప్రతినిధి) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యాలయంలో నూతనంగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎన్నికైన యం. డి జహంగీర్ మర్యాద పూర్వకంగా కలిసి సన్మానం చేయడం జరిగింది. అదే విధంగా అడ్డగుడూర్ మండల వ్యాప్తంగా పెండింలో ఉన్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి రానున్న రోజుల్లో పోరాటాలకు సిద్ధం కావాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అదే విధంగా అర్హులైన పేదలందరికి రేషన్ కార్డ్ ఇవ్వాలని భూమి లేని పేదలందరికి బేషరతుగా ఇల్లాంటి షరతులు రైతు ఆత్మీయ భరోసా అందిచాలని డిమాండ్ చేస్తూ రానున్న రోజుల్లో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో కార్తీక్ పాల్గొన్నారు.



## కబ్జాలకు అడ్డగా మారిన నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్

### ప్రభుత్వ భూములను కాపాడడానికి ల్యాండ్ ప్రొటెక్షన్ కమిటీని ఏర్పాటు చేయాలి భాజపా వినతిపత్రం

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని ప్రభుత్వ భూములను కాపాడి ప్రజల అవసరాల కోసం వినియోగించాలని బాచుపల్లి మండల డిప్యూటీ ఎమ్మార్వో ప్రభుదాస్ కి నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు బిక్షపతి యాదవ్, నరేంద్రచౌదరి, ప్రసాద్, రాజుల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని బాచుపల్లి రాజీవ్ గాంధీనగర్ లో గల ప్రభుత్వ భూములు ఆక్రమించి రాత్రికి రాత్రే అక్రమ నిర్మాణాలు జరుపుతూ ఇళ్లను నిర్మిస్తూ ఉన్నారని, అక్రమ నిర్మాణాలను అడ్డుకోవలసిన స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు అక్రమ నిర్మాణాలను అడ్డుకోకపోగా ఆ ఇండ్లకు ఇంటి నెంబర్స్ మరియు ఎలక్ట్రిసిటీ మీటర్స్ జారీ చేయించడం జరుగుతుందని విమర్శించారు. అదేవిధంగా కొత్తగా ప్రభుత్వ భూములలో ఏర్పడుతున్న కాలనీలకు రోడ్ల నిర్మాణాలు చేయడం చూస్తూ ఉంటే అక్రమ నిర్మాణాలను ఎలా ప్రోత్సహిస్తున్నారో అర్థమవుతుందని ఎద్దేవా చేశారు. భారతీయ జనతా పార్టీ పేదవారి ఇండ్లకు వ్యతిరేకం కాదని కానీ బడుగు బలహీన వర్గాలను అడ్డుపెట్టుకొని ఒక్కొక్క ఇంటికి వివిధ రాజకీయ పార్టీ నాయకులు ఐదు నుండి 20 లక్షలు వసూలు చేస్తూ ప్రభుత్వ భూములలో ఇల్లు కట్టుకోవడానికి వారి మద్దతు తెలియజేస్తున్నారని వివరించారు. వారి అండదండలతో నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని ప్రభుత్వ భూములను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు పెద్ద ఎత్తున జరుగుతూ రాత్రికి రాత్రి నిర్మాణాలను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. సర్వేనెంబర్ 186 పక్కన వెలిసిన స్ప్రింగ్ వ్యాలీ మరియు హిల్ కౌంటీల్లో ప్రవేట్ సర్వేనెంబర్ను చూపిస్తూ ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 186లో అక్రమ విల్లాలు వెలిశాయి. సర్వే నెంబర్ 191లో రాత్రికి రాత్రి ఇండ్లు వెలుస్తుతున్నాయని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ ఇతర సర్వే నెంబర్లు ఉన్న ప్రభుత్వ భూములను నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ ముందు నిజాంపేట మున్సిపల్ ఏర్పాటు చేసిన తర్వాత ఏ విధంగా ఉన్నాయో శాటిలైట్ సర్వే చేసి వాటిపైన సమగ్ర విచారణ జరిపి అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని ప్రభుత్వ భూములను కాపాడడానికి ల్యాండ్ ప్రొటెక్షన్ ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేయడంతో పాటు విజిలెన్స్ కమిషన్ ద్వారా విచారణ జరుపాలని డిమాండ్ చేశారు. లేనియెడల న్యాయ పోరాటం చేయడానికి బిజెపి సిద్ధంగా ఉందని ప్రభుత్వ భూములను కాపాడి ప్రజల అవసరాలకు వినియోగించడానికి తగిన చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర జిల్లా, మండల నాయకులు దాసి నాగరాజు గజ్జల సంతోష్ కుమార్, సుమన్ రావు ,పద్మ ప్రసాద్, శేషారావు, విజయలక్ష్మి, సుబ్బారావు, సచిన్, వెంకటేష్ ముదిరాజ్, రాజేష్, నారాయణమూర్తి, శివ, రిపన్ కాశి, శివ, ప్రసాద్, భూపాల్ రెడ్డి, ఉదయ్ కిరణ్, సురేష్, చరణ్, అవినాష్, జనార్ధన్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైబోపేతంగా లక్ష గాయత్రి మహా యజ్ఞం

### లక్ష గాయత్రి మహా యజ్ఞంలో పాల్గొన్న భక్తులు



భూదాన్ పోచంపల్లి జనవరి 04, ( ప్రజా కలం ప్రతినిధి)

పురపాలక కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయంలో 48 వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవం లో భాగంగా లక్ష గాయత్రీ మహా యజ్ఞం పూజా కార్యక్రమం మంగళవారం మహా వైభోపేతంగా జరిగింది. ఉత్సవంలో భాగంగా నవగ్రహ పూజ నైవేద్య నివేదన మంగళహారతి మంత్రపుష్పం పూజా కార్యక్రమాలు వేదపండితుల చేమంత్రోచ్ఛపరణాల నడుమ జరిగాయి భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకోవడంతో ఆలయం కిక్కిరిసిపోయింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సీత సత్యనారాయణ ,ఉపాధ్యక్షుడు భారత్ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి అంకం యాదగిరి, సహాయ కార్యదర్శి గుర్రం కృష్ణ, కోశాధికారి ఇంజమూరు యాదగిరి, ధర్మకర్తలు చిక్క వెంకటేశం, వనం కృష్ణ ,జిట్ట చంద్రమౌళి ,మెరుగు యతినందం, నక్క రామచంద్రం, ఆటిపాముల నాగేష్ ,పేందం పాండు ,బడుగు బాలమని, గుండు జయలక్ష్మి ,దూసుక పద్మావతి, పొట్ట బత్తిని శిరీష, పాల్గొన్నారు.

## ఎల్ఐసీ సంస్థలో విదేశీ పెట్టుబడులను ఉపసంహరించుకోవాలని సమ్మె

సూర్యాపేట, ఫిబ్రవరి 4: ఎల్ఐసి సంస్థలో విదేశీ పెట్టుబడులను, బీమా ప్రీమియంపై జీఎస్టీని ఎత్తివేయాలని మంగళవారం ఎల్ఐసి ఉద్యోగులు, ఏజెంట్లు ఎల్ఐసి శాఖ సూర్యాపేటలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో సమ్మె చేశారు. ఈ సందర్భంగా సమ్మె ను ఉద్దేశించి ఐసిఇ. యు సెక్రటరీ సూర్యాపేట డి. ప్రభాకర్ మాట్లాడుతూ ఎల్ఐసి సంస్థలో విదేశీ పెట్టుబడులను ఉపసంహరించుకోవడమే కాకుండా, బీమా ప్రీమియంపై జిఎస్టిని తీసివే యాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు చాంద్ పాషా, నరేష్ కుమార్, ఎల్లేష్ కుమార్, యాదయ్య, పాపయ్య, రమేష్, సంజీవయ్య,శంకర్ తదితరులు పాల్గొన్నారు.


**SOUTH CENTRAL RAILWAY**

Follow us on X @SCRailwayindia Details of the Tender Notices of S.C Railway can be seen on our website : www.scr.indianrailways.gov.in

PUB/0112

**Tender Notice No. NED /STBA/01/2025 Date: 03.02.2025**

**APPLICATIONS ARE INVITED FOR ENGAGEMENT OF STATION TICKET BOOKING AGENT (STBA) AT NSG-5&6 STATIONS OVER NANDED DIVISION, SOUTH CENTRAL RAILWAY**

Senior Divisional Commercial Manager, Nanded Division, South Central Railway on behalf of the President of India invites sealed applications from Indian citizens/nationals aged 18 years and above for engagement of Station Ticket Booking Agents (STBA) at **08 (Eight)** Stations of NSG-5 / NSG-6 category over Nanded Division, South Central Railway to issue unreserved tickets through Computerized Unreserved Ticketing System (UTS) on commission basis for a period of Three (03) years on allotment.

| Description of Work | Period of Contract | Earnest Money Deposit | Cost of Tender Form | Last date & time for Submission of Tender |
|---|---|---|---|---|
| STBA has to issue Unreserved tickets from Existing Counters at NSG-6 Category stations over Nanded Division. | Three (03) Years | Rs. 2,000/- | FREE | 15.00 Hrs of 07.03.2025 |
| STBA has to issue Unreserved tickets from Existing Counters at NSG-5 Category station over Nanded Division. | Three (03) Years | Rs. 5,000/- | | |

**IMPORTANT DATES**

| | |
|---|---|
| Downloading of Tender applications from S.C.Railway Website | **05/02/2025 To 07.03.2025** |
| Date & Time of submission of Tender Forms | **From 10:00 hrs to 15:00 hrs of 07.03.2025** |
| Date & Time of Closing the Tender Box | **15:00 Hrs. of 07.03.2025** |
| Date & Time of Opening Tender Box. | **15.30 hrs. on 07.03.2025** |

**The list of 08 Stations of NSG-5/ NSG-6 category for engagement of "Station Ticket Booking Agent (STBA)" is as under:**

| Sl. No. | Name of Station | Station Code | Catg. | No. of STBA | Counter Timings |
|---|---|---|---|---|---|
| 1 | Pingli | PIZ | NSG-6 | 1 | Round the clock |
| 2 | Limbgaon | LBG | NSG-6 | 1 | Round the clock |
| 3 | Amanwadi | AMW | NSG-6 | 1 | Round the clock |
| 4 | Hingoli (PF-1 Side) | HNL | NSG-5 | 1 | Round the clock |
| 5 | Pokharni Narsimha | PKNS | NSG--6 | 1 | Round the clock |
| 6 | Navalgaon | NVLN | NSG--6 | 1 | Round the clock |
| 7 | Sahasrakund | SHSK | NSG-5 | 1 | Round the clock |
| 8 | Maltekdi | MTDI | NSG--6 | 1 | Round the clock |

**Note: In case, the last date happens to be a Government Holiday or declared as a Holiday for any reasons, tenders will be opened on the Next Working Day.**

Further details viz Eligibility criteria, nature of work, commission payable, documents to be enclosed etc. please Visit our website **www.scr.indianrailways.gov.in .**

"TENDER FORM FOR ENGAGEMENT OF STATION TICKET BOOKING AGENT (STBA)" must be written on the top of the application forms. Application must be addressed to the Sr. Divisional Commercial Manager, Nanded Division, DRM Office, Nanded, South Central Railway, 431605.

The applications are to be dropped in the Tender Box kept in Room No.102, Sr.DCM Office Nanded in DRM Office Complex, Nanded.

**Note: -** 1. Applications will not be accepted by post/courier. 2. Applications received after **15:00 hrs on 07.03.2025** will not be accepted. 3. Applications without requisite EMD will not be accepted. 4. DDs should be drawn in the name of Sr. Divisional Finance Manager, SCR, Nanded only.

A0144 **Sr. Divisional Commercial Manager/Nanded**


## రియల్ ఎస్టేట్ వ్యాపారి వేణుగోపాల్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి కొంపల్లి మున్సిపాలిటీ రాయల్ పార్క్ లో రియల్ ఎస్టేట్ వ్యాపారి వేణు గోపాల్ రెడ్డి గత నాలుగు సంవత్సరాల నుండి నివాసం ఉంటున్నారు. కొద్ది రోజుల క్రితం తన వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్య చేసుకొని మరణించిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సిరెడ్డి భూపతిరెడ్డి అతని కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారి వేణుగోపాల్ రెడ్డి మరణం చాలా బాధాకరమన్నారు. అతని మరణం వారి కుటుంబానికి తీరని లోటన్నారు. ప్రభుత్వం తరుపున వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా కొంపల్లి మున్సిపాల్టి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్, బొంగురి కిషోర్ రెడ్డి, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, గారిశే రాజు, రాజేష్ ఉప్పల, శివకుమార్ గౌడ్, పూర్ణచందర్ రావు, శ్రీనివాస్ యాదవ్, అంజి ముదిరాజ్, శ్రీనివాస్ గౌడ్, సుదర్శన్ రెడ్డిలతో పాటు తదితరులు పాల్గొన్నారు..




**SOUTH CENTRAL RAILWAY**

Follow us on X @SCRailwayindia Details of the Tender Notices of S.C Railway can be seen on our website : www.scr.indianrailways.gov.in

PUB/0120

**No. Y/C. 256/Comml. Pub/NFR/2024-25. Date: 04/02/2025**

Award of Commercial Publicity contracts through "Out of Home, RDN and Misc Static services, category" over Hyderabad Division.

The schedule of e-Auction is furnished below:

| S No. | Category | Catalogue No | Particulars | Date of Auction | Auction Start Time | Auction closing time |
|---|---|---|---|---|---|---|
| 1 | ADVT-HYB-KCG-OH-120-25-1 (Advertising Out of Home) | HYB-ADVT-KCG | Advertising Rights under Out of Home Category at Kacheguda. | 19.02.2025 | 11.30 | 12.00 |
| 2 | ADVT-HYB-MBNR-OH-121-25-1 (Advertising Out of Home) | HYB-ADVT-MBNR | Advertising rights under Out of Home Category at Mahbubnanagr | 19.02.2025 | 11.40 | 12.10 |
| 3 | ADVT-HYB-MBNR-OSN-122 -25-1 Advertising - On Station Premise (Non-Digital) | HYB-ADVT-MBNR | Advertising Rights under RDN category at Mahbubnagar, Deverkadra & Wanaparthy Road Railway Stations. | 19.02.2025 | 11.50 | 12.20 |
| 4 | MSS-HYB-VAR-BS-75-24-1 (Misc-Static-Services - Battery swapping stations) | MSS-HYB-VAR-BS-75 | Battery Swapping Station at Vidyanagar (Sun-urban) station on Hyderabad Division | 17.02.2025 | 11.00 | 11.30 |
| 5 | MSS-HYB-SFX-GZ-71-24-1 (Misc-Static-Services - Gaming Zone) | MSS-HYB-SFX | Setting up of Gaming Zone (Box Cricket cum Snacks Bar) at Safilguda Railway Station over Hyderabad Division | 17.02.2025 | 11.10 | 11.40 |
| 6 | MSS-HYB-ALW-GZ-81-25-1 (Misc Static-Services - Gaming Zone) | MSS-HYB-ALW-GZ | Gaming Zone at Alwal Railway Station of Hyderabad Division | 17.02.2025 | 11.20 | 11.50 |
| 7 | MSS-HYB-KCG-PS-52-24-1 (Misc-Static-Services - Parcel Scanner | MSS-HYB-KCG-PS | Installation, operation and maintenance of parcel scanners at the earmarked locations of Kacheguda Railway Station | 17.02.2025 | 11.30 | 12.00 |

A0156 **Sr. Divisional Commercial Manager, Hyderabad**


## లక్ష డప్పులు - వేల గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



వలిగొండ ఫిబ్రవరి 04 ప్రజాకలం:

హైదరాబాద్ లో ఈ నెల 7న జరగబోయే లక్ష డప్పులు –వేల గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రెడ్లరేపాక గ్రామశాఖ నాయకులు, పిలుపునిచ్చారు. మంగళ వారం వలిగొండ మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామంలో గ్రామశాఖ అధ్యక్షుడు కందుల శివకృష్ణ ఆధ్వర్యంలో లక్ష డప్పులు వేల గొంతుల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగల ముద్దుబిడ్డ మంద కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ద్వారా 30 ఏళ్ల పోరాటాల ఫలితంగా పద్మశ్రీ పురస్కారం వరించిందన్నారు. ఎమ్మార్పీస్, ఎంఎస్పీ,ఎంఎస్ఎఫ్, ఎంఎంఎస్ సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7 న లక్ష డప్పులు – వేల గొంతులు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని,ఈ కార్యక్రమానికి గ్రామం నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కందుల అంజయ్య, కందుల మహేష్,భాస్కర్,కదిరేణి స్వామి,కందుల సంజీవ, కదిరేణి మహేష్,కందుల ప్రవీణ్,సుక్క రాములు,సుక్క స్వామి,కందుల వెంకటేష్,కందుల నవీన్, రాహుల్, శివ,పోషయ్య,మహేందర్,ఉదయ్,అంజయ్య, యాద య్య, నారాయణ,మైసయ్య ,మహిళలు,తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ శాసనసభ బీఆర్ఎస్ పార్టీ విప్‌గా కెపీ వివేకానంద



ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

తెలంగాణ శాసనసభ బీఆర్ఎస్ పార్టీ విప్‌గా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపీ వివేకానందుని నియమించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పార్టీ అధినేత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకంతో ఈ బాధ్యతను పూర్తి నిబద్ధతతో, పార్టీ ఆదేశాలను పాటిస్తూ, శాసనసభలో పార్టీ ప్రతిష్టను మరింత పెంచేలా పని చేస్తాను" అని పేర్కొన్నారు. పార్టీ నాయకత్వం తనకు ఇచ్చిన ఈఅవకాశాన్ని సమర్థవంతంగా వినియోగించుకుని, పార్టీ అభివృద్ధికి, ప్రజల ఆకాంక్షల నెరవేర్చేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు



**గళం మీది కలం మాది**

మీ ప్రాంతంలో ఏ సమస్యనైనా పరిష్కరించడానికి 'ప్రజాకలం' మీకు తోడుగా ఉంటుంది. మీ సమస్యల వివరాలను, ఫోటోలను మాకు వాట్సప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

జగిత్యాల: 94403 52123
పెద్దపల్లి :9849007793,9121348522
మెట్‌పల్లి : 95535 39999
రుద్రంగి : 86888 05981
ఋగ్గారం : 99897 94948
గోదావరిఖని : 99899 35750
సిరిసిల్ల : 9014368563

◆ కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి ◆





# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

బుధవారం, ఫిబ్రవరి 5, 2025




## ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### - మిషన్ భగీరథ పైపులైను పర్యవేక్షించిన కలెక్టర్



మెట్‌పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 4 (ప్రజా కలం) పట్టణ శివారులో గల మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులను సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పనుల పురోగతిని సమీక్షించి, సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. మిషన్ భగీరథ ప్రాజెక్టు ద్వారా ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో పనులను వేగవంతంగా, నాణ్యతతో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పైప్‌లైన్ లీకేజీలు, మరమ్మతులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రజలకు నిరంతర నీటి సరఫరా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు, సిబ్బంది కలెక్టర్ గారి సూచనలను పాటించి, ప్రాజెక్టు విజయవంతానికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్, డిఆర్డిఓ రఘువరన్, మిషన్ భగీరథ ఈఈ శేఖర్ రెడ్డి, డి.ఈ. ప్రేమ్ కుమార్, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గోధుర్ విడిసి ఆధ్వర్యంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ కు సన్మానం




ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 4 (ప్రజా కలం ప్రతినిధి )గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అందజేసే ప్రతిష్టాత్మక ఇండియన్ పోలీస్ మెడల్ కు మెట్‌పల్లి సీఐ నిరంజన్ రెడ్డిని ఎంపిక చేయడంతో మంగళవారం గోధుర్ గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డిని పట్టణంలోని సర్కిల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. జాతీయ స్థాయిలో అందజేసే ప్రతిష్టాత్మక అవార్డు కు మెట్‌పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ హెూదాలో నిరంజన్ రెడ్డి ఎంపిక కావడం గర్వంగా ఉందని. అవార్డు ప్రదానోత్సవం లో దేశ రాజధానిలో రాష్ట్రపతి నోట మెట్‌పల్లి పేరు వినబడుతుండడం సంతోషదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో గోదురు గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎడపల్లి వెంకటస్వామి, వైస్ చైర్మన్ తడిసిన ప్రవీణ్, క్యాషియర్ రాధారపు రాజు, రైటర్ వల్ల కొండ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## కడుపు నొప్పి తాళలేక వివాహిత ఆత్మహత్య

ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 4 (ప్రజా కలం ప్రతినిధి )

మండలంలోని డబ్బా గ్రామానికి చెందిన వివాహిత కడుపు నొప్పి తాళలేక ఆత్మహత్యకు పాల్పడింది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నునావత్ సునీత w/o రాములు, 38 సం.లు,st లంబాడి డబ్బా అను ఆమెకు తన భర్తతో విడాకులు అవ్వగా దాదాపుగా గత 8 సంవత్సరాల నుండి డబ్బా గ్రామంలోని తన అన్నదమ్ముల స్థలంలో రేకుల షెడ్డు వేసుకొని తన కూతురు అంజలి,10సం.లు తో కలిసి ఉంటున్నది అయితే ఆమెకు గత కొంతకాలంగా తీవ్ర కడుపునొప్పితో



బాధపడుతూ హాస్పిటల్ కి వెళ్లి చికిత్స చేయించుకోవడానికి ఆమె వద్ద డబ్బులు లేక మానసికంగా కృంగిపోయి మంగళవారం రోజున తన కూతురు అంజలి స్కూల్ కి వెళ్ళిన తర్వాత ఇంట్లో ఒక్కతే ఉన్న సమయంలో తన ఇంట్లో రేకుల షెడ్యూల్ రాడ్డుకి చీరతో ఉరికి పెట్టుకొని ఉండగా తన కూతురు అంజలి మధ్యాహ్నం 12 గంటల సమయంలో తినడానికని ఇంటికి రాగా తలుపు ఎంత కొట్టిన తీయకపోయేసరికి అనుమానం వచ్చి మృతురాలి అన్నదమ్ములను పిలువగా వారు వచ్చి తలుపులు పగలగొట్టి చూసేసరికి రాడ్డుకి ఉరి పెట్టుకొని అప్పటికే మరణించినదని, తన చెల్లె మరణం పై ఎవరిపై ఎలాంటి అనుమానం లేదని ఆరోగ్యం బాగాలేక చికిత్స చేయించుకోవడానికి డబ్బులు కూడా లేక మనస్థాపం చెంది ఉరి పెట్టుకొని మరణించిందని తన అన్న అయినా భూక్య కాంతారావు s/o చిన్నస్వామి, 46 సం.లు డబ్బా అను అతను ఫిర్యాదు ఇవ్వగా ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు

## ఆర్ఆర్ బి,ఎస్ఎస్సీ,బ్యాంకింగ్ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ

పెద్దపల్లి,ఫిబ్రవరి 04:(ప్రజాకలం ప్రతినిధి)తెలంగాణ బీసీ స్టడీ సర్కిల్ కరీంనగర్ ఆధ్వర్యంలో ఆర్ఆర్ బి, ఎస్ఎస్సీ,బ్యాంకింగ్ రిక్రూట్మెంట్ పౌండేషన్ కోర్సుకు ఉచిత కోచింగ్ కు దరఖాస్తు చేసుకోవాలని బీసీ స్టడీ సర్కిల్ కరీంనగర్ డైరెక్టర్ డాక్టర్ రవి కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్హులైన ఉమ్మడి జిల్లా కరీంనగర్,జగిత్యాల,పెద్దపల్లి జిల్లాలకు చెందిన నిరుద్యోగులు ఫిబ్రవరి 9వ తేదీ వరకు వెబ్ సైట్ WWW.tgbcstudycircle.cgg.gov.in లోదరఖాస్తు చేసుకోవాలన్నారు.అభ్యర్థి తల్లిదండ్రుల ఆదాయం ఏడాదికి గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.5 లక్షల లోపు,పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షల లోపు ఉండాలన్నారు.రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం ఎంపిక ఉంటుందన్నారు.ఇంటర్మీడియట్ డిగ్రీ పరీక్షల్లో వచ్చిన మార్కుల ఆధారం గా ఎంపిక ఉంటుందన్నారు.దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఫిబ్రవరి 12 నుండి 14,వరకు ఉంటుందన్నారు.మరిన్ని వివరాలకు 0878-2268686 నంబర్ ను లేదా సంప్రదించాలన్నారు.కరీంనగర్ లోని బీసీ స్టడీసర్కిల్ కార్యాలయంలో ఆఫీస్ వేళల్లో నేరుగా సంప్రదించాలన్నారు.

## డబుల్ రోడ్డు నిర్మాణంలోనాణ్యతా ప్రమాణాలు పాటించాలి

### - ఇష్టారాజ్యంగ రోడ్డు నిర్మాణ పనులు - కాంట్రాక్టర్ ని బ్లాక్ లిస్ట్ లో పెట్టాలి

### -బీజేపీ సీనియర్ నేత అమరగాని ప్రదీప్ కుమార్ డిమాండ్

జూలపల్లి,ఫిబ్రవరి 04:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

జూలపల్లి నుండి కాచాపూర్ డబుల్ రోడ్డు నిర్మాణంలో ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగా కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా రోడ్డు నిర్మాణపు పనులు చేస్తున్నారని, రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని బీజేపీ సీనియర్ నాయకులు అమరగాని ప్రదీప్ కుమార్ డిమాండ్ చేశారు.జరుగుతున్న డబుల్ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం స్థానిక బీజేపీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు.అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జూలపల్లి నుండి పెద్దపల్లి డబుల్ రోడ్డు నిర్మాణం కోసం పెద్ద ఎత్తున పోరాటాలు, ఆందోళనలు చేశామని మా ఉద్యమాలకు స్పందించిన ప్రభుత్వం 19.80 కోట్ల రూపాయలు మంజూరు చేస్తే ఇంజనీరింగ్ అధికారులు,కాంట్రాక్టర్లు కుమ్మక్కై ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు.ఇష్టారాజ్యంగా రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.క్షేత్రస్థాయిలో ఫీల్డ్ మీద ఉండి పనులు చేయించాల్సిన స్థానిక జూనియర్ ఇంజనీర్ కార్యాలయంలో కూర్చొని రికార్డులు చేసి బిల్లులు చేస్తాడనే ధీమాతో,ఇంజనీరింగ్ అధికారుల అండదండలు ఉన్నాయణే ధైర్యం తోనే కాంట్రాక్టర్ తనకు నచ్చిన రీతిలో నిర్మాణపు పనిచేస్తున్నారని



ఆరోపించారు.ధనార్జణే ధ్యేయంగా కాంట్రాక్టర్లు,ఇంజనీరింగ్ అధికారులు కుమ్మక్కై ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ధ్వజమెత్తారు.స్థానిక ప్రజాప్రతినిధులకు వాటాలు ముట్టిన కారణంగానే ఈ నిర్మాణపు పనులపై నిర్లక్ష్య వహిస్తున్నారని,ఎన్నో ఏండ్ల పోరాటం తర్వాత మంజూరైన ఈ రోడ్డు నిర్మాణం స్థానిక ప్రజాప్రతినిధులు,ఇంజనీరింగ్ అధికారులు రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్ ఉమ్మడి నిర్లక్ష్యం కారణంగా ఈ రోడ్డు మూాలాల ముచ్చట గాని నిలిచిపోనుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా రోడ్డు నిర్మాణంలో పకడ్బందీగా నాణ్యత ప్రమాణాలు పాటించి పాటిస్తూ నిర్మాణపు పనులు చేపట్టాలని లేనిపక్షంలో న్యాయస్థానాన్ని ఆశ్రయించైనా ఇంజనీరింగ్ అధికారుల కాంట్రాక్టర్ల భరతం పడతామని హెచ్చరించారు. ఆయన వెంట బీజేపీ నాయకులు పెద్దోళ్ల ఐలయ్య,దొడ్ల రాజిరెడ్డి, బొజ్జ సంపత్,కంచి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ప్రజలమధ్య చిచ్చు కుతిల ప్రయత్నాలు మానుకో

### తమవర్గం జోలికి వస్తే చూస్తూ ఊరుకోబోము - రెడ్డి జేపీసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రారెడ్డి

పెద్దపల్లి,ఫిబ్రవరి 04:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

రాజకీయ పబ్బంకోసం సమాజంలోని కులాల మధ్యన కుంపటి రాజేస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తీరు మార్చుకోవాలని పెద్దపల్లి జిల్లా రెడ్డి జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పలకల చంద్రారెడ్డి హెచ్చరించారు.ఈ మేరకు మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చంద్రా రెడ్డి మాట్లాడుతూ వంగల్ కేంద్రంలో ఆదివారం జరిగిన బీసీ సభలో రెడ్డి సామాజిక వర్గంపై తీన్ మార్ మల్లన్న చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు.ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకొని రెడ్డి సామాజిక వర్గానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో అన్ని గ్రామాలలో



కులాలకు అతీతంగా అన్నదమ్ముల్లా కలిసి ఉండడం సర్వసాధారణమని,ఎన్నికల కోసం ఒక వర్గాన్ని కించపరుస్తూ మాట్లాడడం సమంజసమా అంటూ ప్రశ్నించారు. అన్ని వర్గాల ఓట్లతో ఎమ్మెల్సీగా ఎన్నికై,ఈవిధంగా రెడ్డిలను కించపరుస్తూ మాట్లాడడం శోచనీయమన్నారు.తెలంగాణ రాష్ట్రంలో రెడ్డి కులస్తుల సహనాన్ని పరీక్షించవద్దని హెచ్చరించారు. రాష్ట్రంలోని రెడ్డి కులస్తులు అందరి క్షేమాన్ని కోరుకుంటారని అని ఆయన అన్నారు.ఇప్పటికైనా తీన్మార్ మల్లన్న తన తీరు మార్చుకొని రెడ్డి కులస్తులపై చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని చంద్రారెడ్డి డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ హయాంలోనే రైతు ఆత్మహత్యలు

### - మాజీ మంత్రివర్యులు నిరంజన్ రెడ్డి..




ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 4 (ప్రజా కలం ప్రతినిధి )

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతు ఆత్మహత్యలు పెరుగుతున్నాయని మాజీ వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు ఇబ్రహీంపట్నంలో గతనెల 20న ఆత్మహత్య చేసుకున్న రైతు పిట్టల లింగన్న కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ రైతు కమిటీ సభ్యులతో కలిసి పరామర్శించి ఇబ్రహీంపట్న మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు నిరంజన్ రెడ్డి మాట్లాడుతు పిట్ల లింగన్న మృతి కలచివేసిందని అన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వంలోనే వ్యవసాయం రైతులు సస్యశ్యామలంగా ఉన్నారని అన్నారు. నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ సర్కారు మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని అన్నారు. రైతు కమిటీ ద్వారా రైతు ఎక్కడ ఆత్మహత్యలు చేసుకున్న అక్కడికి వెళ్లి పరామర్శిస్తామన్నారు. ఏ రాష్ట్రంలోనూ ఎక్కడ ఎన్ని కమిటీలు వచ్చినా ఏ కమిటీ కూడా రైతుబంధు గురించి చెప్పలేదని రైతుబంధు గురించి ఆలోచించిన ఒకే ఒక మహనీయుడు కేసీఆర్ అని అన్నారు. రైతులు అధైర్య పడకుండా ఆత్మహత్య చేసుకున్న పోరాటమే ధ్యేయంగా పనిచేసుకోవాలని సూచించారు. అనంతరం సంక్షేమ శాఖ మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతు టిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకే రైతు కమిటీని ఏర్పాటు చేశామని అన్నారు. గత 10 ఏళ్ల టిఆర్ఎస్ పాలన కంటే మెరుగైన పాలన అందిస్తారేమో అనుకుంటే రాష్ట్రాన్ని అంధకారంలోకి తెచ్చారని ఎద్దేవ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూటకు ఒక మాట చెబుతూ రైతులను నమ్మించి మోసం చేశారని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా పూర్తిస్థాయిలో రుణమాఫీ జరగలేదని విమర్శించారు.ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, మాజీ మంత్రులు పువ్వాడ అజయ్, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి,రసమయి బాలకిషన్, మాజీ జడ్పీ చైర్మన్ దావ వసంత, డీసీఎంఎస్ చైర్మన్ ఏల్లాల శ్రీకాంత్ రెడ్డి,మాజీ మార్కుఫైడ్ చైర్మన్ లోక బాపు రెడ్డి, వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, రెబ్బస్ రాజేందర్, సంఘం సాగర్, సున్నం సత్యం, ఆరేళ్ల రాజా గౌడ్, కంఠం రమేష్, పుప్పాల నర్సయ్య, కోటి అరుణ్, దుద్దుల మైపాల్ తదితరులు పాల్గొన్నారు

## రథసప్తమి వేడుకలలో ఖని కోలాటం బృందం

గోదావరిఖని, ఫిబ్రవరి 4:
(ప్రజా కలం ప్రతినిధి)

తిరుమల తిరుపతి దేవస్థానం రథసప్తమి వేడుకలలో కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామీ సన్నిధిలో కోలాటం ఆడుటకు ఖని వాసులకు అవకాశం వచ్చిందని మేడి తిరుపతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంగళవారం రథసప్తమి రోజున మేడి తిరుపతి ఆధ్వర్యంలో గోదావరిఖని, 8ఇంక్లైన్ కాలనీ, రామగుండం, మంచిర్యాల తదితర ప్రాంతాల నుండి 200 మందికి తిరుమల తిరుపతి దేవస్థానం లో స్వామీ వారి వాహన సేవల యందు కోలాటం ఆడుటకు అవకాశం లభించిందని పేర్కొన్నారు. ఈ సందర్భం గా స్వామీ వారి నాలుగు మాడ వీధుల



యందు వివిధ వాహన సేవల యందు కోలాటం ఆడడం జరిగిందనీ తెలిపారు. సూర్యప్రభ వాహనం, హనుమాన్ వాహనం, గరుడ వాహనం, చంద్రప్రభ వాహనం తదితర వాహనముల ముందు కోలాటం ఆడటం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో విజయ లక్ష్మి, ప్రమీల, లత, అన్నపూర్ణ, క్రాంతి, లక్ష్మి కళ, వెంకట్ రెడ్డి, భవాని శ్రీను తదితర కోలాటం సభ్యులు 200 మంది పాల్గొన్నారు.

## వృద్ధుల సంరక్షణకు ప్రత్యేక చట్టాలు


### - సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఫిబ్రవరి 4:తల్లిదండ్రులు,వృద్ధుల పోషణ సంరక్షణకు ప్రత్యేక చట్టాలున్నాయని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ అన్నారు. మంగళవారం కోరుట్ల డివిజన్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ కార్యాలయంలో తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన వయోధికుల సంరక్షణ చట్టం పుస్తకాలను అసోసియేషన్ ప్రతినిధులకు,సభ్యులకు హరి ఆశోక్ కుమార్ పంపిణీ



చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ సిటీజెన్లకు వయోవృద్ధుల చట్టం పై ఈ పుస్తకాలు అవగాహన కల్పిస్తాయన్నారు. కోరుట్ల డివిజన్ లో నిరాదరణకు గురవుతున్న వృద్ధులకు సేవలు అందిస్తు,వారి సమస్యలను ఆర్డీవో దృష్టికి తెస్తూ పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి రాజ్ మోహన్, కోశాధికారి లక్ష్మినారాయణ,ఉపాధ్యక్షుడు సైఫోద్దీన్, సంయుక్త కార్యదర్శి టి.రాజయ్య తదితరులను,వారి సంఘ ప్రతినిధులను అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పి.హన్మంత రెడ్డి, కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి జీ.రాజ్ మోహన్,కోశాధికారి నల్ల లక్ష్మీ నారాయణ,ఉపాధ్యక్షుడు ఎం.డి.సైఫోద్దీన్, సంయుక్త కార్యదర్శి టి.రాజయ్య,అల్లూరి బాపు రెడ్డి,చిలుక గంగారాం,తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారంలో ఎమ్మార్పీఎస్ వేయి గొంతుల లక్ష డప్పుల పోస్టర్ ఆవిష్కరణ



ఎండపల్లి, ధర్మారం ఫిబ్రవరి 04 : ( ప్రజా కలం ప్రతినిధి ) ధర్మపురి నియోజకవర్గం ధర్మారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద మంగళవారం రోజున ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వేయి గొంతుల లక్ష దప్పులు పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మద్దునాల మల్లేశం ప్రధాన కార్యదర్శి శాతరాజుల సుమన్ మాట్లాడుతూ ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్ లో జరగబోయే కార్యక్రమాన్ని ప్రతి మాదిగ బిడ్డ సంకన దప్పు వేసు కొని ప్రతి గ్రామం నుండి కదలి రాగలరని కోరడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకు లు బొల్లి స్వామి గొట్టే లింగన్న దూడ సురేష్, మార్కెట్ డైరెక్టర్ కాంపల్లి రాజేశం కాశీపాక శ్రీనివాస్ ఎమ్మార్పీఎస్ మల్లాపూర్ అధ్యక్షులు మానుపాటి నరేష్ గౌరవ అధ్యక్షులు మల్లేశం మేడారం అధ్యక్షులు ఎల్తూరి మల్లేశం, వైస్ ప్రెసిడెంట్ దూడ శ్రీధర్, ఎల్తూరి రాజేందర్, గాజుల ఎల్లయ్య, ఎద్దుల స్వామి, రాజేశం బిసి కుల సంఘాల నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## సమతుల్య ఆహారంతో ఆరోగ్య భద్రత

### పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ - క్రెసెంట్ లో ఫుడ్ ఫెస్టివల్



పెద్దపల్లి,ఫిబ్రవరి 04:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) ప్రతి వ్యక్తి సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా వారికి ఆరోగ్య భద్రత ఉంటుందని పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ తెలిపారు.పెద్దపల్లి సుభాష్ నగర్ క్రీసెంట్ హై స్కూల్ లో మంగళవారం ఫుడ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏసిపి జి.కృష్ణ,సిఐ ప్రవీణ్ కుమార్,మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏసిపి కృష్ణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తీసుకోవాల్సిన ఆహారం,ఆహార పద్ధతుల గురించి వివరించారు. పాఠశాల సీఈవో తహబిలాల్ సమతుల్య ఆహారం ఇచ్చే బాధ్యత,వారి ఆరోగ్యం పట్ల తల్లిదండ్రుల పాత్ర గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో నర్సరీ నుండి పదవ తరగతి వరకు డిజిటల్ క్లాస్ రూమ్స్ ప్రారంభించారు.వచ్చే విద్యా సంవత్సరం నుండి పాఠశాలలో ప్రతి క్లాసులో పూర్తిస్థాయిలో డిజిటల్ క్లాస్ రూమ్స్,టీచర్స్ కి టాబ్స్ అందించి తరగతుల్లో విద్యా బోధన జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జమీరుద్దీన్,ప్రిన్సిపాల్ విజయ్ కుమార్,అధ్యాపకులు, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా అధ్యక్షుడికి సన్మానం

పెద్దపల్లి,ఫిబ్రవరి 04:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా కర్రె సంజీవ రెడ్డి ఎంపిక కావడం పట్ల ఎలిగేడు బీజేపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. నూతన జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి ని మంగళవారం ఎలిగేడు బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ



సందర్భంగా ఆయన్ను శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా అధ్యక్షున్ని కలిసిన వారిలో ఎలిగేడు మండల బీజేపీ సీనియర్ నాయకులు రంజిత్ రెడ్డి,అమరగుండ గంగయ్య,కీర్తి లింగమూర్తి,రాయపాక మనోహర్ లు ఉన్నారు.

ప్రజాకలం
బుధవారం, ఫిబ్రవరి 5, 2025

# సామూహిక మరణాలను ఆపాల్సిందే

సంగం నోస్ వద్ద వేర్వేరుగా వచ్చి గంగా, యమునా నదీ ప్రవాహాలు ఒక్కటిగా కలిసిపోయి ముందుకుసాగడం చూడొచ్చు. ఇక్కడ రెండు నదులు వేరువేరు రంగులలో కనిపిస్తాయి. యమునా నదీజలాలు లేత నీలం రంగులో, గంగాజలం కొద్దిగా బురదమయంగా కనిపిస్తుంది. యమునా నది ఇక్కడ గంగానదిలో కలిసి అంతర్థానమవుతుంది. అంతర్వాహినిగా సరస్వతి నది సైతం సంగమించే ఈ ప్రాంతాన్నే కుంభమేళాలోని ప్రధాన సంగం ఘాట్‌గా చాలా మంది భావిస్తారు. వివిధ సంప్రదాయాలకు చెందిన అఖాడా సాధువులు తమ ఆచారాలు, అమృత స్నానాలను సంగం నోస్ వద్దే ఆచరించడం ఆనవాయితీగా వస్తోంది. శతాబ్దాల క్రితం జనాభా తక్కువ. అందులోనూ ఈ స్థాయిలో భక్తజనకోటి లేదు. కాబట్టి ఆనాడు కుంభమేళాకు విచ్చేసిన భక్తులంతా కేవలం ఈ త్రివేణి సంగమ స్థలి వద్దే పవిత్ర స్నానాలు ఆచరించేవారని స్థానికులు చెబుతున్నారు. దీంతో తాము కూడా ఈ సంగం నోస్ వద్దే పుణ్యస్నానాలు ఆచరించాలని ఈ విషయం తెల్సిన చాలా మంది భక్తులు భావిస్తారు. వాస్తవానికి 4,000 హెక్టార్లలో విస్తరించిన ఘాట్‌లలో సంగం నోస్ కూడా ఒకటి. సంగం నోస్ వద్ద ఎక్కువ మంది స్నానాలు ఆచరించడానికి వీలుపడదు. కానీ జనం ఇక్కడే ఎక్కువగా స్నానాలు చేసేందుకు ఆసక్తి చూపడంతో యోగి ఆదిత్యనాథ్ సర్కార్ దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఒడ్డు వెంట ఇసుక బస్తాలు వేసి, డ్రెడ్జింగ్ చేసి ఎక్కువ మంది కొనదాకా వచ్చి స్నానాలు చేసేలా దీనిని పెద్ద ఘాట్‌గా మార్చారు. కుంభమేళాలో మౌని అమావాస్య సందర్భంగా కోట్లాది మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించడానికి రావడంతో తొక్కిసలాట చోటు చేసుకోవడం దురదృష్టకరం. ఈ దుర్ఘటనలో పదుల సంఖ్యలో భక్తులు మృతిచెందడంతో పాటుగా 60 మంది గాయపడినట్లు వార్తలు వస్తున్నాయి. గతంలో కూడా కుంభమేళాతో పాటుగా పర్వదినాలు, ఆధ్యాత్మిక సమ్మేళనాల సందర్భంగా ఇలాంటి తొక్కిసలాట ఘటనలు చోటు చేసుకున్నాయి. వందలమంది ప్రాణాలు కోల్పోయారు. లక్షల సంఖ్యలో భక్తులు హాజరయ్యే వేడుకల ఏర్పాట్లలో పాలకులు ఎంత అప్రమత్తంగా ఉండాలో ఈ ఘటనలు గుర్తు చేస్తున్నాయి. భక్తులు సైతం జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరాన్ని ఇవి నొక్కి చెప్తున్నాయి. వదంతులు, భక్తుల్లో భయాలు, తామే ముందుండాలనే తొందరపాటు కారణంగా జరిగే తోపులాటలే ఎక్కువగా ప్రాణనష్టానికి కారణమవుతున్నాయి. గత ఏడాది ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్‌లో భోలే బాబా సత్సంగ్‌లో జరిగిన తొక్కిసలాటలో వందమందికి పైగా ప్రాణాలు కోల్పోయిన ఘటన ఇంకా కళ్లముందు మెదలుతూ ఉంది. బాబా పాదధూళి కోసం భక్తులు ఎగబడ్డంతో జరిగిన ఈ తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన వారిలో అత్యధికులు మహిళలే. మొన్నటికి మొన్న తిరుమల వెంకన్న సన్నిధిలో ముక్కోటి దర్శనం టోకెన్ల కోసం భక్తులు ఒక్కసారిగా ఎగబడ్డంతో తొక్కిసలాట జరిగి ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోగా, 40 మంది గాయపడ్డారు. ఇలాంటి దుర్ఘటనల్లో ప్రాణాలు కోల్పోయే వారిలో ఎక్కువ మంది మహిళలు, చిన్న పిల్లలే ఉంటుండడం గమనార్హం. మహిళలు ఆందోళనకు గురికావడం లేదా కిందపడిపోవడం, తల్లుల చేతుల్లో లేదా వెంట ఉండే చిన్నారులు కూడా వారితో పాటే ఊపిరాడక చనిపోవడమే ప్రధాన కారణం. 2005లో మహారాష్ట్రలోని మంధర దేవి ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు వెళ్లడం, ఆలయమెట్లపైనుంచి జారి భక్తులు ఒకరిపై మరొకరు పడ్డంతో 340 మంది ప్రాణాలు కోల్పోయారు. 2008లో హిమాచల్‌ప్రదేశ్‌లో నైనాదేవి ఆలయంలో జరిగిన తోపులాటలో 162 మంది భక్తులు దుర్మరణం పాలయ్యారు. కొండచరియలు విరిగిపడుతున్నాయన్న వదంతులే ఈ ప్రమాదానికి కారణం. 2008లో రాజస్థాన్‌లోని చాముండేశ్వరీ దేవి ఆలయంలో, 2013లో నవరాత్రుల సందర్భంగా మధ్యప్రదేశ్‌లోని రత్నగఢ్ మందిరంలో జరిగిన తొక్కిసలాటలోనూ వందల ప్రాణాలు గాలిలో కలిసిపోవడానికీ ఇలాంటి వదంతులే కారణం. ఇలాంటి దుర్ఘటనలు జరిగినప్పుడు ఘటనాస్థలంలో దృశ్యాలు హృదయవిదారకంగా ఉంటాయి. సాయం కోసం క్షతగాత్రులు చేసే ఆక్రందనలు, భక్తుల బ్యాగులు, ఇతర వస్తువులు చెల్లాచెదరుగా పడిపోవడమే కాకుండా ఒక్కోసారి డబ్బు, విలువైన వస్తువులు కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన సందర్భాలు కూడా ఉన్నాయి. కాగా మౌని అమావాస్య నాడు పవిత్ర స్నానాలకు పదికోట్ల మంది భక్తులు వస్తారని అధికారులు ముందునుంచీ చెబుతున్నా అందుకు తగ్గట్లు ఏర్పాట్లు మాత్రం చేయకపోవడమే తొక్కిసలాటకు కారణమని భక్తులు ఆరోపిస్తున్నారు. తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో ఈ తొక్కిసలాట జరిగింది. వెలుతురు సరిగా లేకపోవడం, తోపులాటలో ఒకరిపై ఒకరు పడిపోవడం వారిపైనుంచి జనం నడుచుకు పోవడంతో ఎక్కువ మంది చనిపో వడమో, గాయపడ్డమో జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. దేశంలో ఇప్పటివరకు జరిగిన అన్ని తొక్కిసలాట ఘటనలకూ దాదాపుగా ఇలాంటివే కారణాలు కావడం గమనార్హం. గతంలో పోలిస్తే ఇప్పుడు ఇలాంటి ఆధ్యాత్మిక ఉత్సవాలకు భక్తుల రాక పెరిగింది. ప్రత్యేక రవాణా సదుపాయాలు, నిర్వాహకులు, ప్రసార మాధ్యమాలు చేసే ప్రచారం ఇందుకు ప్రధాన కారణం. వేదభూమి అయిన భారత దేశంలో అధ్యాత్మిక చైతన్యం మంచిదే కానీ ప్రాణంకన్నా ఏదీ ఎక్కువ కాదనే విషయాన్ని భక్తులు సైతం గుర్తుంచుకోవాలి. వీఐపీలకన్నా సామాన్య భక్తులకు ప్రాధాన్యత ఇస్తే ఎంత రద్దీనైనా అదుపు చేయవచ్చనే విషయాన్ని గ్రహిస్తే భవిష్యత్తులోనైనా ఇలాంటి సామూహిక మరణాలు చోటు చేసుకోకుండా ఉంటాయి.





# పడకేసిన పారిశుధ్యం

## - ఏడో వార్డులో నిలిచిన మురుగునీరు
## - దోమలు దుర్వాసనతో ప్రజల ఇక్కట్లు
## - పట్టించుకోని అధికారులు... ఇబ్బందుల్లో ప్రజలు





మెట్‌పల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 4(ప్రజాకలం) : పట్టణంలోని ఏడో వార్డులో పారిశుధ్యం పడకేసింది. ప్రస్తుత పరిస్థితుల్లో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉన్నా పట్టించుకోని పరిస్థితి ఏర్పడింది. ఆ వార్డులో ఎక్కడి చెత్త అక్కడ పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. పారిశుధ్యం మెరుగుపర్చాలని వార్డు ప్రజలు కోరుతున్నపటికీ అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు.

**వార్డులో మురుగు కారణంగా ప్రబలుతున్న వ్యాధులు...**

వార్డులో పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించకపోవడంతో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. విషజ్వరాలతో చిన్నారుల నుంచి పెద్దల వరకూ అల్లాడుతున్నారు. ప్రజానీకం వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు వార్డులో మురికి కాలువల్లో చెత్తను తొలగించడంతో పాటు మురుగునీటిని బయటకు పంపి బ్లీచింగ్ చల్లాలని ఉన్నతాధికారులు ఆదేశాలు ఇచ్చినా పట్టించుకోవడం లేదు. వార్డులో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు నిర్వహించవలసి ఉన్నప్పటికీ పట్టించుకోకపోవడంతో అక్కడ నిత్యం పారిశుద్ధ పనులు జరగడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో మురికి కాలువలు పూర్తిగా నీటితో నిండిపోయి దుర్గంధం వెద జల్లుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వార్డులో ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులను చేపట్టాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.

**దుర్గంధంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము...**

**– బోలుమల్ల లవ కుమార్, వార్డు యువకుడు, మెట్ పల్లి**

సుమారు గత పక్షం, ఇరవై రోజులుగా మా వార్డులో మున్సిపల్ అధికారులు పారిశుద్ధ్య పనులను నిర్వహించడం లేదు. మురికి కాలువలో చెత్తను తీయకపోవడంతో మురుగునీరు నిలిచిపోయి దుర్గంధంతో ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. మురుగునీరు కారణంగా దోమలు కూడా పెరిగిపోయి ప్రజలు విషజ్వరాలకు గురవుతున్నారు. చిన్నపిల్లలు నిత్యం విష జ్వరాలతో ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సకాలంలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కోరుతున్నాము.

# ఆయిల్ ఫామ్ సాగు పెంపుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

- నిర్దేశిత లక్ష్యం మేరకు ఆయిల్ పామ్ పంట సాగు పూర్తి చేయాలి
- ఆయిల్ ఫామ్ సాగుకు డ్రిప్ సౌకర్యం కల్పన వేగవంతం చేయాలి
- ప్రతి మండలంలో అవసరమైన మేర యూరియా స్టాక్ అందుబాటులో పెట్టుకోవాలి
- ఆయిల్ ఫామ్ మొక్కల గ్రౌండింగ్,ఎరువుల లభ్యత పై రివ్యూ నిర్వహించిన కలెక్టర్




పెద్దపల్లి,ఫిబ్రవరి 04:(ప్రజా కలం ప్రతినిధి)జిల్లాలో లాభసాటి పంట ఆయిల్ ఫామ్ సాగు పెంపుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారంహౌజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆయిల్ ఫామ్ మొక్కల గ్రౌండింగ్,ఎరువుల లభ్యత పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ప్రస్తుత సంవత్సరంలో మన జిల్లాలో 750 ఎకరాలలో ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ జరిగిందని,ఈ సంఖ్యను నిర్దేశిత లక్ష్యం మేరకు 1000 ఎకరాలకు తీసుకొని పోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆయిల్ పామ్ సాగు పురోగతి పై వ్యవసాయ శాఖ,ఉద్యానవన శాఖ అధికారులు రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని అన్నారు. ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి పరిధిలో లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని,దాని సాధన కోసం ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. జిల్లాలో పెద్ద రైతులను ముందుగా లక్ష్యం చేసుకొని,ఆయిల్ పామ్ సాగు వల్ల కలిగే ఉపయోగాలు వివరిస్తూ,వారిలో ఉన్న భూమిలో కొంత మేర ఆయిల్ పామ్ కు డైవర్ట్ అయ్యేలా చూడాలని అన్నారు. ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తి కనబర్చే రైతుల నుంచి త్వరితగతిన మొక్కలకు,డ్రిఫ్ట్ కు డీడీ లు కట్టించాలని అన్నారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటిన రైతుకు సబ్సిడీ అందేలా చూడాలని,డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో రైతులకు అవసరమైన మేర ఎరువుల స్టాక్ అందుబాటులో ఉందని అన్నారు. మ ప్రతి మండలంలో అవసరమైన మేర యూరియా స్టాక్ అందుబాటులో పెట్టుకొవాలని,ఎక్కడ ఎటువంటి కొరత రావడానికి వీలు లేదని అన్నారు. మండలంలో ప్రైవేట్ వ్యాపారుల వద్ద ఉన్న స్టాక్ తనిఖీ చేస్తూ ఎక్కడ కృత్రిమ కొరత సృష్టించకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఎరువుల కొరత సంబంధించి ఎక్కడైనా చిన్న సమస్య వచ్చిన వెంటనే స్పందించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో పంటల క్రాప్ బుకింగ్ పకడ్బందీగా పూర్తి చేయాలని,ఏం పంటలు ఎంత విస్తీర్ణంలో సాగు అవుతున్నాయో పక్కా వివరాలు మన వద్ద ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డి.హెచ్.ఎస్.ఓ జగన్మోహన్ రెడ్డి,జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సి అండ్ ఎండి కి పూల మొక్క అందించిన గుర్తింపు సంఘం నేతలు..

## సమస్యల పరిష్కారం కోసం చొరవ చూపండి - ఏఐటీయూసీ నాయకులు



గోదావరిఖని, ఫిబ్రవరి 4: (ప్రజా కలం ప్రతినిధి)

సింగరేణి సి అండ్ ఎండి ఎన్. బలరాం నాయక్ కు సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులు పూల మొక్క అందించి శుభాకాంక్షలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సి అండ్ ఎండి బలరాం నాయక్ కు మరో సంవత్సరం పదవి లో కొనసాగేందుకు ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా మంగళవారం హైదరాబాద్ లో సింగరేణి భవన్ లో మర్యాద పూర్వకంగా బలరాం నాయక్ ను కలిసి అభినందనలు తెలపడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు పేర్కొన్నారు. అదేవిధంగా సింగరేణి లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించేందుకు కాలానుగుణంగా జరిగే స్ట్రక్చర్ సమావేశం ఏర్పాటు చేసి పరిష్కరించాలని వారు సి అండ్ ఎండి ని కోరారు. దీని పై యాజమాన్యం కు గుర్తింపు సంఘం గా లేఖ రాయడం జరిగిందని గుర్తు చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి కే.సారయ్య, కందికట్ల వీరభద్రం, వై.వి.రావు, ముస్కె సమ్మయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పి ఆర్ టి యు ఎండపల్లి శాఖ ఆధ్వర్యంలో ఎంపీడీవోకు వినతి



ఎండపల్లి, ఫిబ్రవరి 04 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండల కేంద్ర లో భోజన విరామ సమయంలో ఎండపల్లి మండలా నికి మొదటి నూతన ఎంపీడీవో గా నియామకమైన జక్కుల శ్రీనివాస్ ను సాదరంగా ఆహ్వానం పలుకి పిఆర్ టి యూ ఎండపల్లిశాఖ అదే విధంగా ఆర్థిక రాజకీయ విద్య మరియు కుల గణన సర్వేలో పాల్గొన్న ఇనుమరేటర్లకు వీలైనంత త్వరగా గౌరవ వేతనం విడుదల చేయాలని కోరడం జరిగింది అదేవిధంగా వారికి డ్యూటీ సర్టిఫికెట్లు ఇవ్వవలసింది గా పి ఆర్ టి యు ఎండపల్లి తరఫున వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిమ్మ రవి, జోగం శ్రీనివాస్, మామిడి సంతోష్, బి.ధర్మేందర్ దెందుకూరు జగన్నాథ రావు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతరకు బస్సులు ప్రజలు సద్వినియోగం చేసుకోగలరు

## -వరంగల్ రీజినల్ మేనేజర్ విజయబాను



మంగపేట ఫిబ్రవరి 04 (ప్రజా కలం ప్రతినిధి)

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం నందు జరుగు మినీ మేడారం జాతరకు తేదీ పిబ్రవరి 9 నుండి తేదీ 16 వరకు టీజీఎస్ అర్టిసి తరఫున హన్మకొండ నుండి మేడారంకు 100 బస్సులు 400 ట్రిప్పులు ఉదయం 6.00 గంటల నుండి నడపబడనున్నాయని వరంగల్ రీజనల్ మేనేజర్ విజయభాను తెలిపారు అలాగే మినీ మేడారం జాతర ఐలాపూర్ నకు పిబ్రవరి 9 ఆదివారం నుండి 16ఆదివారం వరకు బస్సులను మేడారం నుండి ఐలాపూర్ వయా ఊరట్టం కొండాయి మీదుగా మూడు బస్ లు మేడారం నుండి ఐలాపూర్ వయా చిన్న బోయినపల్లి కొండాయి మీదుగా మూడు బస్సులు నడుస్తాయి ఇట్టి సౌకర్యంను ప్రజలు ఉపయోగించు కోవాలని అలాగే ప్రయాణికులు రద్దీ ని బట్టి మరిన్ని బస్సులు పెంచగలమణి ఆయన ఒక ప్రకటనలో తెలియజేసారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

రాయికల్, ఫిబ్రవరి 4 (ప్రజాకలం ప్రతినిధి) : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మెడికల్ ఆఫీసర్ సమిన తబస్సుమ్ అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా మహిళా సాధికారత బృందం వారి ఆధ్వర్యంలో ఆశ డే సందర్భంగా బేటి బచావో బేటి పడావో గురించి రాయికల్ మండలంఅల్లీపూర్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ చట్టం గురించి వివరించారు. మిషన్ శక్తి స్కీమ్ గురించి మహిళా సాధికారత గురించి, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ వారు అందించే సేవలు గురించి, సఖి గురించి, చైల్డ్ హెల్ప్ లైన్ ల గురించి లింగ నిర్ధారణ నిషేధ చట్టం గురించి వివరించారు. ఆడపిల్లల యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం టీమ్ బి. స్వప్న, కే. గౌతమి జెండర్ స్పెషలిస్ట్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

బుధవారం, ఫిబ్రవరి 5, 2025

కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి




## క్యాన్సర్ పై అవగాహన సదస్సు..

గోదావరిఖని, ఫిబ్రవరి 4 : (ప్రజా కలం ప్రతినిధి)

ఆర్జీ -1 ఏరియా జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ ఆదేశాల మేరకు, రామగుండం ఏరియా ఆసుపత్రి ఏ సి ఎం ఓ డా. ఆర్. కిరణ్ రాజ్ ఆధ్వర్యంలో మంగళవారం వైద్య ఆరోగ్య విభాగం వారు క్యాన్సర్ గురించి ఉద్యోగస్తులకు, పేషంట్స్ కు అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆర్జీ-1 ఏరియా ఆరోగ్య అధికారి డాక్టర్ కె. పద్మ మాట్లాడుతూ.. క్యాన్సర్ గురించి, వాటి నివారణ చర్యల గురించి ఉద్యోగస్తులకు వివరిస్తూ సంబంధిత కరపత్రాలను అందజేశారు.



## రోడ్డు ప్రమాదంలో మహిళ ఎస్. ఐ, యువకుడు మృతి





గొల్లపెల్లి ఫిబ్రవరి 04 ప్రజాకలం ప్రతినిధి మండలంలోని చిల్వాకోడూరు వద్ద కారు, ద్విచక్రవాహనం ఢీకొన్న ఘటనలో ఎస్ ఐ శ్వేతతో పాటు ద్విచ్రవాహనంపై ఉన్న నరేష్ మృతి చెందారు. పోలీసులు ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం చొప్పదండి మండలం ఆర్నకొండ నుండి జగిత్యాలకు డ్యూటీ నిమిత్తం వెళ్తున్న ఎస్ఐ శ్వేత మార్గం మధ్యలో గొల్లపెల్లి మండలం చిల్వకోడూర్ వద్ద ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనం రెండు ఢీకొన్నాయి ఈ ఘటనలో మల్యాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన మల్యాల నరేష్, 28 ఎస్ ఐ శ్వేత 33 ప్రమాద ఘటనలోనే ఇద్దరు మృతి చెందారు కారు అతి వేగంగా ఉండటంతో రోడ్డు పక్కన కు వెళ్ళింది. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఎస్ .ఐ శ్వేత ప్రస్తుతం జగిత్యాల డి సి ఆర్ బీ లో విధులు నిర్వర్తిస్తున్నారు. చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామానికి చెందిన కొప్పుల లక్ష్మినారాయణ సుజాత దంపతుల కుమార్తె కొక్కుల శ్వేత డిగ్రీ పూర్తి చేసి తొలుత కానిస్టేబుల్ గా ఎంపిక అయి ఆ తర్వాత ఎస్ ఐ కొలువు కొట్టి కోరుట్ల, పెగడపెల్లి, వెల్గటూర్, కథలాపూర్ మండలలో ఎస్ ఐ పనిచేశారు. ఇద్దరు మృతి చెందడంతో ఆర్నకొండలో,ముత్యంపేటలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

గొల్లపెల్లి ఫిబ్రవరి 04 ప్రజాకలం ప్రతినిధి మండలంలోని శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన చొప్పరి తిరుపతి అను వ్యక్తి గత కొన్ని రోజుల గా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు సోమవారం రోజున రాత్రి ఎనిమిది గంటలకు ఇంట్లో ఎవరూ లేని సమయం ఆర్థికంగా భారమై బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది డిష్ వైర్ తో ఇంట్లో భీము సలకా కుఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు మృతుని భార్య చొప్పరి గంగా లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతిష్ తెలిపారు

## తప్పుడు ఆఫిడవిడితో పోలీసు వెరిఫికేషన్ కొరకు దరఖాస్తు..

**- కటకటాల పాలైన కాకతీయ నగర్ కు చెందిన వ్యక్తి**

**- తప్పుడు ధృవీకరణ పత్రాలు సమర్పించినట్లయితే కఠిన చర్యలు తప్పవు**

**- గోదావరిఖని వన్ టౌన్ ఎస్ఐ కే. రమేష్**

గోదావరిఖని, ఫిబ్రవరి 2: (ప్రజా కలం ప్రతినిధి)

తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో పోలీసులకు బురిడీ కొట్టించాలని ఓ యువకుడు చేసిన ప్రయత్నం బెడిసి కొట్టి కటకటాల పాలైన ఉదంతం. పోలీసులు చెప్పిన కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.గోదావరిఖని కాకతీయ నగర్ కు చెందిన నర్సింగోజు రాజేష్ కుమార్, తండ్రి శ్రీహరి తనపై ఎలాంటి కేసులు లేవని తప్పుడు అఫిడవిట్ ను చూపించి పోలీస్ వెరిఫికేషన్ కొరకై దరఖాస్తు చేసుకున్నాడు. పోలీస్ స్పెషల్ బ్రాంచ్ ఉన్నతాధికారులు దర్యాప్తు చేపట్టారు. దాంతో నర్సింగోజు రాజేష్ కుమార్ పైన ఒక క్రిమినల్ కేసు ఉందని గుర్తించారు. దాంతో వ్యక్తిపై కేసు నమోదు చేయవలసిందిగా గోదావరిఖని వన్ టౌన్ పోలీసు లకు సూచించారు. దాంతో ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు గోదావరిఖని వన్ టౌన్ ఎస్ ఐ కుమ్మరి రమేష్ తెలిపారు. తప్పుడు ధ్రువపత్రాలు చూపి సర్టిఫికెట్లు పొందాలి అనుకునే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ ఐ హెచ్చరించారు.

## రోడ్డు ప్రమాదం లో ఎస్సై కొక్కుల శ్వేత మృతి

**- ఎస్సై శ్వేత చిత్రపటానికి పూలమాలవేసి కొవ్వొత్తులతో నివాళులర్పించిన పోలీసులు నాయకులు యువకులు**



ఎండపల్లి, ఫిబ్రవరి 04 : ( ప్రజా కలం ప్రతినిధి ) కొక్కుల లక్ష్మీనారాయణ-సుజాత దంపతుల కూతురు కొక్కుల శ్వేత తన సొంత గ్రామం ఆర్నకొండ మండలం చొప్పదండి 2020 బ్యాచ్ కి చెందిన కొక్కుల శ్వేత జగిత్యాల జిల్లా పోలీస్ డిసిఆర్ బి లో పని చేస్తున్న ఎస్సై కొక్కుల శ్వేత తన యొక్క రెనాల్ట్ క్విడ్ కారులో తన గ్రామం ఆర్నకొండ నుండి జగిత్యాల విధులకు వస్తుండగా మార్గమధ్య లో కారు లో వెళ్తున్న క్రమంలో చిల్వకోడుర్ గ్రామ శివారుకు వచ్చేసరికి మల్యాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన మల్యాల నరేష్ ప్రైవేట్ బ్యాంకు ఉద్యోగి ముత్యంపేట నుండి లక్షెటిపేటకు తన హెచ్ ఎఫ్ డీలక్స్ మోటర్ సైకిల్ పై వెళుతుండగా కారు మరియు బైకు ఢీకొనగా అట్టి ప్రమాదంలో కారు నడుపుతున్న ఎస్సై కొక్కుల శ్వేత కారు బైకు ఢీకొనడంతో కారు నడుపుతున్న ఎస్ఐ శ్వేత మరియు బైకు నడుపుతున్న మల్యాల నరేష్ ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయే క్రమం లో బైకును ఢీకొట్టడం తో పాటు కారు చెట్టును బలంగా ఢీకొనడంతో ఈ సంఘటన జరిగిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు ఎస్ఐ శ్వేత అక్కడికక్కడే మృతి చెందారు శ్వేతతో పాటు ద్విచక్ర వాహన యువకుడు బ్యాంకు ఉద్యోగి మల్యాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన మల్యాల నరేష్ వయస్సు (28) సంవత్సరాలు అక్కడికక్కడే మృతి చెందారు ఇరువురి మృతదేహాలను జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు సంఘటన స్థలానికి ఎస్పి అశోక్ కుమార్ డీఎస్పీ రఘు చందర్ చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించారు ఎస్సై శ్వేత ఇంతకు ముందు వెల్గటూర్ పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ గా విధులు నిర్వర్తించినప్పుడు అందరితో కలుపుగోలుగా ఉండే ఎస్సై శ్వేతకు మంగళవారం రోజున పోలీసులు మరియు పలు పార్టీల నాయకులు యువకులు కలిసి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి కొవ్వొత్తుల తో నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో వెల్గటూర్ పోలీసులు పలు పార్టీల నాయకులు యువకులు ప్రజలు కొవ్వొత్తులతో పాల్గొన్నారు.

## 42, 46 డివిజన్ లో పర్యటించిన ఇంచార్జ్ కమిషనర్ జే. అరుణ శ్రీ

గోదావరిఖని, ఫిబ్రవరి 4: (ప్రజా కలం ప్రతినిధి) స్వచ్ఛ ఆటో డ్రైవర్లు చెత్త సేకరణ విధుల్లో నిర్లక్ష్యం చేయకుండా పని చేయాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ ఎ సి) జె. అరుణ శ్రీ ఆదేశించారు. మంగళవారం రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని వివిధ డివిజన్ లను సందర్శించి పారిశుద్ధ్య నిర్వహణ తీరును, అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా 36 వ డివిజన్ లో స్వచ్ఛ ఆటో గత కొన్ని రోజులుగా రెండు ట్రిప్పు లకు బదులుగా కేవలం ఒక ట్రిప్పు మాత్రమే పని చేస్తుండడం గమనించి హెచ్చరించారు. జి పి ఎస్ ట్రాకింగ్ సిస్టమ్ ద్వారా స్వచ్ఛ ఆటో లు , ట్రాక్టర్ల పని తీరును ఎప్పటికప్పుడు గమనించడం జరుగుతుందని పేర్కొన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి సానిటరీ సూపర్ వైజర్లు, ఇన్స్పెక్టర్ లు సిబ్బంది పని తీరును పర్యవేక్షిస్తూ భాద్యతతో విధులు నిర్వర్తించాలని అన్నారు. అలాగే 42 , 46 డివిజన్ లలో మురుగు నీటి కాలువలను పరిశీలించారు. ప్రభుత్వ సార్వజనిక ఆసుపత్రిలో లో డ్రైనేజ్ వ్యవస్థ పరిశీలించారు. నగర పాలక సంస్థ నిర్వహణకు వీలుగా ఆర్ %ఽ% బి శాఖ సహకార%శీ%తో డ్రైనేజ్ ను ప్రధాన మురుగు నీటి కాలువతో అను సంధానం చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి ఆవరణలో నగర పాలక సంస్థ చేపట్టిన చెత్త తొలగింపు పనులను పరిశీలించారు. నిర్మాణం పూర్తయిన



నైట్ షెల్టర్ పరిశీలించి ఉపయోగంలోకి తీసుకురావడానికి చర్యలు తీసుకోవలసిందిగా అధికారులను ఆదేశించారు. రామగుండం రైల్వే స్టేషన్ ఏరియా ప్రధాన రహదారి డివైడర్ లలో పెరిగిన ముళ్ళ చెట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. ముళ్ళ చెట్లను తక్షణమే తొలగించాలని ఆదేశించారు. అలాగే మున్సిపల్ ఆఫీస్ నుండి 5 ఇంక్ లైన్ వరకు కొనసాగుతున్న సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు పనులను పరిశీలించారు.ప్రజలకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన పనులు పూర్తి చేసి ఉపయోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ సందర్భంగా నగర పాలక సంస్థ ఎస్. ఇ. శివానంద్, ఇ.ఇ. రామన్ , సానిటరీ ఇన్స్పెక్టర్ లు సునీల్ రాథోడ్, కుమార స్వామి తదితరులు ఉన్నారు.

## సింగరేణి వారసులను అరిగోస పెడుతున్నా కాంగ్రెస్ సర్కార్..

**- మారుపేర్ల బాధితులను పది రోజుల్లో న్యాయం చేస్తామని మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**- సింగరేణిలో వారసత్వ ఉద్యోగాలు అమలు చేసిన మహా నాయకులు తొలి సిఎం కేసీఆర్**

**- సింగరేణి వారసులు సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్**

**- రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**




రామగుండం : మారుపేర్లు, విజిలెన్స్ ఎంక్వరి పేర సింగరేణి కార్మికుల వారసులకు ఉద్యోగాలు కల్పించకుండా రేవంత్ రెడ్డి సర్కార్ సింగరేణి యాజమాన్యం అరిగొస పెడుతుందని రామగుండం మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్అగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి కారుణ్య నియామకాల్లో డిపెండెంట్ ఉద్యోగ బాధితులకు మారుపేర్లు విజిలెన్స్ పెండింగ్ సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ గోలేటి నుండి కొత్తగూడెం కు వెళ్తున్న పాదయాత్రకు గోదావరిఖని మున్సిపల్ చౌరస్తా వద్ద మంగళవారం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సింగరేణి ప్రారంభం లో సంస్థలో పనిచేయాడానికి భయపడేవారని, ఎవ్వరు కుడా అనాడు గనిలో పనికి వేళ్లినా వారు తిరిగి ప్రాణాలతో బయటకు వస్తారన్న ఆశలేకుండా ఉండేదన్నారు. సింగరేణి యాజమాన్యం 30 సంవత్సరాల క్రితం నిరాక్షరాస్యులుగా ఉన్న వారిని మారుపేర్లతో సింగరేణి యాజమాన్యం విధులోకి తీసుకున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ టిడిపి హాయంలో కాలరాసీనా సింగరేణి వారసత్వ ఉద్యోగాలను తిరిగి పునరుద్ధరించి కారుణ్య నియమకా పేరుతో కార్మికుల వారసులకు ఉద్యోగాలు కల్పించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు.

తొలి సిఎం కేసీఆర్ సింగరేణి సంస్థలో పని చేస్తున్న కార్మికుల సంబంధించిన మారుపేర్ల విషయంలో సింగరేణి సంస్థ ఈ సమస్యను పరిష్కారం చేయాలని సర్క్యూలర్ జారి చేసిందని చెప్పారు. గత ఎన్నికల ప్రచారం నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోల్ ప్రాంతంలోని 15 మంది ఎమ్మెల్యే లను గెలిపిస్తే సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కారం చేస్తామని వారసులకు మారుపేర్లు విజిలెన్స్ ఎంక్వేరీలు లేకుండా 10 రోజుల్లో పరిష్కారం చేస్తామని మాట ఇచ్చి సంవత్సర కాలం గడుస్తున్న ఈ సమస్య పరిష్కారం చేయలేదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి మాటాలు నమ్మి కాంగ్రెస్ పార్టీ ని ఎమ్మెల్యేలను గెలిస్తే కారుణ్యనియామకాల బాధితులు అనేక ఇబ్బందులు పడుతున్నరన్నారు. వారసత్వం ఉద్యోగం రాక శ్రీధర్ చనిపోతే ఈ ప్రభుత్వం ఈ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే లు మాట్లాడాటంలేదన్నారు. సమస్య పరిష్కారం కోసం గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం సర్క్యులర్ ఇచ్చిన అనేక రకాల కొర్రిలు పెడుతూ కార్మకుల వారసులను కాంగ్రెస్, సింగరేణి యాజమాన్యం అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. వెంటనే మారుపేర్ల సమస్యను పరిష్కారం చేయాలని బి.ఆర్.ఎస్ పార్టీ పక్షాన ఆయన డిమాండ్ చేశారు. రాబోవు కాలంలో కాంగ్రెస్ పార్టికి సింగరేణి కార్మికులు తగిన గుణపాఠం చేబుతారన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు అచ్చే వేణు, నారాయణదాసు మారుతి, కౌటం బాబు, కుడుదుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ తనిఖీ

మంగపేట ఫిబ్రవరి 04(ప్రజా కలం ప్రతినిధి)

ములుగు జిల్లా వాజేడు మండలంలో జిల్లా కలెక్టర్ జిల్లా వైద్య శాఖ అధికారి ఐటిడిఏ పిఒ ఆదేశాల మేరకు డిప్యూటీ డి ఏం హెచ్ ఒ కోరం క్రాంతి కుమార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ చేయడం జరిగింది వైద్యాధికారికి విధులకు సమయపాలన పాటించాలని ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని తప్పనిసరిగా ఆరోగ్య కేంద్రంలో వైద్య అధికారి అందుబాటులో ఉండాలని రెండు రోజుల క్రితం మీడియా కథనాలపై జిల్లా అధికారులు ఆరా తీయగా ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని వైద్యాధికారి కి వైద్య సిబ్బందికి డిప్యూటీ డిఎం హెచ్ ఓ ఆదేశించడం జరిగింది వైద్యశాలలో కాన్పు అయినా తల్లి. బిడ్డ వారికి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు వైద్యశాలలో సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి నెలసరి ఆశాడే సమావేశంలో సమావేశమై గ్రామాలలో ఆశా కార్యకర్తలు గ్రామాలలో మధుమేహం రక్తపోటు ఉన్నవారు నెలసరి మందులు ఆశా కార్యకర్త ద్వారా అందజేయాలని పిబ్రవరి 1 నుండి 19 సంవత్సరాల్లో పిల్లలకు నులి పురుగుల కార్యక్రమం ఈ నెలలో జరుగును కాబట్టి ఆ వయసు ఉన్న వాళ్ళని గుర్తించి కార్యక్రమం గురించి ముందు రోజున తెలియపరచగలరని సిబ్బంది





ఆశా కార్యకర్త సమన్వయంతో గ్రామాలలో పనిచేయాలని ఆదేశించడం జరిగింది ఈ కార్యక్రమంలో వాజేడు వైద్యాధికారి కొమరం మహేందర్ వైద్య సిబ్బంది కోటిరెడ్డి వెంకటేశ్వరావు ఖలీల్ వెంకటరమణ మంగ రఘు చిన్న వెంకటేశ్వర్లు శేఖర్ శ్రీనివాసరావు నాగేంద్ర కుమారి సత్య నాగవేణి ఛాయదేవి లలిత కుమారి రాజేశ్వరి కన్యాకుమారి ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంప్యూటర్.. టైలరింగ్ కోర్సుల్లో మహిళలకు ఉచిత శిక్షణ..



గోదావరిఖని, ఫిబ్రవరి 4: (ప్రజా కలం ప్రతినిధి) స్థానిక భరద్వాజ్ నగర్ పంచ ముఖి హనుమాన్ ఆలయం సమీపంలోని ఓయాసిస్ మల్టిమీడియా కంప్యూటర్ ఎడ్యుకేషన్ లో ఉచిత కంప్యూటర్, టైలరింగ్ లో శిక్షణ ఇవ్వనున్నట్టు నిర్వాహకులు స్వప్న ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగ యువతి.. యువకులకు టైలరింగ్, కంప్యూటర్ లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్టు ఆమె పేర్కొన్నారు. యువతి.. యువకుల వయసు 18 సంవత్సరాల నుంచి 26 సంవత్సరాలలోపు ఉన్న యువత సద్వినియోగం చేసుకోవాలని డైరెక్టర్ స్వప్న కోరారు. కావాల్సిన ధృవపత్రాలు 10వ తరగతి, ఇంటర్మీడియెట్, ఆధార్ కార్డు, రెండు పాస్ ఫొటోలు, కులధృవీకరణ (జిరాక్స్) పత్రాలు సమర్పించాలని ఆమె సూచించారు. పూర్తి వివరాలకు సెల్ నంబర్ 7893687493లో సంప్రదించాలని ఆమె కోరారు.

## పలు గ్రామాలను ఆకస్మిక తనిఖీ చేసిన డిఆర్డిఓ ఎంపీడీవో..



ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 4( ప్రజా కలం ప్రతినిధి ) మండలంలోని అమ్మక్కపేట డబ్బా గ్రామాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఆర్డిఓ రఘువరన్ ఎంపీడీవో చంద్రశేఖర్ అమ్మక్కపెట్ గ్రామం లో మంచినీళ్ళ బావి నుండి ట్యాంకు లోకి సప్లై చేసే పైపులైన్ లీకేజి కావడంతో డి ఆర్ డి ఓ రఘువరన్ ఇబ్రహీంపట్నం ఎంపీడీవో చంద్రశేఖర్ మరమ్మత్తులను అకస్మిక తనికి చేశారు ప్రజలకు తాగునీటి సౌకర్యం ఇబ్బంది కలుగకుండా పైపులైన్ లీకేజి మరమ్మతులను త్వరగా పూర్తి చేయాలని పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి సరిత మరియు రమేష్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకటరెడ్డి గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు అనంతరం డబ్బా గ్రామంలో నర్సరీ సెగ్రికేషన్ షెడ్ ని సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో డబ్బా గ్రామ కార్యదర్శి రవళి గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు


## ఓటరు జాబితా పై సమావేశం



కాల్వ శ్రీరాంపూర్,ఫిబ్రవరి 04:(ప్రజాకలం ప్రతినిధి)గ్రామీణ ఓటర్ జాబితాను పకడ్బందీగా రూపొందించేందుకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో రామ్మోహన్ చారి తెలిపారు.మంగళవారం మండల కేంద్రం లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అన్ని పార్టీల నాయకులతో గ్రామపంచాయతీ వార్డ్ సభ్యుల ఓటర్ లిస్ట్ తయారీపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ,గ్రామ పంచాయతీలకు ఎంపీటీసీ,జెడ్పిటిసి,సాధారణ ఎన్నికల నేపథ్యంలో గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా రూపకల్పనకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామాల్లో ఉన్న అన్ని పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి గ్రామ పంచాయతీలలో వార్డుల వారీగా ఓటరు జాబితా సిద్ధం చేసి గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ప్రదర్శించడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో మండలంలో ఉన్న వివిధ పార్టీలకు చెందిన ప్రతినిధులు గజానవేణ సదయ్య,మాదాసు సతీష్,రాజ కొమురయ్య,చిలువేరు సంపత్,బైరంరమేష్,సునీల్ రావు,మండల పరిషత్ పర్యవేక్షకులు శ్రీధర్,సీనియర్ అసిస్టెంట్ రవి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పలువురు తహసీల్దార్ల బదిలీలు

పెద్దపల్లి,ఫిబ్రవరి 04:(ప్రజాకాలం జిల్లాప్రతినిది) జిల్లాలోని పలు మండలాల తాసిల్దారులను బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. వీరిలో పెద్దపెల్లి కలెక్టరేట్ లో సూపర్ ఇంటెండెంట్ గా ఉన్న జగదీశ్వర్ రావు ను శ్రీరాంపూర్ మండలం తాసిల్దారుగా,మరో సూపర్డెంట్ జె.సునీతను ఓదెల మండలంకు,కాల్వ శ్రీరాంపూర్ తాసిల్దార్ ఎండి వకీల్ ను ధర్మారం మండలంకు,రామగిరి తాసిల్దార్ రామచంద్ర రావును సుల్తానాబాద్ మండలంకు,సుల్తానాబాద్ మండలం తాసిల్దార్ మధుసూదన్ రెడ్డిని ముత్తారం మండలంకు,ముత్తారం మండల తాసిల్దార్ సుమన్ ను రామగిరి మండలంకు,ధర్మారం తాసిల్దార్ అరిపోద్దిన్ ను పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.



## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్



నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04 (ప్రజా కలం)
శాసన మండలి ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల నేపథ్యంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం జిల్లాలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఇందులో భాగంగా బోధన్లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాలకు సంబంధించి వేర్వేరుగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ ప్రక్రియకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

## ఇంటి నిర్మాణ సామాగ్రి వితరణ



ప్రజాకలం ప్రతినిధి ఎటపాక.. ఫిబ్రవరి 04 యటపాక మండలం లోని నల్లకుంట గ్రామానికి చెందిన ఉయిక ఇరమయ్య,తెల్లం రాములమ్మ ఇద్దరు ఇల్లు అగ్నిప్రమాదానికి గురై కలిపోవటం తో కట్టుబట్టలతో రోడ్డున పడ్డాయి వారి కుటుంబాలు. ఇదే తరహాలో గన్నవరం గ్రామానికి చెందిన కారం రవి ఇల్లు కూడా అగ్నిప్రమాదానికి గురై కాలిపోయింది. ఈ విషయాన్ని గ్రామస్తులు జేకే సి టి ఛైర్మెన్ ప్రముఖ ఆయుర్వేద వైద్యులు మహమ్మద్ జమాల్ ఖాన్ దృష్టికి తీసుకు వెళ్ళారు. ఆయన వెంటనే స్పందించి మంగళవారం బాధిత కుటుంబాల వద్దకు నేరుగా వెళ్లి ఒక్కో ఇంటి నిర్మాణానికి కావలసిన సిమెంట్ రేకులు ఇనుప పైపులు అందజేశారు. ప్రకృతి విపత్తులు వరదలు అగ్ని ప్రమాదాలు జరిగి కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతింటున్న నేపథ్యంలో తనకు తోచింది బాధిత కుటుంబాలకు అందిస్తున్నానని ఎవ్వరు కూడా తీర్చలేని నష్టం వాటిల్లందని కాలి బుడిదైపోయిన ఇంటి నిర్మాణం సామాగ్రి తో పాటు నిత్యవసర వంట సామాగ్రి బట్టలు మంచాలు వంటివి కాలిపోవడంతో వారి బాధ వర్ణనాతీతమన్నారు. గ్రామంలో పురుషులు అందరూ మంచి అలవాటులతో కుటుంబాలను పోషించుకోవాలని మద్యం జోలికు పోవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దొంతుమంగేశ్వరరావు, ఎన్ సూర్యనారాయణ చౌదరి, మాజీ ఎంపీటీసీ శివ కనకరాజు సర్పంచ్ గౌరీ దేవి పేట, తెల్లం జంపన్న, కనితి మధు కొమరం నాగేశ్వరరావు అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## మధిర పట్టణ ప్రజలకు శాపంగా మారిన మిషన్ భగీరథ పనులు



మధిర ఫిబ్రవరి 4( ప్రజా కలం న్యూస్) మధిర పట్టణాన్ని రైల్వే ట్రాక్ రెండుగా విభజించడంతో పనుల నిమిత్తం వెళ్లేవారు రైల్వే మోరిపై ఎక్కువగా ఆధారపడతారు. స్కూల్ కి వెళ్లే విద్యార్థులు, వికలాంగులు, వృద్ధులు ఆర్ఓబి ఎక్కలేక ఈ రైల్వే మోరి నుంచే నడక సాగిస్తూ ఉంటారు నిత్యం వేల సంఖ్యలో ప్రజలునడిచే దారి ఇది. పది రోజుల క్రితం మిషన్ భగీరథ పనుల నిమిత్తం పైపుల కోసం రైల్వే మోరీలో గుంటలు తవ్వి పైపులు వేసి వాటిని పూడ్చకుండా కర్రలు కట్టి వదిలివేశారు. రైల్వే అధికారులు ఆ పనితో మాకు సంబంధం లేదు అంటున్నారు, ప్రజలు విద్యార్థులు, ఇబ్బంది పడుతున్నారు ఆర్ఓబి పై మరమ్మత్తులు జరుగుతున్నందున మోటార్ సైకిల్ పై వెళ్లేవారు ఎక్కువగా రైల్వే మోరి నుంచే వెళుతున్నారు, అలాంటిది రైల్వే మోరి లో పనులు అసంపూర్తిగా వదిలి వేయటం వలన ఆర్ఓబి పై ట్రాఫిక్ రద్దీ పెరిగి గంటల తరబడి ట్రాఫిక్ జామ్ అవుతుంది వెంటనే అధికారులు రైల్వే మోరీ లో ఉన్న గుంటలను పూడ్చి దారిని ఏర్పాటు చేసినట్లయితే ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

### సిపిఐ గ్రామ శాఖ మహాసభలను

## జయప్రదం చేయండి

### సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు

మధిర ఫిబ్రవరి 4( ప్రజాకలం న్యూస్)
బోనకల్: సిపిఐ గ్రామ శాఖ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు కోరారు. ఈనెల 5న రాపల్లి శాఖ మహా సభ,



8న బ్రాహ్మణపల్లి శాఖ మహాసభ, 9న కలకోటశాఖ మహా సభ,10న రాయన్నపేట శాఖ మహా సభ,12న మోటమర్రి శాఖ మహా సభలను సాయంత్రం 5గం.లకు జరుపుతున్నట్లు తెలిపారు. ఈ మహా సభలకు సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంత రావు, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు వెంకటేశ్వరరావు, తోట రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు ఏనుగు గాంధీ, తూము రోషన్ కుమార్ లు తదితరులు పాల్గొని ప్రసంగించనున్నారని తెలిపారు. ఈ మహా సభలకు సిపిఐ కార్యకర్తలు, నాయకులు, సానుభూతిపరులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయగలరని కోరారు.

### లక్ష డప్పులు వేలాది గొంతుల

## కరపత్రాలు విడుదల చేసిన పొదెం

### - సామజిక న్యాయం కాంగ్రెస్ ధ్యేయం

#### - తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య

ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం ఫిబ్రవరి 04:
భద్రాచలం పట్టణ కేంద్రం లో ఈరోజు లక్షలాది డప్పులు వేలాది గొంతుల కర పత్రాలను ఎక్స్ ఎమ్మెల్యే, పిసిసి సీనియర్ వైస్ ప్రెసిడెంట్, డిసిసి ప్రెసిడెంట్ తెలంగాణ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గౌరవ పోదెం వీరయ్య ఆవిష్కరించటం జరిగింది.
అనంతరం వారు మాట్లాడుతూ పిబ్రవరి 7న హైదరాబాద్ నడి బొడ్డున జరిగే మాదిగల సాంస్కృతిక మహా ప్రదర్శనను ప్రపంచం మొత్తం మాదిగల వైపు చూసే విదంగా చిర్రలు, చిటికెడు పుల్లలతో డప్పులతో హైదరాబాద్ రాజధాని లో ఎన్నడూ జరగని రీతిలో పెద్దలు పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపుకు మాదిగ, మాదిగ ఉపకులాలు ఎర్రని ఎండలో గుండెమీద డప్పు పెట్టి కొట్టడానికి మాదిగలు సిద్ధం కావాలి అని అన్నారు.
కాంగ్రెస్ ప్రభుత్వం ఏబీసీడీ వర్గీకరణ కట్టుబడి ఉందని, ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ అసెంబ్లీలో ఆమోదించడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అనగారిన కులాల




హక్కుల కోసం నిరంతరం తపిస్తుందని అన్నారు. మాదిగ మాదిగ ఉప కులాలు చేసిన న్యాయ పోరాటానికి పూర్తి మద్దతు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు, భద్రాచలం మండలం ఇంచార్జ్ అలవాల రాజా మాదిగ పెరియార్, ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షులు మేకల లత, జిల్లా ఉపాధ్యక్షులు కొచ్చర్ల కుమారి, కొప్పుల నాగమణి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గొడేటి వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రదీప్ కుమార్, యూత్ కాంగ్రెస్ భద్రాచలం మండలం ఉపాధ్యక్షులు కొడుతూరి ప్రేమ్ సాయి, వరుణ్, సాంబశివరావు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## యాదవులకి రెండు లక్షల నగదు బదిలీ చేయాలి

### తెలంగాణ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు, డిసిసిబి మాజీ చైర్మన్ కురాకుల నాగభూషణం



పాలేరు ఫిబ్రవరి 04(ప్రజా కలం న్యూస్)
కూసుమంచి మండలం పరిధిలోనీ మంగళవారం పాలేరు గ్రామంలోని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా యాదవులకు గొర్రెల పంపిణీకి బదులుగా 18 సంవత్సరాల నిండిన యాదవ్ లకి రెండు లక్షలు నగదు బదిలీ చేసి ప్రభుత్వ హామీను నిలబెట్టుకోవాలని తెలంగాణ యాదవ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు,డిసిసిబి మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం యాదవ్ డిమాండ్ చేశారు. కూసుమంచి మండలంలోని పాలేరు కమ్యూనిటీ హాల్ లో యాదవ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం దాసరి వెంకన్న అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన నాగభూషణం మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన నగదు బదిలీ హామీని అమలు చేయడంలో ఎలాంటి ప్రయత్నాలు చేయట్లేదని ఆయన ఆరోపించారు. ఖమ్మంలో గొర్రెల సొసైటీకి కేటాయించిన నాలుగున్నర ఎకరాల భూమిని వేరే అవసరాల కోసం వినియోగించడం సరైంది కాదని,వెంటనే ఆ స్థలాన్ని గొర్రెల సొసైటీకి చెందే విధంగా జీఓ జారీ చేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు పకడ్బందీగా అమలు చేసి,కూసుమంచి మండల కేంద్రంలో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేసేందుకు మంత్రి పొంగులేటి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి,వైరా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుమ్మా రోశయ్య యాదవ్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భారీ మల్సూర్ యాదవ్,జిల్లా కన్వీనర్ కోడి లింగయ్య యాదవ్,జిల్లా మహిళ అధ్యక్షురాలు చిత్తారు ఇందుమతి యాదవ్,జిల్లా కార్యదర్శి,కార్పొరేటర్ కమల యాదవ్,జిల్లా యూత్ అధ్యక్షులు జడ మల్లేష్ యాదవ్, నాయకులు రాసాల శ్రీశైలం, యల్లావల కృష్ణయ్య,నూకల హుస్సేన్,మాజీ సర్పంచ్ జక్కుల వెంకటేశ్వర్లు,చెగోమ్మ సొసైటీ చైర్మన్ బడేటి శ్రీనివాస్ యాదవ్, బక్కతట్ల ఉప్పయ్య,శ్రీరాముల రాము,లోడిగ లింగమల్లు,భారీ రమేష్, ఆడెపు సతీష్ యాదవ్,పెరుగు సైదు బాబు యాదవ్, వీరస్వామి, కన్నెబోయిన నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళ ప్రాంగణం విద్యార్థినులకు ప్రత్యేక అభినందనలు

### - జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు విద్యార్థినులు కృషి చేయాలి

### - జిల్లా కలెక్టర్ ను కలిసిన మహిళా ప్రాంగణం విద్యార్థినులు : జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం, ఫిబ్రవరి04(ప్రజా కలం న్యూస్)
ఖమ్మం నగరంలోని మంగళవారం ఎం.పి.హెచ్.డబ్ల్యూ. ఫలితాలలో రాష్ట్ర, జిల్లా స్థాయిలలో అద్భుత ప్రదర్శన కనబర్చిన మహిళా ప్రాంగణ విద్యార్థినులకు, సిబ్బందికి జిల్లా కలెక్టర్హామ్ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఎం.పి.హెచ్.డబ్ల్యూ (మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్) పరీక్షా ఫలితాల విడుదల నేపథ్యంలోహారాష్ట్ర, జిల్లా స్థాయి ర్యాంకులను సాధించిన ఖమ్మం మహిళా ప్రాంగణ విద్యార్థినులు మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్హాను కలిసారు. రాష్ట్ర స్థాయిలో జరిగినహాఎం.పి.హెచ్.డబ్ల్యూ (మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్) పరీక్షలలో ఫస్ట్ ఇయర్ మొదటి పది ర్యాంకులలో 1,6,8,10 స్టేట్ ర్యాంకులు, రెండవ సంవత్సరం సంబంధించి రాష్ట్ర స్థాయిలో స్టేట్ 2 నుంచి 12 ర్యాంకులను, అలాగే జిల్లా స్థాయిలో మొదటి పది ర్యాంకులను మొదటి, రెండవ సంవత్సరం ఖమ్మం మహిళా ప్రాంగణం విద్యార్థినులకు వచ్చాయని మహిళా ప్రాంగణం మేనేజర్ వేల్పుల విజేత జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూహాఎం.పి.హెచ్.డబ్ల్యూ (మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్) పరీక్షలలో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. హాహా విద్యార్థినులు జీవితంలో మరింత ఉన్నత స్థానానికి ఎదగడం లక్ష్యంగా పెట్టుకోవాలని అన్నారు. మనం చదివిన కోర్సుల ద్వారా ఏ పోటీ పరీక్షలకు హాజరు కావచ్చు, ఏ రంగాలలో ఎదగవచ్చుహా విద్యార్థినులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రభుత్వ రంగంతో పాటు ఇతర ఉద్యోగ అవకాశాలను సైతం విద్యార్థినులు పరిశీలించి వాటిని చేపట్టేందుకు ముందుకు రావాలని అన్నారు. మన చదువుకు



ఎటువంటి అవకాశాలు అందుబాటులో ఉన్నాయి తెలుసుకొని వాటి సాధన దిశగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. లభించిన ఉద్యోగాన్ని చేస్తూనే సాయంత్రం కొంత సమయం అదనపు కోర్సులు చదివి జీవితంలో మరింత ఎదిగేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి రోజు సాయంత్రం కొంత సమయం క్రీడలకు కేటాయించాలని, ఆ దిశగా విద్యార్థినులకు అవసరమైన సదుపాయాలను సిబ్బంది కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎం.పి.హెచ్.డబ్ల్యూ మొదటి సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో మొదటి, 6వ, 8వ, 10వ ర్యాంకు విద్యార్థినిలు జె.పావని, ఎం.శ్రావణి, డి.సంధ్యావిక, బి.కల్పన లను, అలాగే రెండవ సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంకు నుండి 10వ ర్యాంకు పొందిన విద్యార్థినులు మనీలా, ప్రమీల రాణి, బి.రచన, పి.శాంతి ప్రియ, బి.శిరీష, బి.ఇందు, జె. ఎస్తేరు, డి.సాయి కుమారి, ఆర్. శైలజ లను జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో మహిళా ప్రాంగణం మేనేజర్ వేల్పుల విజేత, నాగసరస్వతి, స్పందన, హిమబిందు, మల్లిక, విజయ్ కుమార్, సుకన్య, మౌనిక, లాలయ్య, దుర్గా రావు, విద్యార్థినులు, తదితరులు ఉన్నారు.

## పుల్లూరి దిలీప్ ను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్



ఫిబ్రవరి 04, ప్రజాకలం ప్రతినిధి.( వరంగల్/ పర్వతగిరి) మంగళవారం పర్వతగిరి మండలకేంద్రం లోని పుల్లూరి ఎల్లమ్మ మృతి చెందగా వారి పార్థివ దేహాన్ని సందర్శించి, నివాళి అర్పించి, వారికుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కూసం రామచందర్, ఐనవోలు గుడి డైరెక్టర్ దారం పూర్ణచ%శీ%దర్, గ్రామ కాంగ్రెస్ నాయకులు గంగాధర్ రావు, సునీల్ రావు, సురేందర్ రావు, భాస్కర్, మురళీ, ముక్కెర సుధాకర్, మదుగాని శ్రీకాంత్, సతీష్ రావు, అజయ్ రావు, మంతుర్తి శ్రీశైలం , యాకూబ్, బొట్ల కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ ట్రైనింగ్ ఎస్సైగా భానోతు వెంకటేష్..



తల్లాడ, ఫిబ్రవరి 4 (ప్రజా కలం న్యూస్):
తల్లాడ పోలీస్ స్టేషన్లో ట్రైనింగ్ ఎస్సైగా బానోతు వెంకటేష్ బాధ్యతలు చేపట్టారు. ఖమ్మం నుండి తల్లాడకు శిక్షణ నిమిత్తం వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## రైతును బురిడీ కొట్టించి నగదు స్వాహా




నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04 (ప్రజా కలం)
రైతును బురిడీ కొట్టించి ఓ కేటుగాడు ఎటిఎం కార్డు ద్వారా నగదు స్వాహా చేసిన ఘటన నిజామాబాద్లో జరిగింది. మోపాల్ మండలానికి చెందిన గంగారెడ్డి అనే రైతు రెండు రోజుల కిందట నిజామాబాద్లోని ఓ ఏటీఎంలో డబ్బులు డ్రా చేయడానికి వెళ్లి అక్కడ ఉన్న ఓ వ్యక్తి సహాయంతో రూ.5 వేలు డ్రా చేశాడు. ఈ సమయంలో ఆ కేటుగాడు వేరే కార్డు ఇచ్చి రైతును మోసం చేసి అనంతరం రూ.30 వేలు డ్రా చేశాడు. మేసేజ్లు రావడంతో రైతు పోలీసులను ఆశ్రయించారు.

## సిపిఐ సీనియర్ కార్యకర్త గరిడేపల్లి పిచ్చయ్య మృతి



మధిర ఫిబ్రవరి 4( ప్రజాకలం న్యూస్) మధిర సిపిఐ సీనియర్ కార్యకర్త మండల పరిధి మల్లవరం గ్రామానికి చెందిన గరిడేపల్లి పిచ్చయ్య 70మృతి చెందారు. పిచ్చయ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందారు. పిచ్చయ్య మృతి వార్త తెలుసుకున్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్మల జితేందర్ రెడ్డి,తాటి వెంకటేశ్వరరావు,తోట రామాంజనేయులు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మందడపు రాణి,సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు పిచ్చయ్య పార్థివ దేహాన్ని సందర్శించి మృత దేహం పై పార్టీ జెండాను కప్పి నివాళులర్పించి పిచ్చయ్య కుమారులు గరిడేపల్లి వెంకటేశ్వరరావు,నాగేశ్వరావులను పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా దండి సురేష్ మాట్లాడుతూ,గరిడేపల్లి పిచ్చయ్య నిబద్ధతగల కమ్యూనిస్టు కార్యకర్త అని,మధిర,మల్లవరం ప్రాంతంలో అనేక ప్రజా ఉద్యమాల్లో పాల్గొంటూ ప్రజలను పోరాటాలవైపు నడిపించారన్నారు. అయన మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని,అయన ఆశయాల సాధనకోసం నేటితరం కమ్యూనిస్టులు కృషి చేయాలన్నారు. సిపిఐ మడుపల్లి గ్రామ శాఖ కార్యదర్శి శిలువేరు శ్రీనివాసరావు,ధర్మ తేజ, తదితరులు నివాళులర్పించారు.

## 30 ఏళ్ల పోరాటం ఫలించింది

### - ఎస్సీ వర్గీకరణకు తెలంగాణ క్యాబినెట్ ఆమోదం

### - తిరుమలాయపాలెం మండల కేంద్రంలో సంబరాలు చేసుకున్న ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు

పాలేరు ఫిబ్రవరి 04(ప్రజా కలం న్యూస్)
పాలేరు తిరుమలాయపాలెం మంగళవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందక్రిష్ణ నాయకత్వంలో చేపట్టిన సుదీర్ఘ



పోరాటం ఫలించిందని తిరుమలాయపాలెం ఎమ్మార్పీఎస్ నాయకులు హర్షం వ్యక్తంచేశారు. ఎస్సీ వర్గీకరణపై క్యాబినెట్ ఆమోదం తెలపడంతో తిరుమలయపాలెం మండల కన్వీనర్ గోవింద సురేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి, మందక్రిష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం కేక్కట్చేసి స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధికార ప్రతినిధి చింతీరాల నాగభూషణం మాదిగ మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాటం ఫలించిందని హర్షం వ్యక్తం చేశారు అలాగే ఫిబ్రవరి 7 తారీఖున జరగబోయే లక్షలాది డప్పులు వేలాది గొంతులతో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గొర్రెపాటి దర్గాయ , గంట కృష్ణ మాదిగ, ఆరంపుల లెనిన్ మాదిగ వశపొంగు మల్లయ్య మాదిగ గుగ్గిల అశోక్ మాదిగగోవింద సుధాకర్ టేకుమట్ల బాబు మాదిగ గోవింద వెంకటనారాయణ, గోవింద ఉపేందర్, దారమళ్ళ వెంకటేశ్వర్లు, కన్నెగంటి కళింగం కన్నేకంటి నాగయ్య కిన్నెర వెంకన్న చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ వైల్డ్ ఫైరేనా..




మెదక్ : తెలంగాణ గట్టుపై సరికొత్త రాజకీయం. రోజుకో హాట్ టాపిక్. ఎన్నో పొలిటికల్ ఇష్యూస్. డెవలప్‌మెంట్ ఏదైనా రాజకీయమంతా ఆయన చుట్టే. విమర్శ అయినా..పొగడ్తా అయినా..ఆయన మౌనంగా ఉన్నా..మాట్లాడినా.. అన్నింటా గులాబీ దళపతి ప్రస్తావన ఉండాల్సిందే. సీఎం రేవంత్ సవాల్ చేసినా.. మంత్రులు రెచ్చిగొట్టినా సైలెంట్‌గా ఉంటూ.. ఇటు బీఆర్ఎస్ పార్టీలో అటు ప్రజల్లో..పొలిటికల్ సర్కిల్స్‌లో ఆసక్తిరేపుతూ వచ్చిన కేసీఆర్ ఎట్టకేలకు మౌనం వీడారు.ఎర్రవల్లిలోని తన ఫామ్‌హౌస్‌లో జహీరాబాద్ బీఆర్ఎస్ కార్యకర్తలతో కేసీఆర్ సమావేశం అయ్యారు. కాంగ్రెస్ పాలనపై నిప్పులు చెరిగిన గులాబీ బాస్..గంభీరంగా అన్నీ గమనిస్తున్నానని చెప్పారు. తాను కొడితే మామూలుగా ఉండదంటూ వార్నింగ్ ఇచ్చారు. తెలంగాణ శక్తి ఏందో కాంగ్రెస్ వాళ్లకు చూపించి మెడలు వంచుతామన్నారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలు సంతోషంగా లేరన్న కేసీఆర్..కాంగ్రెస్ వాళ్లు దొరికితే ప్రజలు కొట్టేలా ఉన్నారని హాట్ కామెంట్స్ చేశారు.తులం బంగారానికి ఆశపడి కాంగ్రెస్‌కు ఓటేసి ప్రజలు మోసపోయి గోసపడుతున్నారని చెప్పారు. భూముల ధరలు అమాంతం పడిపోయాయని ఆవేదన వ్యక్తం చేసిన గులాబీ బాస్.. ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధం కావాలంటూ గులాబీ క్యాడర్‌కు, ప్రజలకు పిలుపునిచ్చారు. ఫిబ్రవరి నెలాఖరున భారీ బహిరంగ సభ పెడుతున్నామని.. అందరూ తప్పకుండా రావాలన్నారు కేసీఆర్.కాంగ్రెస్‌పై అంతటా అసంతృప్తే ఉందన్న ఆయన.. రైతుబంధుకి రాంరాం, దళితబంధుకు జైభీం చెబుతారని ఆనాడే చెప్పానని గుర్తు చేశారు. మంచేదో చెడేదో ప్రజలకు తెలిసి వచ్చిందని..కైలాసం ఆడితే పాము మింగినట్లు అయిందని.. కాంగ్రెస్ పాలనను ఉదహరించారు కేసీఆర్. మాట్లాడితే ఫామ్ హౌస్..ఫామ్ హౌస్ అని బద్నాం చేస్తున్నారని..ఫామ్ హౌస్‌లో పంటలే ఉంటాయని చెప్పుకొచ్చారు గులాబీ బాస్.గులాబీ దళపతి మౌనం వీడటం ఇప్పుడు ఆసక్తి రేపుతోంది. నాలుగు ప్రభుత్వ పథకాలు అమలుపై కన్ఫ్యూజన్..రైతు బంధు ఆలస్యంపై ప్రజల్లో అసంతృప్తి ఉన్న వేళ కేసీఆర్ సమరమే అంటూ ప్రకటించడం గులాబీ క్యాడర్‌లో జోష్ నింపుతోంది. అయితే ముందస్తు వ్యూహం ప్రకారమే ఫిబ్రవరి నుంచి ప్రజాక్షేత్రంలోకి రాబోతున్నారట కేసీఆర్.సంక్రాంతి పీడ దినాలు అయిపోయాక జనవరి 15 తర్వాత ఫీల్డ్‌లోకి దిగాలని భావించారు కేసీఆర్. ఇంకాస్త టైమ్ ఇచ్చి ఇప్పుడు ఫిబ్రవరిలో భారీ బహిరంగ సభ పెడతామంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏడాది సమయం ఇవ్వాలని భావించే కేసీఆర్..ఇప్పటివరకు ఆగారని..ఇక ఫుల్ టైమ్ పబ్లిక్‌లోనే ఉండేలా ప్లాన్ చేస్తున్నారని చెప్తున్నారు గులాబీ నేతలు. కాంగ్రెస్ వైఫల్యాల మీద సమరభేరి పూరిస్తామంటున్నారు. భారీ పబ్లిక్ మీటింగ్ పెట్టి రేవంత్ సర్కార్ ఫెయిల్యూర్స్‌ను ఎండగడతామని..ఇక జనంలోనే ఉంటామని చెప్పుకొస్తున్నారు.కేటీఆర్, హరీశ్‌రావు.. ప్రభుత్వంపై పోరాడుతూ ఫుల్ యాక్టివ్‌గానే ఉన్నప్పటికీ, కేసీఆర్ మీడియాలో కనిపించని లోటు మాత్రం స్పష్టంగా కనిపిస్తోందని..అటు ప్రజలు, ఇటు రాజకీయ వర్గాల్లో అభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. ఈ నేపథ్యంలోనే కేసీఆర్ మౌనం వీడటం ఆసక్తిని రేపుతోంది. ఈ మధ్యే కాంగ్రెస్ సర్కార్ ఏడాది పాలన..సీఎం రేవంత్‌పై పబ్లిక్ ఒపీనియన్ ఏంటో తెలుసుకునేందుకు కేసీఆర్ ఓ సర్వే చేయించినట్లు వార్తలు వచ్చాయి.కాంగ్రెస్ పార్టీకి అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే ప్రస్తుత పరిస్థితుల్లో 10శాతం ఓట్లు తగ్గాయని కేసీఆర్ చేయించిన సర్వేలో తేలిందట. ఆ సర్వే రిపోర్టుకు తగ్గట్లుగానే ప్రస్తుత పరిస్థితులు కూడా ఉన్నాయని..తాను పొలిటికల్ పిచ్‌లోకి దిగడానికి ఇదే సరైన టైమ్ అని భావిస్తున్నారట గులాబీ బాస్.ఇప్పటికే ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ వస్తోంది బీఆర్ఎస్. రైతు ధర్నాల్లో కేటీఆర్..కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కార్నర్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. అయితే కాంగ్రెస్ ఏడాది పాలన అయిపోవడంతో..ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ భారీ సభ పెట్టబోతున్నారట. ప్రత్యేకంగా పాటలు కూడా సిద్ధం చేయిస్తున్నట్లు సమాచారం. మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో సాంస్కృతిక బృందం పాటల రూపకల్పనలో నిమగ్నమై ఉన్నట్లు తెలుస్తోంది.ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు..వాటి అమలు, ప్రభుత్వం తీరును ప్రజల్లోకి తీసుకెళ్లేలా ప్లాన్ రెడీ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఉద్యమ సమయంలో మాదిరిగానే ఇప్పుడు కూడా సాంస్కృతిక బృందాలతో ప్రత్యేకంగా వీడియోలు రూపొందించే పనిలో గులాబీ నేతలు ఉన్నట్లు చెబుతున్నారు. షార్ట్ ఫిలిమ్స్ రూపొందించి ప్రభుత్వం ఏయే రంగాల్లో విఫలమైందో వివరించే ప్రయత్నం చేస్తున్నారట.బీఆర్ఎస్ హయాంలో వ్యవసాయ రంగం ఎలా ఉండే..ఇప్పుడెలా ఉంది? ఐటీ పరిస్థితి ఏంటి? ప్రభుత్వ పథకాల అమలు ఎలా ఉంది? రియల్ ఎస్టేట్, కన్‌స్ట్రక్షన్ ఫీల్డ్‌లో ప్రభుత్వ వైఫల్యాలు ఎలా ఉన్నాయి.. ఇలా అన్ని అంశాలు ప్రజలకు అర్థమయ్యేలా ప్రచారం చేయబోతున్నారట. అందుకోసం ఇప్పటికే అంతా సిద్ధం చేసి పెట్టినట్లు సమాచారం. ఫిబ్రవరిలో భారీ బహిరంగ సభతో కేసీఆర్ ప్రజల ముందుకు వచ్చి..ఆ తర్వాత జిల్లాల పర్యటనలు వెళ్లే అవకాశం ఉందన్న టాక్ కూడా వినిపిస్తోంది. సరైన టైమ్ చూసి ప్రభుత్వ వైఫల్యాలపై గళమెత్తాలని కేసీఆర్ భావిస్తున్నారని..ఇప్పుడు జనాల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందని దాన్ని క్యాచ్ చేసుకోవాలని అనుకుంటున్నారని తెలుస్తోంది. చూడాలి మరి గులాబీ బాస్ వ్యూహాలు ఎలా ఉండబోతున్నాయో.

# తెలంగాణ గట్టుపై ఆసక్తికర రాజకీయాలు

హైదరాబాద్ : హైదరాబాద్ కేంద్రంగా.. తెలంగాణ గట్టు మీద ఇంట్రెస్టింగ్ పాలిటిక్స్ నడుస్తున్నాయి. ఇష్యూ ఏదైనా..టాపిక్ మరేదైనా పీక్‌లెవల్ పొలిటికల్ హీట్‌ను క్రియేట్ చేస్తోంది. రేపే ఎన్నికలు ఉన్నాయన్నంతగా అటు కాంగ్రెస్, ఇటు బీఆర్ఎస్ ఏ మాత్రం తగ్గడం లేదు. సరిగ్గా ఇదే టైమ్‌లో గులాబీ బాస్ కేసీఆర్ సడెన్ ఎంట్రీ ఇచ్చారు.అంతేకాదు తాను కొడతే మామూలుగా ఉండదంటూ..కాంగ్రెస్ సర్కార్‌కు వార్నింగ్ ఇచ్చారు. ఆయన మాటలు ఓ వైపు ప్రకంపనలు రేపుతుండగానే..మరోవైపు హస్తం పార్టీ ఎమ్మెల్యేల సీక్రెట్ మీటింగ్ అంటూ వార్త తెరపైకి వచ్చింది. కాంగ్రెస్ పార్టీకి చెందిన దాదాపు 10 మంది ఎమ్మెల్యేలు.. సీక్రెట్ మీటింగ్ పెట్టుకున్నారంటూ న్యూస్ చక్కర్లు కొడుతుండటంతో టీపాలిటిక్స్‌లో హైవోల్టేజ్ హీట్ కనిపిస్తోంది.కేసీఆర్ అసెంబ్లీకి రావాలి..సర్కార్‌కు సలహాలు ఇవ్వాలంటూ..సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఎన్నిసార్లు రెచ్చగొట్టినా..ఫామ్‌హౌస్‌కే పరిమితం అయిన గులాబీ బాస్ కేసీఆర్..శుక్రవారం రోజు ఎంటర్ దీ డ్రాగన్ అంటూ హాట్ కామెంట్స్‌తో న్యూస్ మేకర్ అయ్యారు. తాను కొడితే మామూలుగా ఉండదంటూ రేవంత్ సర్కార్‌కు మాస్ వార్నింగ్ ఇచ్చారు.ఇలా కేసీఆర్ మాస్ వార్నింగ్ ఇచ్చారో..? లేదో..? మూడు గంటలైనా గడవక ముందే..కాంగ్రెస్ ఎమ్మెల్యేల సీక్రెట్ మీటింగ్ అంటూ ఓ వార్త బయటికి వచ్చింది. ఇద్దరు మంత్రుల తీరుపై..అసంతృప్తిగా ఉన్న కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రహస్య మీటింగ్ పెట్టుకునారన్న వార్త..రేవంత్ సర్కార్‌లో ఒక్కసారిగా కలవరానికి దారి తీస్తే..గులాబీ శిబిరంలో మాత్రం ఉత్సాహం నింపుతోందట.సీక్రెట్ భేటీ అంటూ జరుగుతున్న ప్రచారంపై సదరు ఎమ్మెల్యేలు ఆగ్రహంతో ఊగిపోతున్నారు. మీటింగ్ లేదు..గీటింగ్ లేదంటూ చెప్పుకొస్తున్నారు. అంతేకాదు ఇదంతా కేసీఆర్ కుట్ర అంటూ మరో కోణాన్ని తెరమీదకు తెచ్చారు. అక్కడితో ఆగకుండా బీఆర్ఎస్ సోషల్ మీడియాపై ఫిర్యాదు చేశారు.ఇదంతా బయటికి బాగానే ఉన్నా..దాల్ మే కుఛ్ తో కాలా హై..అన్న గుసగుసలు అయితే వినిపిస్తున్నాయి. అధికార పార్టీ ఎమ్మెల్యేలుగా ఉన్నప్పటికీ..ఏ ఒక్క పని కావడం లేదని ఆవేదనలో హస్తం పార్టీ ఎమ్మెల్యేలు ఉన్నారట. ముఖ్యంగా బిల్లులు ఇవ్వడం లేదని అమాత్యుల దృష్టికి తీసుకెళ్తే పెద్దగా పట్టించుకోవడం లేదట. ఇప్పటివరకు నాలుగు గోడల మధ్య వ్యక్తం చేస్తున్న వాళ్ల గోడే..సీక్రెట్ మీటింగ్ వరకు వెళ్ళిందన్న చర్చ బలంగా వినిపిస్తుంది.ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన ఒక యువ ఎమ్మెల్యే..కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో భేటీని ఆర్గనైజ్ చేశారట. సదరు ఎమ్మెల్యే తన ఫామ్‌హౌస్‌లో డిన్నర్ ఏర్పాటు చేసి సొంత పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను ఆహ్వానించారట. దాదాపు పది మంది ఎమ్మెల్యేలు డిన్నర్ సమావేశానికి వెళ్లినట్లు టాక్ వినిపిస్తోంది. ఈ భేటీలో ప్రధానంగా.. తమ ఎదురవుతున్న ఇబ్బందులపైనే చర్చించారట.డిన్నర్‌కు పిలిచిన ఎమ్మెల్యే మొదట తన నియోజకవర్గంలో నెలకొన్న పరిస్థితులు..అందుకు ఒకరిద్దరు మంత్రులు పెడుతున్న ఇబ్బందులను ప్రస్తావించారట. ఒక కీలక మంత్రి తనను సతాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారట. డిన్నర్‌కు అటెండ్ అయిన మిగత ఎమ్మెల్యేలు కూడా ఆయనతో కోరస్ కలిపారట. తమ పరిస్థితులను వివరించుకుంటూ గోడు వెళ్లబోసుకున్నారట.చాలామంది మంత్రులు అసలు ఎమ్మెల్యేలకు టైమ్ ఇవ్వడం లేదని సమావేశంలో చర్చించుకున్నారట. 11 మంది మంత్రులలో.. సగానికి పైగా మంత్రులు ఎమ్మెల్యేలకు కనీస గౌరవం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారట. కొందరు మంత్రులు అయితే కనీసం ఫోన్ చేసినా లిఫ్ట్ చేయట్లేదని ఫ్రస్టేట్ అయ్యారట ఎమ్మెల్యేలు. కొందరు మినిస్టర్లు గంటలకొద్దీ బయట వెయిట్ చేయిస్తున్నారని..ఇంకొందరు మంత్రులు తమ నియోజకవర్గంలో వ్యతిరేక శక్తులను ప్రోత్సహిస్తున్నారంటూ అగ్గిమీద గుగ్గిలం అయ్యారట ఎమ్మెల్యేలు. ఇలా ఎమ్మెల్యేల సమావేశం..డిన్నర్ భేటీ కాస్త..సీక్రెట్ మీటింగ్ అని ప్రచారం జరిగిందట.మంత్రుల తీరుపై ఇప్పటికే ఒకసారి ఫిర్యాదు చేసినా వారిలో ఏమాత్రం మార్పు రావడం లేదని ఎమ్మెల్యేలు ఆవేదన వ్యక్తం చేశారట. ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ మందలించినా మంత్రుల్లో మార్పు రావడం లేదట. అమాత్యులు తమ వ్యక్తిగత పనులపై ఫోకస్ పెట్టుకుంటే..పార్టీ తీవ్రంగా నష్టపోతుందని కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు అంతా భావిస్తున్నారట. ఈ పరిణామాలన్నింటినీ సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారట. ఇదే విషయం బయటకు లీక్ అయిందంటున్నారు.కాస్త రహస్య సమావేశమని.. అటు కాంగ్రెస్‌లో..ఇటు తెలంగాణ పాలిటిక్స్‌లో హీట్ క్రియేట్ చేస్తోంది. ఇలా కాంగ్రెస్ ఎమ్మెల్యేల ప్రత్యేక డిన్నర్ భేటీ..తెలంగాణ పాలిటిక్స్ లో చర్చనీయాంశంగా మారింది. పైకి సీక్రెట్ మీటింగ్ లేదు..ఏమీ లేదని అంటున్నా దాల్ మే కుచ్ కాలా హై అన్న చర్చ అయితే జరుగుతోంది. నిజంగానే ఎమ్మెల్యేలు రహస్య భేటీ అయ్యారా లేక దీని వెనుక ఇంకేమైన మతలబు ఉందా అనేది వేచి చూడాలి మరి.

# పోలీసు శాఖలో ఆర్మడ్ రిజర్వ్ విభాగం పాత్ర చాలా కీలకం

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ - జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా సాయుధ బలగాల డీ-మొబిలైజేషన్ పరేడ్**



జగిత్యాల : శాంతి భద్రతల పరిరక్షణలో సివిల్, ప్రధాన విభాగాలతో పాటు ఏఆర్ విభాగం కూడా ఎంతో సమర్థవంతంగా పని చేస్తోందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. ఎన్నో సమస్యాత్మక పరిస్థితుల్లో, పండుగల బందోబస్తు, ఎన్నికల బందోబస్తు నిర్వహణ, గణేష్ నిమజ్జనం ఊరేగింపు వంటి విధుల నిర్వహణలో ఆర్మ్ రిజర్వు పోలీసుల కృషి ఎంతో ఉందని అభినందించారు. జిల్లా పోలీసు హెడ్క్వార్టర్స్ లో 15 రోజుల పాటు సాగిన జిల్లా అర్మడ్ రిజర్వ్ సిబ్బంది. మొబిలైజేషన్ ముగింపు కార్యక్రమంలో జిల్లా అశోక్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ముందుగా జిల్లా ఆర్మడ్ సిబ్బంది నుండి ఎస్పీ గౌరవ వందనాన్ని స్వీకరించారు. 05 ప్లటూన్లతో ఏర్పాటు చేసిన ఈ పరేడ్ నకు అడ్మిన్ ఆర్ఐ కిరణ్ కుమార్ ప్లటూన్ కమాండెర్ గా వ్యవహరించారు. పదిహేను రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో ఇండోర్,ఔట్డోర్,ఫైరింగ్ ప్రాక్టీస్ లో పాల్గొన్నారని ఏఆర్ అదనపు ఎస్పీ బీమ్ రావు, ఎస్పీకి వివరించారు.అనంతరం ఎస్పీ మట్లాడుతూ ఆర్మడ్ రిజర్వ్ సిబ్బంది మొత్తం ఒకే దగ్గరకు వచ్చి శిక్షణా సమయంలో నేర్చుకున్న అంశాలను మరోసారి గుర్తు చేసుకునే అవకాశం మోబిలైజేషన్ ద్వారా కలుగుతుందని అన్నారు. పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండాలని, భాద్యతగా తమ విధులను నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందించాలని సూచించారు.ఈ మొబిలైజేషన్ కార్యక్రమం ద్వారా శారీరక దృడత్వం తో పాటు మానసిక ఉల్లాసం కూడా లభిస్తుందని అన్నారు.అనంతరం అక్కడ పాల్గొన్న అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే అట్టి సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపడతామని తెలియజేశారు. నిరంతరం విధులలో ఉండే పోలీసు అధికారులు,సిబ్బందికి వ్యక్తిగత,కుటుంబ పరమైన,శాఖాపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లపుడూ ముందుంటామని వివరించారు.ఈ డీ-మొబిలైజేషన్ పరేడ్ కార్యక్రమాన్ని సుందరంగా ఏర్పాటు చేసిన అధికారులను అభినందించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బీమ్ రావు ,రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్ ,రామకృష్ణ ,వేణు, రిజర్వ్ సబ్- ఇన్స్పెక్టర్ లు, ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# మార్చి 8వ తేదీన జాతీయ లోక్ అదాలత్

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్..**

ఏలూరు,ఫిబ్రవరి,3: రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం మార్చి 8వ తేదీ 2025 న ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ తెలిపారు. సోమవారం ఏలూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనము నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలో మార్చి 8వ తేదీన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని అన్ని కోర్టుల పరిధిలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ జాతీయ లోక్ అదాలత్ నందు రాజీయోగ్యమైన అన్ని క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, వాహన ప్రమాద బీమా కేసులు, కుటుంబ వివాదాలు, చిట్ ఫండ్స్ వివాదాలు, బ్యాంకు లావాదేవీల కేసులు, టెలిఫోన్ బకాయిల కేసులు, మున్సిపల్ ఆస్తి మరియు నీటి పన్నుల కేసులను ఈ జాతీయ లోక్ అదాలత్ నందు రాజీ చేయడం జరుగుతుందని తెలియజేశారు. అలాగే ప్రతి శనివారం అన్ని కోర్టులలో ప్రీ లోక్ అదాలత్ సిటింగ్స్ నిర్వహిస్తున్నారని, మరియు పర్మినెంట్ లోక్ అదాలత్ చైర్మన్ ప్రతిరోజు ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు కేసుల పరిష్కారానికి మధ్యవర్తిత్వ నిర్వహిస్తున్నారని ఏలూరు కోర్టు పరిధిలోని కేసులనే కాకుండా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని ఇతర కోర్టుల పరిధిలోని కేసులను కూడ ఆన్లైన్ విధానం ద్వారా ఈ మధ్యవర్తిత్వం ద్వారా హాజరై తమ కేసులను రాజీ చేసుకోవచ్చునని తెలిపారు. ఈ కేసులలో సమస్యలు ఎదురైన 08812-224555 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించాలని తెలిపారు. గత డిశంబరు 14వ తేదీన నిర్వహించిన జాతీయ లోక్ అధాలతో వివిధ కేసులకు సంబంధించి 5,616 కేసులను పరిష్కరించుకొని కక్షిదారులు విముక్తి పొందారని, ఆదే విధంగా 2025 మార్చి 8వ తేదీన జాతీయ లోక్ అధాలత్ కు 3,746 కేసులను పరిష్కారానికి మధ్యవర్తిత్వం ద్వారా గుర్తించారని తెలిపారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలో గల 11 మండల లీగల్ సర్వీసెస్ కమిటీలతో కూడా కేసులను పరిష్కరించుకోవడానికి ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అదే విధంగా ఇంకా కక్షిదారులు ఎవరైనా ఉంటే వారు కూడా మార్చ్ 8వ తేదీన జరిగే జాతీయ లోక్ అధాలత్ లో పరిష్కరించుకోవడానికి ముందుకు రావాలని తెలిపారు. కక్షి దారులు జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# బాబు పాలనలో రాయలసీమకు ప్రతిసారీ అన్యాయం

**- వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి**



రాయచోటి : ముఖ్యమంత్రిగా చంద్రబాబు పాలనలో ప్రతిసారీ రాయలసీమకు అన్యాయమే జరుగుతోందని వైయస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి మండిపడ్డారు. రాయచోటి వైయస్ఆర్ సీపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమర నాథ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష లతో కలసి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడారు .సాగునీటి ప్రాజెక్ట్ ల నుంచి విద్యాసంస్థల ఏర్పాటు వరకు చంద్రబాబు ఏనాడు ఈ ప్రాంత అభివృద్ధిపైన చిత్తశుద్ధితో వ్యవహరించలేదని ధ్వజమెత్తారు. తాజాగా రాయచోటి నియోజక వర్గంలోని సంబేపల్లె పర్యటన సందర్భంగా సీఎం హోదాలో కొత్త విద్యాసంస్థలు, రాయచోటి నీటికష్టాలకు పరిష్కారంను ప్రకటిస్తారని ఆశించిన ప్రజలకు చంద్రబాబు తీవ్ర నిరాశను మిగిల్చారని అన్నారు.ఇతరులు చేసిందంతా తానే చేసినట్లు ప్రచారం చేసుకోవడం అని అందరికీ తెలును. ఈ దేశంలో ఐటీకి తానే మూలపురుషుడుగా, హైదరాబాద్ కు ఐటీని పరిచయం చేసిన విజనరీగా తనను తాను సిగ్గు లేకుండా పరిచయం చేసుకోవడం ఒక్క చంద్రబాబుకే చెల్లుతుందని,అదే సమయంలో బెంగుళూరు ఎందుకు ముందుకు పోయిందన్నారు. వాస్తవానికి వైయస్ రాజశేఖరరెడ్డి గారు సీఎం అయిన తరువాత హైదరాబాద్ లో ఐటీ రంగం బెంగుళూరుకు సమాంతరంగా గణనీయమైన ఆదాయాన్ని సాధించిందన్నారు.చంద్రబాబు హయాంలో కన్నా వైఎస్ఆర్ హయాంలో మూడింతలు ఐటి రంగం అభివృద్ధి చెందిందన్నారు.కానీ చంద్రబాబు ప్రజలను మభ్యపెట్టేలా తానే ఐటీని కనిపెట్టినట్లు చెప్పుకుంటున్నాడు. చివరికి హైదరాబాద్ ను సైతం తానే అభివృద్ధి చేసినట్లు చెప్పా ఐటీ ఉద్యోగులను పక్కన పెట్టుకుని సంబేపల్లె లో నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు స్ఫూర్తిదాయకంగా మాట్లాడతారని అందరూ ఆశించారు.కానీ చంద్రబాబు చెంత ఉన్న ఐటీ ఉద్యోగులు 'మేం తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడ్డాం, మేం సంపాధించినది పార్టీ కోసం ఖర్చు చేశాం, ఎన్నికల్లో పార్టీ ఏజెంట్లుగా కూర్చున్నాం, గ్రామాల్లో మేమే పార్టీ బాధ్యత తీసుకున్నాం' చెప్పడం ఆశ్చర్యం కలిగించింది. ఈ ప్రాంతానికి సీఎం వచ్చినప్పుడు ఆయన సమక్షంలో ఒక ఐటీ ఉద్యోగి మాట్లాడే అవకాశం లభించినప్పుడు యువతకు స్ఫూర్తిదాయకమైన మాటలు చెబుతారని అందరూ భావించారు. కానీ దానిని కూడా పార్టీ ప్రచారానికి వాడుకోవడం విడ్డూరంగా ఉంది. దానికి తగినట్లుగా చంద్రబాబు మండల స్థాయిలోనే ఐటీ టవర్స్ నిర్మిస్తాను, వర్క్ ఫ్రం హోంను కూడా తానే కనిపెట్టినట్లు చంద్రబాబు చెప్పే మాటలు వింటే మరింత ఆశ్చర్యం కలిగించింది. వైయస్ జగన్ హయాంలో రాయచోటి ప్రజలకు నీటి కష్టాలు తప్పించేందుకు శ్రీశైలం రిజర్వాయర్ లో నీరు తగ్గిపోయినా కూడా ప్రత్యామ్నాయంగా గండికోటలో నిల్వ చేసిన నీటిని వాడుకునేందుకు ప్రణాళిక సిద్ధం చేశాం. హెచ్ ఎన్ ఎస్ ఎస్ ద్వారా అనంతపురం జిల్లా దాటి నీళ్లు రావు కాబట్టి గండికోట నుంచి వెలిగల్లుకు అనుసంధానం చేసే పక్రియను అమలుచేసామన్నారు.కాలేటివాగును ఒక టీఎంసీకి అభివద్ధి చేసి, అక్కడి నుంచి వెలిగల్లుకు నీటిని పంపించేందుకు వీలుగా పనులకు శ్రీకారం చుట్టాం. వైయస్ఆర్ సీపీ ప్రభుత్వంలోనే డెబ్బై శాతం పనులు కూడా పూర్తి చేశాం. దాని మిగిలిన పనులను పూర్తి చేస్తామని చంద్రబాబు తన పర్యటనలో ఒక్క మాట కూడా చెప్పలేదు.రాయచోటి ప్రాంతానికి వచ్చిన సందర్భంగా ఒక్క విద్యాసంస్థను కూడా ప్రకటించలేదు. మహిళా జూనియర్ కాలేజీ, మహిళా డిగ్రీ కాలేజీ, రెండో ఇంజనీరింగ్ కాలేజీ, పాలిటెక్నిక్ కాలేజీ లను వైయస్ఆర్, వైయస్ జగన్ హయాంలో సాధించుకున్నాం.రాయచోటిలో పీజీ కేంద్రం, తద్వారా యూనివర్సిటీ ఏర్పాటు కొరకు 100 ఎకరాలు భూమిని కూడా సేకరించి సిద్ధంగా ఉంచామన్నారు. మదనపల్లెలో మెడికల్ కళాశాలను ప్రైవేటీకరించ వద్దని, యూనివర్సిటీకి నిధులు మంజూరు చేయాలని విద్యార్థులు ప్రశ్నిస్తే వారిని అరెస్టు చేసారన్నారు. కొత్త కలెక్టరేట్ భవనాలు, గండికోట నుంచి నీటని అందించే ప్రాజెక్ట్ వంటి వాటిపై చంద్రబాబు మాట్లాడతారని అందరూ అనుకున్నారు. కానీ ఎప్పటిలాగానే చంద్రబాబు తన నిజస్వరూపాన్ని చాటుకున్నారు.

ఈ ప్రాంత ప్రజలను మోసగించారు. మభ్యపెట్టే మాటలతో ప్రజలను వంచించారు. కర్నూలులో శాశ్వత హైకోర్ట్ కావాలంటే, దానికి బదులుగా బెంచ్ తో సరిపెట్టారు. కొప్పర్తి పారిశ్రామికవాడను ఆనాడు వైయస్ఆర్, ఆ తరువాత వైయస్ జగన్ ప్రత్యేక సెజ్ గా అభివద్ధి చేశారు. దీనిని మరింత ముందుకు తీసుకువెళ్ళేందుకు చంద్రబాబు చొరవ చూపాలి. చేసింది చెప్పాలే కానీ జరిగిందంతా తానే చేసినట్లు చెప్పుకోవడం సరికాదు.సీఎంగా వైయస్ జగన్ గ్రామీణ ప్రాంతాల్లో ఉంటూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు పనులు చేసుకోవాలనే ఆలోచనతో గ్రామ స్థాయిలో డిజిటల్ లైబ్రరీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. దానిని కొనసాగించకుండా చంద్రబాబు ఆ నిర్మాణాలను అర్థాంతరంగా నిలిపివేశారు. ఇప్పుడు మండల స్థాయిలో ఐటీ టవర్స్ నిర్మిస్తానని చెప్పడం చంద్రబాబు రెండు నాలుకల దోరణికి, ద్వంద వైఖరికి నిదర్శనం.సంపద సృష్టించడం గురించి ప్రజలకు చెప్పడం కాదు, వారు సంపద సృష్టించుకునేలా ప్రభుత్వం పని చేయాలి. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ప్రభుత్వం ఆదుకోవాలి. కరోనా సమయంలో ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వారిని ముఖ్యమంత్రిగా ఆదుకున్నది వైయస్ జగన్ . ఈ రోజు అన్ని అవకాశాలు ఉన్నా, కేంద్రంలో భాగస్వామిగా ఉండి కూడా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయడం లేదు. 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళలకు నెలకు రూ.1500 ఇస్తామన్నారు. ఈ ఎనిమిది నెలల్లో ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. కోటిన్నర మందికి పైగా అర్హులైన మహిళలు చంద్రబాబు ఇచ్చిన హామీని ఎప్పుడు నెరవేరుస్తారని ప్రశ్నిస్తున్నారు. యాభై ఏళ్ళు దాటిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పెన్షన్ ఇస్తామన్నారు. నిరుద్యోగ యువతకు నెలకు రూ.3 వేలు ఇస్తామన్నారు. ఈ ఏడాది రైతుభరోసా ఎందుకు ఇవ్వలేకపోతున్నారని ఆయన ప్రశ్నించారు.చంద్రబాబు ఏనాడూ తన హయాంలో సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇవ్వలేదు. ఉమ్మడి రాష్ట్రంలో 9 ఏళ్లు సీఎంగా ఉన్నా, ఆయన ఏ ప్రాజెక్టూ చేపట్టలేదు. హంద్రీనీవా, గాలేరు?నగరి ప్రాజెక్టులకు ఎన్టీఆర్ శంకుస్థాపన చేస్తే, తరువాత దానికి ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా ఆ ప్రాజెక్టులు వృథా అని మాట్లాడారు. హంద్రీనీవా నుంచి 40 టీఎంసీలు రావు. కేవలం 5 టీఎంసీల నీరే వస్తాయని ఏకంగా జీఓ ఇచ్చారు. అలాగే గండికోటను 20 టీఎంసీల నుంచి 3 టీఎంసీలకు కుదించి జీఓ ఇచ్చారు. డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి గారు సీఎం అయిన తరువాత జలయజ్ఞంలో హంద్రీనీవా ప్రాజెక్ట్ ను అయిదేళ్ళలో అడివిపల్లి వరకు 90 శాతం కాలువ పనులు పూర్తి చేశారు. 27 టీఎంసీల సామర్థ్యంతో కూడిన గండికోట ప్రాజెక్ట్, దానిలో పూర్తి స్థాయిలో నీటిని నిల్వ చేసిన ఘనత వైయస్ జగన్ గారిది. చంద్రబాబు పోతిరెడ్డిపాడుకు వ్యతిరేకంగా కృష్ణా బ్యారేజీ వద్ద టీడీపీ వారితో ధర్నాలు చేయించారు.ఆనాడు వైయస్ రాజశేఖరరెడ్డిగారి పుణ్యం వల్లే పోతిరెడ్డిపాడు నుంచి రాయలసీమకు నీరు అందుతోంది. ఏడు నెలలు ఇన్ ఫ్లో ఉన్న కష్ణానదిలో ఈ రోజు డెడ్ స్టోరేజీ స్థాయికి నీటిని తోడేశారు. రాయలసమీకు ఎలా నీరు ఇస్తారో చంద్రబాబు చెప్పాలి. గతంలో పట్టిసీమ నుంచి రాయలసీమకు నీరు ఇస్తానంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేసుకున్నారు. ఎలా ఇస్తారో చెప్పండి అంటే దానిపై మాట్లాడరు.ఇప్పుడు కొత్తగా బనకచర్ల అంటూ కొత్త పల్లవి అందుకున్నారు. బనకచర్ల క్రాస్ నుంచి సరైన అవగాహన చంద్రబాబుకు లేదు. దీనిని ఎలా పూర్తి చేస్తారో చంద్రబాబు చెప్పగలరా? రాష్ట్ర ప్రజలకు కీలకమైన పోలవరం ప్రాజెక్ట్ ఎత్తు కుదిస్తున్నా చంద్రబాబు మాట్లడటం లేదు. పోలవరం నుంచి కష్ణా బ్యారేజీకి, అక్కడి నుంచి ప్రకాశం జిల్లాకు, అక్కడి నుంచి వెలుగొండ ద్వారా బనకచర్ల క్రాస్ కు నీటిని తరలిస్తారో సరైన ప్రణాళిక ఉందా? అని శ్రీకాంత్ రెడ్డి ప్రశ్నించారు.గండికోట నుంచి మనకు కాలేటి వాగు ద్వారా వెలిగల్లు కు కలపడం ద్వారా గాలేరు నగరి నుంచి వచ్చేది సులభమవుతుందన్నారు. అనంతపురం జిల్లా నుంచి వచ్చే పరిస్థితి లేదు కాబట్టి అది చేస్తేనే ఉపయోగకరమన్నారు.వెలిగల్లు నుంచి లిఫ్ట్ కు, మిట్ట చెరువులకు, కాలేటి వాగు ద్వారా లక్కిరెడ్డిపల్లె, రామాపురం లకు ,దీర్ఘ ప్రణాళికలు చేసి ముందడుగు వేశామని కరోనా వల్ల పనులు ఆలశ్యమయ్యాయన్నారు. వైఎస్ఆర్ ముఖ్యమంత్రి అయిన తరువాతనే వెలిగల్లు, శ్రీనివాసపురం, జరికోన ప్రాజెక్ట్ లకు రూపకల్పన జరిగి పూర్తయ్యే అవకాశం కల్గిందన్నారు. వైఎస్ఆర్ పెట్టిన ఫీజు రీయంబర్స్ మెంట్ తోనే పేదలు ఇంజనీరింగ్,ఎం బిఎ,ఎం సి ఏ లు చదవగలిగారన్నారు.జగన్ హయాంలో 17 మెడికల్ కళాశాలలు కడితే..ప్రయివేట్ పరం చేయాలన్న ఉద్దేశ్యంతో ఎం సి ఐ ఇచ్చిన మెడికల్ సీట్లను మీరు వద్దన్నారన్నారు. కేంద్ర బడ్జెట్ లో ప్రతి సంవత్సరం 75 వేల మెడికల్ సీట్లు ఇస్తామని ప్రకటించారని, మీరు అప్పుడు మెడికల్ కాలేజీలను టెక్ అప్ చేసి ఉండి ఉంటే ఇప్పుడు మెడికల్ కళాశాలలకు మంచి జరిగివుండేది కదా అని శ్రీకాంత్ రెడ్డి అన్నారు.

## ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ ను బాధ్యతగా నిషేధించాలి

భీమవరం : మనుషులు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం తగదని, ప్లాస్టిక్ కు విపరీతంగా వినియోగించడం వల్ల క్యాన్సర్ వ్యాధి ప్రభలుతోందని, ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ ను బాధ్యతగా నిషేధించాలని భీమవరం ఒన్ టౌన్ సిఐ నాగరాజు అన్నారు. భీమవరం పురపాలక సంఘం, శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ఒన్ టౌన్ పోలీసు స్టేషన్లో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సిఐ నాగరాజు మాట్లాడుతూ సాధారణ వ్యాధులు కన్నా తెచ్చి పెట్టుకున్న వ్యాధులు ప్రాణాలు తీస్తాయని, ఇవన్నీ తెలిసి కూడా ప్లాస్టిక్ ను వినియోగించడం సరి కాదన్నారు. ఎస్సై కిరణ్ కుమార్ మాట్లాడుతూ మనం ఆరోగ్యంగా ఉంటే సమాజం కూడా ఆరోగ్య పథంలో ఉంటుందని, ప్లాస్టిక్ మహమ్మారిని తరిమికొట్టి ఆరోగ్య సమాజాన్ని చూడాలని అన్నారు. మండల విద్యాశాఖ అధికారులు వేంద్ర వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు ప్లాస్టిక్ అనర్థాలపై వివరించారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి ప్లాస్టిక్ రహిత సమాజ ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం ఒన్ టౌన్ పోలీసు స్టేషన్ కు స్టీల్ గ్లాసులు, ప్లేట్స్ అందించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు చెల్లబోయిన రంగారావు, ఆనంద్, జి సుబ్బయ్య పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. 8యర్రబాలెంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న మంత్రి నారా లోకేష్

## ఘనస్వాగతం పలికిన కూటమి నేతలు, స్థానికులు

అమరావతిః మంగళగిరి నియోజకవర్గం యర్రబాలెంలో శ్రీ ముత్యాలమ్మ తల్లి, శ్రీ పోతురాజు స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ముందుగా ఆలయానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్ కు కుటమి నేతలు, స్థానిక ప్రజానీకం ఘనస్వాగతం పలికారు. పండితుల మంత్రోచ్చారణల మధ్య ఆలయంలోకి ప్రవేశించారు. అనంతరం నిర్వహించిన శ్రీ ముత్యాలమ్మ తల్లి, శ్రీ పోతురాజు స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జై ముత్యాలమ్మ తల్లి, జై పోతురాజు స్వామి నామస్మరణలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. మంత్రి నారా లోకేష్ రాకను పురస్కరించుకుని వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయనకు ఆశీర్వచనాలు అందించారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అనంతరం మంత్రినారా లోకేష్ ముత్యాలమ్మ తల్లి, పోతురాజు స్వామి వార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం స్థానికులతో కలిసి ఫోటోలు దిగారు. నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు.

## కోతిరాంపూర్ అల్కాపూర్‌లో ఇంటి నెంబర్లతో నకిలీ దస్తావేజులు సృష్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోండి

కరీంనగర్ : కరీంనగర్ పట్టణం కోతిరాంపూర్ లోని అల్కాపురి కాలనీలో హౌస్ నంబర్లతో నకిలీ దస్తావేజులు సృష్టిస్తూ అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని, . లోగడ ఇక్కడి ప్రాంతంలో నకిలీ దస్తావేజుల మూలంగా నష్టపోయిన ప్రజలు, కొనుగోలుదారులు ఎంతోమంది నేడు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని , ప్రజలు నష్టపోకుండా అధికారులు ఇప్పటికైనా చర్యలు చేపట్టాలని సోమవారం రోజున 9వ డివిజన్ బిజెపి కంటెస్టెంట్ కార్పొరేటర్ మాసం గణేష్ జిల్లా కలెక్టర్ , మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. ప్రధానంగా అల్కాపూర్ లో తప్పుడు ఇంటి నెంబర్ను ఆధారంగా చేసుకుని స్థానిక తాజా మాజీ ప్రజాప్రతినిది అధికారాన్ని అడ్డం పెట్టుకుని నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి భూములు అమ్మకాలు చేపడుతున్న విషయాన్ని లోబడనే జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. అయినా కూడా ప్రస్తుతం ఇక్కడి అల్కాపురి ప్రాంతంలో ఇంటి నెంబర్ 8 -6- 359 /ఎ /2/ ఎ/ఎ/1 రేకుల కప్పు గలదానిపై రిజిస్టర్డ్ దస్తావేజును సృష్టించి విక్రయాలు చేపట్టారని,. అసలు ఇంటి నంబర్ పై అనుమానం ,సందేహాలు ఉన్నాయని, ఆ ఇంటి పక్కనే ఉన్న ఇంటి నెంబర్ 8 -3-359 /ఎ /2 /ఎ గల సిరిస్ తో ఉందని, ఇంటి పక్కనే ఒక సిరీస్ లేకుండా నంబర్లు ఎలా కేటాయించారో తెలియని పరిస్థితి ఉన్నందున ఈ ఇంటి నంబర్ పై , రిజిస్టర్ దస్తావేజు పై విచారణ జరపాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఏదో ఇంటి నెంబర్ను సృష్టించి అల్కాపురిలో ఇలాంటి విక్రయాలు జరుపుతు తప్పుడు దస్తావేజులు సృష్టిస్తున్నారని, అందుకే ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి ప్రజలు కొనుగోలుదారు నష్టపోకుండా తగిన నివారణ చర్యలు చేపట్టగలరని మాసం గణేష్ విజ్ఞప్తి చేశారు.

## పేద విద్యార్థికి వాకర్స్ అసోసియేషన్ చేయూత

హుజురాబాద్ : హుజురాబాద్ పట్టణం గాంధీనగర్ కు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన తండ్రీ లేని కుమారి భానోతు వేద రాజర్షి తల్లి శ్రీదేవి, కుమార్తె వేద రాజర్షి అమ్మాయి కష్టపడి చదివి ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నందు ఫ్రీ సీటు సంపాదించడం అభినందనీయం, కాని.. కనీసం ప్రభుత్వానికి కట్టే ఫీజూ, బుక్స్ కొనే తాహాతు కూడ లేని కారణంగా వచ్చిన సీటు చేజారిపోయే అవకాశం ఉందని ఆ విద్యార్థి బాధపడుతున్న తరుణంలో స్థానిక 29వ వార్డు మాజీ కౌన్సిలర్ ముక్క రమేష్ ఈ సమస్యను మానవతామూర్తులు అయిన హుజురాబాద్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు తెలపడంతో వారు హక్కున చేర్చుకుని మొత్తం ఫీజూ బుక్స్ కొరకు 25 వేలు అవసరం ఉంది కనుక వాకర్ సభ్యుల దృష్టి తీసుకువెళ్లారు. దీంతో సహృదయులు మానవతావాది మంచి మనసు గల వ్యక్తి అయిన వర్దినేని రవీందర్ రావు క్రషర్ యజమాని పెద్ద మనసు చేసుకొని, ఈ రోజు వాకింగ్ హైస్కూల్ మైదానంలో అప్పటికప్పుడు స్పందించి 8 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం వల్ల పలువురు ఆయనను అభినందించారు. అలాగే వాకర్ అధ్యక్షుడు గోవర్ధన్, కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి ఎం.డి. మతిన్ 2వేలు వేద రాజర్షికీ అందించారు. అలాగే ఐజెల్ అశోక్ 2000 రూపాయలు, డాక్టర్ నాగలింగం ?1500, పలువురు వాకర్స్ సభ్యులు మరో 20 మంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆమె చదువుకు అవసరమైన 25 వేల రూపాయలను సమకూర్చి అందజేయడం అభినందనీయమని పలువురు కొనియాడారు. దయామయులు ఎవరైన దాతలు వుంటే పెద్దమనసు చేసుకొని ఆర్థిక సహాయం చేయాలని వాకర్ వెల్ఫేర్ అసోసియేషన్ బృందం విజ్ఞప్తి చేశారు.


# వాడు..మహా కేటుగాడు

### 333 కోట్ల ఆస్తులు.. 80 కేసులు, 100 మంది గాళ్ ఫ్రెండ్స్

హైదరాబాద్ : సైబరాబాద్ పోలీసులు ఓ దొంగను అరెస్ట్ చేశారు. ఓ మామూలు దొంగని అరెస్ట్ చేస్తే ఇంత హడావుడి అవసరం లేదు. కానీ.. వాడో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్. తనను పట్టుకునేందుకు వచ్చిన పోలీసుల మీదే కాల్పులు జరిపాడంటే.. వాడెంత నొటోరియస్ క్రిమినలో అర్థం చేసుకోవచ్చు. గచ్చిబౌలి ప్రిజమ్ పబ్ దగ్గర అరెస్ట్ చేసిన మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ ప్రభాకర్.. ఇప్పుడు పోలీసుల అదుపులో ఉన్నాడు. అతనిపై.. 80 కేసులున్నాయి. వాటిలో.. గ్రేటర్ పరిధిలోని 3 కమిషనరేట్లలో 16 కేసులున్నాయి. అన్నింటిలోనూ.. మోస్ట్ వాంటెడ్‌గా ఉన్నాడు. కరుడుగట్టిన నేరస్థుడు బత్తుల ప్రభాకర్ కేసులో సంచల విషయాలు బయటకొస్తున్నాయి. 333 కోట్ల రూపాయల కూడబెట్టడమే లక్ష్యంగా పెట్టుకున్నాడు నిందితుడు ప్రభాకర్ . 100 మంది గర్ల్ ఫ్రెండ్స్‌తో ఎంజాయ్ చేయడమే మరో టార్గెట్‌గా ప్రభాకర్ పెట్టుకున్నట్లు గుర్తించారు పోలీసులు. రిచ్ లైఫ్ స్టైల్ కోసమే భారీ దొంగతనాలు చేస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. 17 ఏళ్ల వయసు నుంచే దొంగతనాలు ప్రారంభించిన ప్రభాకర్.. త్వరలో రెండు భారీ దోపిడీలకు ప్రణాళిక వేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రభాకర్ నుంచి 3 పిస్టళ్లు, 451 తూటాలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మధ్యకాలంలో అతడు ఇంజనీరింగ్ కాలేజీల్లో మాత్రమే చోరీలు చేస్తున్నట్లు చెప్పారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో వాంటెడ్ నేరస్తుడిగా ఉన్న బత్తుల ప్రభాకర్‌ను.. గచ్చిబౌలిలోని ప్రిజం పబ్ వద్ద పోలీసుల అతికష్టం మీద అదుపులోకి తీసుకున్నారు. నేరస్థుడు బత్తుల ప్రభాకర్‌కు బిహార్‌లో సైతం లింకులున్నట్లు తెలుస్తోంది. పిస్టోల్ కోసం.. బిహార్‌కు చెందిన అన్షు అనే వ్యక్తి ద్వారా కొనుగోలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. వైజాగ్ సెంట్రల్ జైలులో ఉన్నప్పుడు ఓ ఖైదీ బత్తుల ప్రభాకర్‌ను అవమానించటంతో.. అతడిని చంపేందుకు పిస్టల్స్‌ను కొన్నట్లు పోలీసులు తెలిపారు. త్వరలో రెండు పెద్ద దోపిడీలు చేసే ప్లాన్‌లో ఉన్నాడని చెప్పారు. బత్తుల ప్రభాకర్ నేత చరిత్ర కూడా పెద్దదిగా ఉన్నట్లు తెలుస్తోంది. ఏపీలోని పశ్చిమగోదావరి, వైజాగ్ ప్రాంతాలలో 2013 నుంచి ప్రభాకర్ చోరీలు చేస్తుండేవాడు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడులో 23 కేసుల్లో వాంటెడ్‌గా ఉన్నాడు. 21 చోరీల్లో రూ.2.5 కోట్లు కొల్లగొట్టాడు. జైలు నుంచి వచ్చిన తరువాత ఇంజనీరింగ్ కాలేజీల్లో మాత్రమే చోరీ చేస్తున్నాడు. గత డిసెంబర్‌లో మొయినాబాద్ పీఎస్ పరిధిలోని కేజీ ఇంజనీరింగ్ కాలేజీలో 8 లక్షలు చోరీ చేశాడని తేలింది. జనవరిలో వీజేఐటీలో 16 లక్షలు దోచుకున్నాడు అని పోలీసులు తెలిపారు. కాగా బత్తుల ప్రభాకర్ గచ్చిబౌలి ప్రిజమ్ పబ్‌లో ఉన్నాడని తెలుసుకున్న పోలీసులు.. అతన్ని పట్టుకునేందుకు అక్కడికి వెళ్లారు.

# పైన పటారం... లోన లొటారం

హైదరాబాద్ : బీఆర్ఎస్.. తెలంగాణలో పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీని ప్రతిపక్షానికి పరిమితం చేశారు. అధికారం అనుభవించినంతకాలం కలిసి ఉన్న నేతలు ఇప్పుడు ఎవరికి వారు అన్నట్లు వ్యవహరిస్తున్నారు. కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారు. బావా, బావ మరుదులు అయిన హరీశ్‌రావు, కేటీఆర్ మధ్య కోల్డ్ వార్ జరుగుతోంది. కవిత తనదారి తాను చూసుకుంటోంది. తెలంగాణ ఉద్యమ పార్టీగా బీఆర్ఎస్‌కు రాష్ట్రంలో ఇప్పటికీ మంచి గుర్తింపు ఉంది. ఆ పార్టీ కూడా ఆ సెంటిమెంటునే అడ్డం పెట్టుకుని రాజకీయం చేస్తున్నాయి. కష్టం వచ్చిన ప్రతీసారి ఆ పార్టీ నేతలకు జై తెలంగాణ నినాదం గుర్తొస్తుంది. ఇక ఎంత సెంటుమెంటు రాజకీయాలు చేసినా 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీకి పరాభవం తప్పలేదు. ఓటమికి అనేక కారాణాలు ఉన్నాయి. అధికారంలో ఉన్నన్ని రోజులు అందరూ కేసీఆర్ మాటకు కట్టుబడి పనిచేశారు. కాదు చేసినట్లు నటించారు. అధికారం పోగానే ఎవరి దారి వారు చూసుకుంటున్నారు. ఇప్పుడు పార్టీలో కీలక స్థానాల్లో ఉన్న కేటీఆర్, హరీశ్ రావు మధ్య కూడా పొసగడం లేదని తెలుస్తోంది. ఓటమి తర్వాత కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారు. ఇక కవిత తన సొంత జిల్లా నిజామాబాద్ రాజకీయాలపై దృష్టి పెడుతున్నారు. ఈ తరుణంలో కేటీఆర్, హరీశ్‌రావు ఎవరికి వారు అన్నట్లుగా కార్యక్రమాలు నిర్వహించడం పార్టీ కేడర్‌లో అయోమయం నెలకొంది. కేడర్ మద్దతు కోసం



ఒకరిని మించి ఒకరు రాజకీయం చేస్తున్నారు. ఇప్పటికే పలు సందర్భాల్లో పోటీపోటీ కార్యక్రమాలు నిర్వహించి పార్టీలో కొత్త చర్చకు దారితీశారు అధికారం కోల్పయి డీలా పడిన కారు పార్టీకి మరమ్మతులు చేయాల్సిన గులాబీ అధినేత కేసీఆర్.. పట్టించుకోవడం మానేశారు. ప్రతిపక్ష నేతగా ప్రజా సమస్యలపై పోరాడాల్సిన ఆయన.. ఓడించిన ప్రజలతో మాకేం పని అన్నట్లు దూరంగా ఉంటున్నారు. అడపా దడపా ఫాంహౌస్‌కు తనను కలిసేందుకు వచ్చేవారితో మీటింగ్‌లు పెడుతూ టైంపాస్ చేస్తున్నారు. ఇక అసెంబ్లీలో బీఆర్ఎస్ బరువు, బాధ్యతలు మోస్తున్న కేటీఆర్, హరీశ్‌రావు ఇప్పుడు పోటా పోటీగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పార్టీ క్యాడర్‌ను తమవైపు తిప్పుకోవడానికి పోటీ పడుతున్నారు. దీంతో ఎటు వెళ్లాలో తెలియక కార్యకర్తలు సతమతమవుతున్నారు. పదవీకాలం ముగిసిన మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లను ఇటీవల గులాబీ నేతలు సత్కరించారు. ఈ కార్యక్రమానికి కేటీఆర్, హరీశ్‌రావు ఇద్దరూ హాజరవుతారని అంతా భావించారు. తీరా చూస్తే కేటీఆర్ ఒక్కరే వచ్చారు. తాజాగా అంబేద్కర్ విగ్రహాలను వేర్వేరుగా ఇద్దరూ ఒకేరోజు ఆవిష్కరించడం చర్చనీయాంశమైంది. సిద్దిపేట జిల్లా రంగదాంపల్లిలో అంబేద్కర్ విగ్రహాన్ని హరీశ్‌రావు ఆవిష్కరించారు. ఒకేరోజు ఇద్దరు వేర్వేరుగా ఆవిష్కరించడం తెలంగాణలో వైరల్‌గా మారింది. బీఆర్ఎస్‌లో అనైక్యత ఇప్పుడు కోల్డ్ వార్‌ను బయట పెడుతున్నాయి. గులాబీలో కీలక నేతలు అయిన కేటీఆర్, హరీశ్‌రావు మధ్య ఎప్పటి నుంచో కోల్డ్‌వార్ జరుగుతోంది. కానీ, పైకి ఐక్యతారాగం జపిస్తున్నాన్న వాదనలు ఉన్నాయి. అధికారంలో ఉన్నప్పుడు కలిసి ఉండకుంటే బాగుండదు అన్నట్లుగా ఉన్నారు. కానీ ఇప్పుడు ఎవరిదారి వారు చూసుకుంటున్నట్లు వారు నిర్వహిస్తున్న కార్యక్రమాలు చూస్తే అర్థమవుతోంది. ఇద్దరి నేతల తీరుతలో కేడర్‌లో అయోమయం నెలకొంది.

## ఏప్రిల్ ఫస్ట్ నుంచి భారీగా పెరగనున్న భూములు

హైదరాబాద్ : తెలంగాణలో భూములు కొనాలనుకునేవారికి బిగ్ షాక్ తగలనుంది. మరికొన్ని రోజుల్లో భూముల విలువలు మరింత పెరగనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు తాజాగా పలు నివేదికల ఆధారంగా మార్కెట్ విలువల్లో భారీ వ్యత్యాసాలున్నట్లు గుర్తించిన సర్కార్.. పలు సవరణ ప్రతిపాదనలు రెడీ చేస్తున్నట్లు తెలుస్తోంది. బహిరంగ మార్కెట్, రిజిస్ట్రేషన్ శాఖ పుస్తక విలువలకు చాలా తేడా ఉండటంతో భూములు, ఆస్తుల విలువలను హేతుబద్ధీకరించాలని నిర్ణయించినట్లు సమాచారం. భూముల విలువను 100 నుంచి 400 శాతం వరకు పెంచేందుకు ఇప్పటికే రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు సన్నాహాలు మొదలుపెట్టినట్లు తెలుస్తోంది. ఇక ఏప్రిల్ 1 నుంచి కొత్త మార్కెట్ విలువలను అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తుందట. ప్రతి సంవత్సరం శాస్త్రీయ పద్ధతిలో భూముల విలువ పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారట. దీతో రాష్ట్రంలో 6ఏళ్ల తర్వాత భూముల విలువలు పెంచడానికి రంగం సిద్ధంచేయగా.. ఆయా ప్రాంతాలను బట్టి 15-30 శాతం ఫ్లాట్లు, స్థలాల విలువను 4 రెట్లు పెంచే అవకాశం ఉంది. అయితే భూముల వాల్యూ అమాంతం పెరిగితే రియల్ఎస్టేట్ రంగం నష్టపోయే అవకాశం కూడా ఉండటంతో శాస్త్రీయంగా పద్ధతిలో మదింపు చేసి, విలువ పెంచాలని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు ముఖ్యమంత్రి చెప్పారట. ప్రస్తుతం చదరపు అడుగు ఫ్లాట్ ధర రిజిస్ట్రేషన్ నగరాల్లో రూ.3200 ఉంది. అయితే దీనిని 60 శాతానికి మించకుండా రూ.5120 వరకు మాత్రమే పెంచాలని యోచిస్తోంది. హైదరాబాద్ లోని కొండాపూర్, గచ్చిబౌలిలో రిజిస్ట్రేషన్ శాఖ విలువ గజానికి రూ.26700గా ఉండగా.. కమర్షియల్ స్థలానికి రూ.44900 ఉంది. బుద్వేల్‌లో ఎకరా రూ.20 కోట్లు వరకు పలకగా.. మహేశ్వరంలో గజం రూ.2100 ఉంది. ఇక కమర్షియల్ స్థలం రూ.10,200 ఉంది. నార్సింగ్‌లో రూ.23800, రాయదుర్గంలో రూ.44900, బుద్వేల్‌లో రూ.10200, మణికొండలో రూ.23900గా కేటాయించారు. మహేశ్వరం లాంటి చోట్ల రూ.2100 ఉన్న విలువను 400 శాతం పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. వ్యవసాయ భూములు, స్థలాలకు ప్రస్తుత విలువను సవరించి 200 శాతం పెంచనున్నట్లు తెలుస్తోంది. కొన్ని ప్రాంతాల్లో గజం ధర రూ.1000 ఉంటే దాన్ని రూ.3 వేల వరకు పెంచాలనే ప్రతిపాదనలున్నట్లు సమాచారం. 2023-24 రిజిస్ట్రేషన్ శాఖకు 14,588 కోట్ల ఆదాయం వచ్చింది. ఇక ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.15 వేల కోట్ల రాబడి వస్తుందని భావిస్తున్నారు. ఫ్లాట్ల నుంచి 35.1 శాతం అంటే రూ.5,115 కోట్లు సమకూరుతోంది. ప్లాట్ల నుంచి 22.8 అంటే రూ.3322 కోట్లు. ఇళ్ల రిజిస్ట్రేషన్ల ద్వారా 19.5 అంటే రూ.2838 కోట్లు. వ్యవసాయ భూములు 11.4 శాతం రూ.1668 కోట్లు, నాన్-రిజిస్టర్ 11.3 శాతం రూ.1645 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి సమకూరుతోంది.

## దురాజ్‌పల్లి ఆలయానికి దేవరపెట్టె తరలింపు

సూర్యాపేట: రాష్ట్రంలో రెండవ అతిపెద్ద జాతర అయిన సూర్యాపేట జిల్లాలోని శ్రీ లింగమంతులస్వామి (గొల్లగట్టు) దేవరపెట్టెను కేసారం నుండి ఆదివారం రాత్రి దురాజ్‌పల్లి ఆలయానికి తరలించారు. ఆదివారం సాయంత్రం కేసారం గ్రామంలో మెంతబోయిన, మున్న వంశస్థులు, బైకానులు దేవరపెట్టెలోని దేవతామూర్తులైన లింగమంతులస్వామి, గంగమ్మ, ఆకుమంచమ్మ, యలమంచమ్మ, చౌడమ్మల బొమ్మలను గుడ్డలతో తుడిచి పలుసు, కుంకుమతో బొట్టు పెట్టి బంతి పూలదండలతో అలంకరించారు. కుల పెద్దలు దూప, దీపారాధన చేసి కొబ్బరికాయలు కొట్టి పరమాన్నం నైవేద్యంగా పెట్టి, మొక్కి దేవరపెట్టెను ఓ లింగా?ఓ లింగా అంటూ కదిలించారు. ఆదివారం రాత్రి కేసారం గ్రామం నుండి ప్రారంభమైన దేవరపెట్టె తరలింపు అర్ధరాత్రి వరకు దురాజ్‌పల్లి లింగమంతుల స్వామి ఆలయానికి చేరుకుంది. దేవరపెట్టెను శనివారం మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు మండలం, చీకటాయపాలెం గ్రామం నుండి ఊరేగింపుగా కేసారానికి తీసుకొచ్చిన విషయం తెలిసిందే.

## సర్ సివి రామన్ స్కూల్లో సరస్వతి దేవి పూజలు, సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలు

భీమవరం : వసంత పంచమి పవిత్రమైన రోజున సంగీతం, కళలకు దేవత అయిన సరస్వతీ దేవిని ప్రత్యేకంగా పూజిస్తారని, ఈ పవిత్రమైన రోజే సరస్వతీ దేవి జన్మించినట్లు పురాణాల ద్వారా తెలుస్తుందని పురోహిత పండిత్ వేలూరి కిరణ్ శర్మ అన్నారు. వసంత పంచమి సందర్భంగా సర్ సివి రామన్ స్కూల్లో విద్యార్థులచే సరస్వతి పూజలు, సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాలను సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ సరస్వతీ దేవిని పూజించిన వారికి ఎంతో పుణ్యం లభిస్తుందని, పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం వల్ల వారు త్వరగా పురోగమిస్తారని, ఇంట్లో కూడా సానుకూల శక్తి ప్రవాహం పెరుగుతుందని, మనసు ఏకాగ్రతతో ఉంటుందని అన్నారు. ప్రిన్సిపాల్ పెండ్యాల సరిత మాట్లాడుతూ 14 మంది విద్యార్థులచే అక్షరాభ్యాసం చేయించామని, 110 మంది విద్యార్థులచే సరస్వతి పూజ నిర్వహించామని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే పార్వతి, వరలక్ష్మి, శైలజ, దేవి విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఆగని రైలు

సికింద్రాబాద్ : కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రైల్వేకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర బడ్జెట్ మొత్తం త్వరలో ఎన్నికలు జరగనున్న బీహార్ కేంద్రంగానే రూపొందించారు తప్పా.. మిగతా రాష్ట్రాల గురించి పట్టించుకున్న పాపాన పోలేదని అంటున్నారు. ముఖ్యంగా.. కోకాపేట కోచ్ ఫ్యాక్టరీ పై ఎలాంటి స్పందన లేకపోవడాన్ని రాష్ట్ర నాయకత్వం విమర్శిస్తోంది. రైల్వేస్టేషన్ ఆధునీకరణ, డబ్లింగ్ పనులకు కూడా బడ్జెట్లో పెద్దగా కేటాయింపులు జరపలేదని అంటున్నారు. బడ్జెట్లో రైల్వేలకు భారీ నిధుల ప్రకటన ఉంటుందని మొదటి నుంచి ఆశ పెట్టుకున్నారు. కానీ అనుకున్న అంచనాలకు దరిదాపుల్లోనూ కేటాయింపులు రాలేదు. రైల్వే శాఖకు మొత్తంగా రూ.2,65,200 కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టగా.. అందులో అత్యధికంగా భద్రత, ఎలక్ట్రిఫికేషన్ కి కేటాయించారు. రైల్వే బడ్జెట్ లో పెన్షన్ ఫండ్ కింద రూ.66 వేల కోట్లు కేటాయించినట్లు తెలిపిన కేంద్రం.. కొత్త లైన్లు వేయటానికి రూ. 3,235 కోట్లు వెచ్చించనుంది. రైల్వే సేఫ్టీ ఫండ్‌కు రూ.45,000 కోట్లు కేటాయిస్తూ నిర్మలా సీతారామన్ ప్రతిపాదనలు చేశారు. కాగా.. ఈ మొత్తం బడ్జెట్లో తెలంగాణకు మొండి చేయి చూపించారంటూ తెలంగాణ వాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మిగతా బడ్జెట్ తో పాటు రైల్వే బడ్జెట్ లో ను రాష్ట్రానికి నిరాశ మిగిల్చారని అంటున్నారు. రాష్ట్రంలో విపక్ష పార్టీ అధికారంలో ఉండటంతోనే ఈ వివక్ష చూపించారు అంటున్న రాష్ట్ర నాయకులు.. బీహార్ల అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అక్కడే భారీగా నిధులు కేటాయించిందని, తెలంగాణ ప్రభుత్వానికి మాత్రం మొండి చెయ్యి చూపిందని ఆగ్రహిస్తున్నారు. కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రానికి సంబంధించిన రైల్వే ప్రాజెక్టులకు భారీగా కేటాయింపులు చేస్తారని తెలంగాణ ప్రభుత్వం ఆశించింది. ఇందుకోసం ఇప్పటికే ప్రతిపాదనలో ఉన్న కొత్త రైల్వే మార్గాలు, రైళ్లు, అదనపు లైను నిర్మాణానికి ఏకంగా రూ.83 వేల కోట్ల అవసరమవుతాయని అంచనాలు వేసిన రాష్ట్ర అధికారులు.. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి అనేకమార్లు విన్నపాలు పంపించారు. తెలంగాణలోని ఇంకా తొమ్మిది జిల్లాలకు అసలు రైలు మార్గమే లేకపోవడంతో ఆయా జిల్లాలకు రైల్వే సౌకర్యం కల్పించాలని తెలంగాణ వాసులు ఎప్పటినుంచో కోరుతున్నారు. అయినా వీటిలో వేటిపై కేంద్రం కరుణ చూపించలేదు. తెలంగాణ ప్రభుత్వం రైల్వే ప్రాజెక్టులో



నిధులు దక్కుతాయని ఆశించిన వాటిలో వేటికీ నిధులు దక్కలేదు. హైదరాబాద్ నగరంలో మెట్రో రైల్ రెండో దశ విస్తరణను పెద్ద స్థాయిలో చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి కేంద్ర ప్రభుత్వం నుంచి సహాయం ఆశించగా నిరాశే ఎదురైంది. కొత్తగా నిర్మిస్తున్న రీజనల్ రింగ్ రోడ్డుకు అనుబంధంగా రీజనల్ రింగ్ రైల్వే లైన్ నిర్మిస్తామని కేంద్రంలో గతంలో తెలపగా.. దానికి రూ.12,500 కోట్లు కావాలని ప్రాథమిక అంచనా వేశారు. ఈ విషయమై కేంద్రం నోరు మెదపలేదు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి విజయవాడకు 220 కిలోమీటర్ల వేగంతో వెళ్లే సెమీ హై స్పీడ్ రైల్వే ప్రాజెక్టుకు గతేడాది రైల్వే బోర్డు ఆమోదం తెలిపింది. దీని సర్వే ఏడాదిగా జరుగుతుండగా.. ఈ ప్రాజెక్టుకు ఎటువంటి నిధులు కేటాయింపులు చేయకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. వీటితో పాటే కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ కానీ, రాష్ట్రంలో మూడు రైల్వే లైన్ నిర్మాణం గురించి కానీ కేంద్రం పెద్దగా పట్టించుకున్న దాఖలాలు కనిపించడం లేదు

# సమ్మర్ కు ముందే కరెంట్ కు డిమాండ్

హైదరాబాద్ : వేసవిలో సహజంగానే విద్యుత్ డిమాండ్ అధికంగా ఉంటుంది. ఈ డిమాండ్‌ను తీర్చేందుకు డిస్కంలు ముందస్తుగానే చర్యలు చేపడుతున్నాయి. ఈసారి వేసవి ప్రారంభం కాకముందే ఈ ప్రయత్నాలను విద్యుత్ రంగ సంస్థలు ప్రారంభించాయి. గత ఏడాది మార్చి నెలలో అత్యధికంగా 15 వేల మెగావాట్ల విద్యుత్ డిమాండ్ నమోదైంది. కానీ ఈ సంవత్సరం వేసవి రాకముందే జనవరి నెలలోనే 15,205 మెగావాట్ల డిమాండ్ నమోదయింది. ఇంకా ఎండలు పూర్తిగా ప్రారంభం కాకముందే ఇంత డిమాండ్ ఏర్పడితే, పీక్ సమ్మర్ సీజన్‌లో ఊహించని స్థాయిలో డిమాండ్ ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. ఈ డిమాండ్ పెరుగుదలకు కేవలం గృహ వినియోగమే కారణం కాదు. ఇందుకు అనేక కారణాలు ఉన్నాయి. ఈసారి తెలంగాణ రాష్ట్రంలో బాగా వర్షాలు పడి, రికార్డ్ స్థాయిలో పంట దిగుబడి సాధించడంతో వ్యవసాయ రంగంలో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగింది. అలాగే పారిశ్రామిక, గృహ వినియోగంలో కూడా భారీగా వృద్ధి కనిపిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా జనవరిలో 10 వేల మెగావాట్ల డిమాండ్ ఏర్పడగా, ఒక్క హైదరాబాద్ మహానగరంలోనే 5,000 మెగావాట్ల డిమాండ్ నమోదైంది. మొత్తంగా చూస్తే 15 వేలకు పైగా మెగావాట్ల డిమాండ్ ఏర్పడింది. ఈ ఏడాది పీక్ వేసవిలో కనీసం 17,000 నుంచి 18 వేల మెగావాట్ల డిమాండ్ ఏర్పడే అవకాశాలు ఉన్నాయని అంచనా. ఈ పరిస్థితులను గమనిస్తూ, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విద్యుత్ శాఖ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. వేసవి కాలంలో డిమాండ్‌కు తగిన నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడంపై తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు దృష్టి పెట్టాయి. విద్యుత్ సరఫరా సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్షలు నిర్వహిస్తున్నారు. పెరుగుతున్న డిమాండ్‌కు తగిన సరఫరా ఎలా ఉందనే అంశంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నిరంతరం మానిటరింగ్ చేస్తున్నారు. ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు సూచిస్తున్నారు. గత ఏడాది జనవరిలో పీక్ డిమాండ్ 13,810 మెగావాట్లు కాగా, ఈ ఏడాది జనవరి 31న రికార్డ్ స్థాయిలో 15,205 మెగావాట్ల డిమాండ్ నమోదైంది. ఇది గత ఏడాది పీక్ వేసవిలో ఉన్న డిమాండ్ కంటే కూడా ఎక్కువ. గత ఏడాది మార్చి 3న అత్యధికంగా 15,623 మెగావాట్ల డిమాండ్ ఏర్పడింది. ఈ ఏడాది డిమాండ్ ఎంత పెరిగినా, దానికి తగిన సరఫరా అందించేందుకు విద్యుత్ సంస్థలు సిద్ధంగా ఉన్నాయని సంబంధిత అధికారులు తెలిపారు. వేసవిలో విద్యుత్ డిమాండ్ ఒత్తిడిని తట్టుకోవడానికి ప్రతి జిల్లాకు సీనియర్ ఇంజనీర్లను నోడల్ అధికారులుగా నియమించారు.

విద్యుత్ కంట్రోల్ రూమ్ 1912ను బలోపేతం చేసి, ప్రజలకు అందుబాటులో ఉంచారు. పెరుగుతున్న డిమాండ్‌కు తగిన విద్యుత్ ఉత్పత్తి చేయడానికి ప్రభుత్వం కూడా సిద్ధంగా ఉంది. సింగరేణి నుంచి రోజుకు 17 లక్షల క్యూబిక్ మీటర్ల బొగ్గు సరఫరాను నిరంతరాయంగా కొనసాగించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అలాగే సోలార్ పవర్ సామర్థ్యాన్ని పెంచే ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో డిమాండ్‌కు తగిన విద్యుత్ సరఫరా చేయడానికి పవర్ బ్యాంకింగ్ విధానాన్ని అనుసరిస్తున్నారు. ఇతర రాష్ట్రాలలో డిమాండ్ ఎక్కువగా ఉన్నప్పుడు తెలంగాణ నుంచి విద్యుత్ సరఫరా చేసి, తెలంగాణలో డిమాండ్ ఎక్కువగా ఉన్నప్పుడు ఇతర రాష్ట్రాల నుంచి విద్యుత్ దిగుమతి చేసుకునే విధానాన్ని పవర్ బ్యాంకింగ్ అంటారు.

## నులి పురుగుల నివారణకు చర్యలు తీసుకోవాలి

### - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ

పెద్దపల్లి : నులి పురుగుల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నులి పురుగుల నివారణకు చేపట్టే మందుల పంపిణీ కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో అరుణ శ్రీ మాట్లాడుతూ ఈ నెల 10 న జాతీయ నులిపురుగుల నివారణ దినొత్సవం పురస్కరించుకొని జిల్లాలో 19 సంవత్సరాల వయస్సు లోపు ఉన్న పిల్లలందరికి తప్పనిసరిగా మాత్రలు అందించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. నులి పురుగులు చాలా ప్రమాదకరమని, వీటి వల్ల రక్త హీనతతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, వీటిని నివారిస్తే ఆరోగ్యంగా వుండవచ్చునని అన్నారు. జిల్లాలోని 706 అంగన్ వాడి కేంద్రాల్లోని పిల్లలకు, 695 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలోని పిల్లలు, 53 జూనియర్ కళాశాలలో యువకులు మొత్తం 2,27,251 మంది 1-19 సంవత్సరాల పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను పంపిణి చేయాలని అన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రం, ప్రైవేట్ పాఠశాల ప్రభుత్వ పాఠశాల జూనియర్ కళాశాల లకు నులి పురుగుల మాత్రలు ఏ పి. హెచ్.సి నుంచి వెళ్ళాలో మ్యాప్ చేసి పెట్టుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. వైద్య అధికారులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్ వాడి టీచర్లకు , ఆశ కార్యకర్తలు, ప్రైవేటు ప్రభుత్వ పాఠశాల టీచర్లకు అవసరమైన శిక్షణ, అవగాహన కల్పించాలని కోరారు. జిల్లాలో అవసరమైన మేర నులిపురుగుల నివారణ మాత్రలను అందుబాటులో ఉంచుకున్నామని అధికారులు అదనపు కలెక్టర్ కు వివరించారు. 495 మంది ఆశావర్కర్లు, అంగన్ వాడి టీచర్లు, వైద్య సిబ్బంది నులి పురుగుల నివారణ కార్యక్రమంలో పాల్గొంటున్నారని అధికారులు తెలిపారు. 10 న మాత్రలు అందించని విద్యార్థులకు తప్పనిసరిగా 17 నాడు అందించాలని, జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలు, కళాశాలలకు ముందస్తు సమాచారం అందించి పూర్తి స్థాయిలో విద్యార్థులు ఆ రోజు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.

# కిషన్ రెడ్డిపై కేసు పెట్టాలి

హైదరాబాద్ : సంధ్య థియేటర్ తొక్కిసలాట సందర్భంగా రేవతి మృతి కారణమయ్యాడని హీరో అల్లు అర్జున్ మీద కేసు పెట్టారు. ఎలాంటి అనుమతులు తీసుకోకుండా మరి ట్యాంక్ బండ్ వద్ద ఇద్దరి మరణానికి కారణమైన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మీద సిటీ కమిషనర్ సీవీ ఆనంద్ ఎందుకు కేసు పెట్టలేదని కాంగ్రెస్ బహిష్కృత నేత బక్క జడ్సన్ ప్రశ్నించారు. అతని మీద కేసు పెట్టడానికి సీవీ ఆనంద్ ఎందుకు భయపడుతున్నాడని జడ్సన్ నిలదీశారు. 83 కేసులున్న క్రిమినల్ రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని పాలిస్తున్నాడు.. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ మా తెలంగాణ ప్రజలను మోసం చేశారని తెలంగాణాలో ప్రభుత్వాన్ని రద్దు చేయాలని రాష్ట్రపతిని కలిసి ఫిర్యాదు చేశాని ఆయన అన్నారు. యూత్ డిక్లరేషన్ అని యువతను మోసం చేసి, 49 మంది విద్యార్థుల చావుకు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, రేవంత్ రెడ్డి కారణం అయ్యారని బక్క జడ్సన్ తీవ్ర స్థాయిలో విమర్శించారు.

## అబాకస్ లో ప్రతిభ చాటిన అజీమ్ బ్రిలియంట్ పాఠశాల విద్యార్థులు

చాగలమర్రి : విశ్వం ఎడ్యుటెక్ వారి ఆధ్వర్యంలో కడప జోనల్ స్థాయిలో హజరత్ ఆయేషా గర్ల్స్ స్కూల్ లో నిర్వహించిన అబాకస్ ప్రతిభా పోటీలలో చాగలమర్రి అజీమ్ బ్రిలియంట్ ఉన్నత పాఠశాల నుండి పాల్గొన్న విద్యార్థుల్లో 3 వ తరగతికి చెందిన అర్షద్ కు జూనియర్ లెవెల్-1 కేటగిరీలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకుని జోనల్ స్థాయిలో గుర్తింపు పొందారు. పాఠశాల కరస్పాండెంట్ అన్సర్ భాష విద్యార్థులను, అబాకస్ చెప్పిన అరుణ జ్యోతి మేడమ్ ను అభినందించారు. అదే విధంగా ఈ ప్రతిభా పోటీలో పాల్గొనటానికి ప్రోత్సహించిన ప్రధానోపాధ్యాయుడు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ప్రశంసించడం జరిగింది.

## సినిమాకి వెళ్లడానికి డబ్బులు ఇవ్వలేదని మైనర్ బాలుడు ఆత్మహత్య

నాగర్ కర్నూలు : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఈదమ్మ గుడి కాలనీకి చెందిన మైనర్ బాలుడు కార్తీక్ తండ్రి గణేష్ దినసరి కూలీగా జీవనం కొనసాగిస్తుంటాడు తల్లి సూపర్ మార్కెట్లో పనిచేస్తూ ఉంటుంది అయితే తల్లిదండ్రులు గుడికి వెళుతున్న క్రమంలో కొడుకు కార్తీక్ సినిమాకి వెళ్లడానికి డబ్బులు అడగగా తండ్రి లేవని చెప్పి గుడికి వెళ్ళిపోయారు, డబ్బులు ఇవ్వలేదని మనస్తాపంతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.

# రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి

తిరుపతి : వివాహ వేడుకకు హాజరై తిరిగి స్వగ్రామానికి వస్తుండగా, ఒక ప్రైవేటు ట్రావెల్స్ బస్సును లారీ ఢీకొన్న ప్రమాదంలో నలుగురు మృతి చెందగా, 14 మంది గాయపడ్డారు. ఈ దుర్ఘటన చిత్తూరు జిల్లా నగరి పట్టణ సమీపంలో రాత్రి చోటుచేసుకుంది. తిరుపతి జిల్లా వడమాలపేట మండలం సీతారామపురం గ్రామానికి చెందిన వారు, తమిళనాడు రాష్ట్రం తిరుత్తణిలో జరిగిన వివాహానికి ప్రైవేటు ట్రావెల్స్ బస్సులో వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. నగరి సమీపంలో బస్సు డ్రైవర్ ఒక వాహనాన్ని ఓవర్ టేక్ చేయడానికి ప్రయత్నించాడు. అదే సమయంలో పుత్తూరు నుంచి ఎదురుగా వేగంగా వస్తున్న లారీ బస్సును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సీతారామపురం గ్రామానికి చెందిన పార్థసారథి నాయుడు , రాజేంద్ర నాయుడు , తిరుపతికి చెందిన ధనుశ్ , తిరుత్తణికి చెందిన కుమార్ మృతి చెందారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం నగరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ రోడ్డు ప్రమాదం కారణంగా తిరుపతి - చెన్నై జాతీయ రహదారిపై ట్రాఫిక్ స్తంభించింది. పోలీసులు ప్రమాదానికి గురైన వాహనాలను రోడ్డు పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

# సరస్వతి హోమం కార్యక్రమం నిర్వహణ

చాగలమర్రి: చాగలమర్రి గ్రామంలో శ్రీ భారతి విద్యమందిరం పాఠశాలలో విద్యార్థులకు వసంత పంచమి సంధర్భంగా సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. పూజారి ప్రతాప్ శర్మ ఆధ్వర్యములో హోమ యాగాలు నిర్వహించారు. సరస్వతి హోమం కార్యక్రమంలో సురేంద్రనాథ్ రెడ్డి ధర్మపత్ని మౌనిక కుమార్తె పర్ణిక రెడ్డి , శివా రెడ్డి ధర్మపత్ని ధరణిదేవి కుమారుడు గగన్ రెడ్డి పాల్గొన్నారు. శ్రీ భారతి విద్యామందిరం పాఠశాలకు వచ్చిన విద్యార్థులను మండల విద్యాధికారి అనురాధ ఉపాధ్యాయులతో కలిసి ఆహ్వానించి సరస్వతీదేవికి ప్రత్యేక పూజలు చేశారు. చిన్నారులకు అక్షర శ్రీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ ఉపాధ్యాయులు పాల్గొని చిన్నారుల చేత అక్షరాలను దిద్దించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి అనురాధ మాట్లాడుతూ పిల్లలు తల్లిదండ్రులు నర్సరీ నుంచి విద్యాబుద్ధులు, పిల్లల నడవడిక నేర్పే పాఠశాల శ్రీ భారతి విద్యామందిరం పాఠశాల అని తెలిపారు.సహారా సోషల్ సర్వీస్ టీమ్ ఆధ్వర్యములో చిన్నారులకు ఉచితంగా పలకలు అందించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి అనురాధ, పాఠశాల అధ్యక్షుడు మదల్లపల్లె సత్యనారాయణ,ఉపాధ్యక్షుడు మేడ ప్రభాకర్ , కార్యదర్శి ఆర్. సి.సుబ్బారావు గుప్త, జాయింట్ సెక్రటరీ సుంకు రాజేష్ , ఆచార్యులు ప్రసాద్ రావు, కాంతారావు, మాతాజీలు, విద్యార్థి తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీకి అంబులెన్సులు ఇచ్చిన సోనూ సూద్

అమరావతి : ఆరోగ్యం-సామాజిక సంక్షేమం విషయంలో సేవలు అందించే 'సూద్ చారిటీ ఫౌండేషన్' రాష్ట్రంలో ప్రజారోగ్య సంరక్షణ కోసం నాలుగు అంబులెన్స్‌లను రాష్ట్ర ప్రభుత్వానికి అందించింది. నటుడు, 'సూద్ ఛారిటీ ఫౌండేషన్' వ్యవస్థాపకుడు సోనూ సూద్ మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మర్యాద పూర్వకంగా కలిశారు. అత్యవసర సమయాల్లో రోగులను ఆస్పత్రికి తరలించేందుకు, సుదూర ప్రాంతాల్లో క్లిష్టమైన వైద్య సేవలు అందించేందుకు వీలుగా అంబులెన్సులు ఇచ్చిన సోనూసూద్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. రాష్ట్రంలో మారుమూల ప్రాంతాలకు సైతం అత్యవసర వైద్య చికిత్సలు, అత్యాధునిక సౌకర్యాలతో వైద్యం అందేలా ఆరోగ్య సంరక్షణలో మౌలిక సదుపాయాలను కల్పించడానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ ఆశయంలో 'సూద్ ఛారిటీ ఫౌండేషన్' భాగస్వామి కావడంపై ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్నవారికి అంబులెన్సుల ద్వారా భరోసా లభిస్తుందని సోనూసూద్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# గోవిందునికి అరుదైన విరాళం

తిరుమల :ఏడుకొండల్లో కొలువైన వెంకన్నకు ప్రపంచవ్యాప్తంగా భక్తులు ఉన్నారు. వారు టీటీడీకి చెందిన వివిధ ట్రస్టులు, పథకాలకు విరాళాలు ఇస్తారు. అలాగే పేదల కోసం టీటీడీ నిర్వహించే దాతృత్వ కార్యకలాపాలల్లోనూ భాగస్వాములుగా ఉంటారు. అయితే శ్రీవారికి అందిన విరాళం చాలా అరుదైనదిగా నిలిచిపోయింది. భారత్ సహా పలు దేశాల్లో విపత్తు అధికారిగా సేవలు అందించిన ఓ మహిళ, తన జీవితంలో ఆదా చేసిన ప్రతి పైసాను వెంకన్నకు కానుకగా సమర్పించారు. టీటీడీ విద్యా సంస్థల్లో చదువుతున్న అనాథ, పేద పిల్లల సంక్షేమం కోసం ఈ విరాళాన్ని వినియోగించనున్నారు. రేణిగుంటకు చెందిన సి.మోహన భారతదేశంతో పాటు కాసావో, అల్బేనియా, యెమెన్, సౌదీ అరేబియాలలో అభివృద్ధి - విపత్తు నిర్వహణ రంగాలలో వివిధ హోదాల్లో పనిచేశారు. ఉద్యోగరీత్యా ఆమె ఎక్కడ పనిచేస్తున్నా, గోవిందుని నామస్మరణను మాత్రం మర్చిపోలేదు. అంతేకాదు, తన వృత్తిజీవితంలో ఆదా చేసిన ప్రతి రూపాయిని శ్రీవారికి కానుకగా ఇవ్వాలని నిర్ణయించారు. ఆ విధంగా ఆదా చేసిన రూ.50 లక్షలను టీటీడీకి చెందిన శ్రీ వెంకటేశ్వర సర్వ శ్రేయాస్(ఎస్వీ బాలమందిర్) ట్రస్ట్‌కు ఇచ్చారు. ఆ మొత్తాన్ని డీడీ రూపంలో తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో సిహెచ్.వెంకయ్య చౌదరికి అప్పగించారు. ఆమె దాతృత్వాన్ని వెంకయ్య చౌదరి కొనియాడారు. మూడున్నర దశాబ్దాలకుపైగా తన వృత్తి జీవితంలో సంపాదించిన ధనాన్ని, గోవిందుడి కృపతో అనాథలు, పేదలకు ఉపయోగపడాలనే ఆమె నిర్ణయం ప్రశంసనీయమని అన్నారు. సునామీ విధ్వంసం సమయంలో శ్రీమతి మోహన ధైర్యసాహసాలతో తన సేవలు అందించారు. 1982-94 మధ్య పలు దేశాలలో అనేక భూకంపాలు, తుఫానులు కలిగించిన కష్టాల్లో కూడా ఐక్యరాజ్యసమితి, అమెరికా, బ్రిటిష్ ఛారిటీలతో కలిసి పనిచేసి ప్రజలకు తన వంతు సాయం అందించారు.

# కోట్లు కురిపించిన రిజిస్ట్రేషన్లు

విశాఖపట్టణం : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి రికార్డు స్థాయిలో ఆదాయం వచ్చింది. ఆస్తుల క్రయ, విక్రయ రిజిస్ట్రేషన్ల ద్వారా.. ఒకరోజే రూ.139 కోట్ల ఆదాయం వచ్చింది. గురువారం కూడా రూ.107 కోట్ల వరకు ఆదాయం వచ్చిందని అధికారులు చెబుతున్నారు. ఈ రెండు రోజుల్లోనే రిజిస్ట్రేషన్ల ద్వారా రూ.246 కోట్లు ప్రభుత్వ ఖజానాలో జమ అయ్యాయి. భూముల కొత్త రిజిస్ట్రేషన్ విలువలు అమల్లోకి వచ్చాయి. సవరించిన విలువలతో రిజిస్ట్రేషన్ ఛార్జీల భారం పెరిగింది. దీంతో ఛార్జీల భారం పడకుండా.. జనవరి 30, 31వ తేదీల్లో ఎక్కువ మంది రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారు. ఆస్తుల క్రయ, విక్రయదారులతో సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు రద్దీగా కనిపించాయి. గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల్లోనే ఎక్కువగా రిజిస్ట్రేషన్లు జరిగాయి.

జనవరి 31న ఎక్కువ ఆదాయం వచ్చిన టాప్10 జిల్లాల వివరాలు ఇలాఉన్నాయి.

1. విశాఖపట్నం- రూ.16.94 కోట్లు
2. గుంటూరు- రూ.16.92 కోట్లు
3. ఎన్టీఆర్ జిల్లా- రూ.12.07 కోట్లు
4. తూర్పుగోదావరి- రూ.11.35 కోట్లు
5. తిరుపతి- రూ.8.94 కోట్లు
6. కృష్ణా జిల్లా- రూ.6.69 కోట్లు
7. కాకినాడ- 6.14 కోట్లు
8. పశ్చిమ గోదావరి- రూ.5.78 కోట్లు
9. నెల్లూరు- రూ.5.69 కోట్లు
10. అనంతపురం- రూ.5.19 కోట్లు

20 శాతం వరకు..

ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ భూముల రిజిస్ట్రేషన్ విలువ పెంపుపై చర్చ జరుగుతుంది. జనవరి 1 నుంచి రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరుగుతాయనే ప్రచారం కూడా జరిగింది. అయితే దీనిపై రెవెన్యూ మంత్రి అనగాని స్పష్టత ఇస్తూ.. ఫిబ్రవరి 1 నుంచి కొత్త రిజిస్ట్రేషన్ ఛార్జీలు అమలవుతాయని ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా సగటున 0 నుంచి 20 శాతం రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరుగుదల ఉండనుంది. కొన్ని ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ ఛార్జీలు 0 శాతం మాత్రమే ఉంటాయి.

విజయవాడ, విశాఖపట్నం తోపాటు కోనసీమ, ప్రకాశం జిల్లాలోని పలు ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరిగాయి. మరికొన్ని చోట్ల ఛార్జీలను తగ్గించారు. అమరావతి పరిధిలోని 29 గ్రామాల్లో రిజిస్ట్రేషన్ విలువలు పెంచకూడదని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో ఇక్కడ పాత ఛార్జీలే ఉండనున్నాయి. రాష్ట్రంలో ఎక్కడ గ్రోత్ కారిడార్లు ఉన్నాయో అక్కడ రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరిగాయి.

# చంద్రబాబు స్థలమే కబ్జాకు యత్నం

గుంటూరు : భూముల విలువ రోజురోజుకూ పెరుగుతుండడంతో కేటుగాళ్లు కూడా అందుకు తగ్గ ప్లానతో నకిలీ పత్రాలు క్రియేట్ చేస్తున్నారు. కోట్లు సంపాదించేందుకు స్కెచ్ వేసి కేసుల్లో ఇరుక్కుంటున్నారు. ఇప్పుడు ఈ ల్యాండ్ మాఫియా ఏకంగా ఓ రాష్ట్ర ముఖ్యమంత్రి భూమిపైనే కన్నేసింది. ఆయనపై ఉన్న భూమి విలువ ఇప్పుడు కోట్లలో ఉండడంతో ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి, రుణ కోసం బ్యాంకుకు వెళ్లడంతో అసలు బాగోతం బయటపడింది. దీంతో ఈ కేసులో కీలక సూత్రధారిని పోలీసులు అరెస్ట్ చేశారు. భూముల సంరక్షణ కోసం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ల్యాండ్ కాజేసే యత్నం చేయడం హాట్ టాపిక్ అవుతోంది.బాపట్ల పట్టణం రైలుపేటకు చెందిన టీడీపీ అభిమాని మొవ్వ సుబ్బారావు అనే వ్యక్తి టీడీపీ కార్యాలయం కోసం 2000 సంవత్సరంలో అంటే సరిగ్గా 25ఏళ్ల కిందట 9.5 సెంట్ల స్థలాన్ని విరాళంగా ఇచ్చారు. దాన్ని పార్టీ అధినేత చంద్రబాబు పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ స్థలం బాపట్లలోని శ్రీనివాసనగర్ పరిధిలోని సర్వే నంబరు 969-1లో ఉంది. ఆ తర్వాత టీడీపీ అధికారంలో లేకపోవడంతో టీడీపీ పార్టీ స్థానిక నాయకత్వం కార్యాలయ నిర్మాణాన్ని అంతగా పట్టించుకోలేదు. ఈ క్రమంలోనే వైసీపీ పాలనలో భూమాఫియా ఆగడాలకు నేతల దన్ను దొరకడంతో వారు రెచ్చిపోయారు. దీని విలువ ఇప్పుడు దాదాపు రూ.1.5 కోట్లకు చేరడంతో ఏకంగా చంద్రబాబు భూమిపైనే కబ్జాదారులు కన్నేశారు. ఖాళీగా ఉన్న స్థలాన్ని , నకిలీ డాక్యుమెంట్లతో వేరొకరి పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. మున్సిపాలిటీలో ఆ స్థలానికి పన్ను కూడా వేయించుకున్నారు.

010లోనే ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చినట్టు తెలుస్తోంది. ఈ మధ్యకాలంలోనూ చంద్రబాబు పేరుపై రిజిస్ట్రేషన్ అయిన స్థలంపై లావాదేవీలు జరిగినట్టు కూడా ప్రచారం నడుస్తోంది. తాజాగా ఈ విషయం బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ దృష్టికి ఈ విషయం రావడంతో వ్యవహారం బట్టబయలైంది. ఆయన ఫిర్యాదుతోనే సత్తార్ రెడ్డి అనే వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ భూ మాఫియా ముఠాలో సత్తార్‌రెడ్డితో పాటు చీరాల మండలం పాలిబోయినవారిపాలేనికి చెందిన ఇంకో వ్యక్తి కూడా ప్రధాన సూత్రధారిగా ఉన్నట్లు విచారణలో తేలింది.నక్క సత్తార్ రెడ్డి బాపట్ల మండలం కొత్త ఓడరేవుకు చెందిన వ్యక్తి. ఆయన స్థలం విషయంలో నకిలీ డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్ చేయించే చరిత్ర ఉందని పోలీసులు చెబుతున్నారు. ఆయన వల్లే ల్యాండ్ కబ్జా చేసేందుకు ప్రయత్నాలు సులభమయ్యాయని అంటున్నారు. ఇటీవల వెలుగులోకి వచ్చిన 2023లో దొంగ పత్రాలు సృష్టించి ఎనీ వేర్ రిజిస్ట్రేషన్ ఆసరాగా నరసరావుపేటలో తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించిన ఉదంతంతో దీనికి సంబంధం ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నట్టు సమాచారం. ఆ కేసులో నరసరావుపేట పోలీసులు ఇద్దరిని అరెస్టు చేశారు. ఏదేమైనా ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ దొంగ రిజిస్ట్రేషన్ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపితినే పూర్తి విషయాలు బయటకు వస్తాయిన పోలీసులు భావిస్తున్నారు.

# తెలంగాణకు కొత్త ఎయిర్ పోర్టులు



హైదరాబాద్ : తెలంగాణలో ఎయిర్‌పోర్టులు చాలా తక్కువ. పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లలో నాలుగు, ఐదు ఎయిర్‌పోర్టులు ఉంటే.. రాష్ట్రంలో మాత్రం హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు ఎక్కటే దిక్కు. బేగంపేట ఎయిర్‌పోర్టు వీఐపీల కోసం వినియోగిస్తుండగా.. వరంగల్ మామునూర్ ఎయిర్‌పోర్టు నిజాం కాలంలో సేవలందించేది. ప్రస్తుతం మాత్రం శంషాబాద్ ఎయిర్ పోర్టు నుంచి మాత్రమే విమాన సర్వీసులు అందుబాటులో ఉన్నాయి. రాష్ట్రంలో ఎయిర్ పోర్టులు నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదనలు చేసింది. ఈ విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా కీలక ప్రకటన చేశారు. పొరుగు రాష్ట్రాల్లో బస్ డిపోల మాదిరిగా ప్రతి 150 కి.మీ ఎయిర్‌పోర్టులు ఉంటే తెలంగాణలో మాత్రం అందుబాటులో లేవని చెప్పారు. రాష్ట్రంలో కొత్త ఎయిర్‌పోర్టులు నిర్మించుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ మేరకు వరంగల్ మామునూరు, కొత్తగూడెం, రామగుండం, ఆదిలాబాద్ ప్రాంతాల్లో ఎయిర్ పోర్టులు నిర్మించాలని డిసైడ్ అయ్యారు. ఈ మేరకు కేంద్రానికి ప్రతిపాదనలు సైతం పంపించారు.తాజాగా.. తెలంగాణలో కొత్త ఎయిర్‌పోర్టుల ఏర్పాటుపై ఆశలు చిగురిస్తున్నాయి. తాజా కేంద్ర బడ్జెట్‌లో దేశవ్యాప్తంగా... 120 కొత్త ఎయిర్‌పోర్టులు ఏర్పాటుచేస్తామని ప్రకటించారు. ఈ నేపథ్యంలో తెలంగాణలోని నాలుగు ప్రతిపాదిత ఎయిర్‌పోర్టుల నిర్మాణానికి అడుగులు పడనున్నాయి. ప్రస్తుతం వరంగల్‌లోని మామునూరు ఎయిర్‌పోర్టుకు 696.14 ఎకరాల భూమి ఉంది. ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు మరికొంత భూమి అవసరమని ౦౦ఎ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. దీంతో 253 ఎకరాలను ఎయిర్‌పోర్టు నిర్మాణానికి అదనంగా కేటాయింపు చేసింది. ఇక్కడ బ్రౌన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టుకు అడుగులు పడే అవకాశాలు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు.ఇక కొత్తగూడెంలో ఎయిర్‌పోర్టు నిర్మాణానికి కూడా వేగంగా అడుగులు పడుతున్నాయి. ఇక్కడ కూడా ప్రభుత్వ భూములు భారీగా ఉన్నాయి. ఈ ప్రాంతంలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు నిర్మించనుండగా.. ఏఏఐ బృందం ఇప్పటికే ఫీజిబిలిటీ పరీక్షలను నిర్వహించింది. కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు తెలంగాణలో కొత్త ఎయిర్‌పోర్టులు ఏర్పాటు చేస్తామని తాజాగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో వరంగల్ మామునూరు, కొత్తగూడెం ఎయిర్‌పోర్టుల నిర్మాణానికి ఈ ఏడాదిలోనే అడుగులు పడనున్నాయి.

# నాక్ అక్రిడేటెడ్ కోసం తప్పు దారులు

హైదరాబాద్ : గుంటూరులో సిబిఐ అధికారులు మెరుపు దాడికి దిగారు. కోనేరు లక్ష్మయ్య యూనివర్సిటీలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. నాక్ రేటింగ్ ఇచ్చే విషయంలో లక్షలాది రూపాయల ముడుపులు చేతులు మారాయి అన్న ఆరోపణలపై ఈ తనిఖీలు కొనసాగాయి. దేశవ్యాప్తంగా విద్యాసంస్థల్లో ఏకకాలంలో ఈ తనిఖీలు కొనసాగినట్లు తెలుస్తోంది. సాధారణంగా విద్యాసంస్థలకు నాక్ గుర్తింపు ఇస్తారు. కొన్ని ప్రైవేటు కాలేజీలకు నాక్ మెరుగైన రేటింగ్స్ ఇచ్చేందుకు భారీగా ముడుపులు తీసుకున్నారన్న ఆరోపణల నేపథ్యంలోనే కేఎల్ యూనివర్సిటీలో సిబిఐ అధికారుల బృందం విస్తృత తనిఖీలు చేపట్టింది. అయితే ఈ ఆరోపణలు నిజమని తేలడంతో వైస్ ఛాన్సలర్ జీవి సారధి వర్మను అరెస్టు చేశారు. అయితే ముడుపులు తీసుకున్న వారిలో నాక్ టీం సభ్యులు ఉండడం ఆందోళన కలిగిస్తోంది.అయితే ఒక్క గుంటూరు కాదు.. దేశవ్యాప్తంగా విద్యాసంస్థల్లో ఏకకాలంలో సీబీఐ బృందాలు తనిఖీలు చేపట్టాయి. ఇందుకోసం 15 బృందాలు రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. గుంటూరు వడ్డేశ్వరంలో ఉంది కేఎల్ యూనివర్సిటీ. ౦++నాక్ అక్రిడేటింగ్ రేటింగ్ కోసం కేఎల్ యూనివర్సిటీ భారీగా నగదు ముట్ట చెప్పినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ఫిర్యాదులు అందడం.. విచారణలో సాక్షాలు దొరకడంతో రెడ్ హ్యాండెడ్ గా వైస్ ఛాన్స్ లర్ ను అరెస్ట్ చేశారు.నాక్ రేటింగ్ గుట్టు రట్టు చేశారు. అయితే వీసీ తో పాటు మరో పదిమందిని సైతం అరెస్టు చేయడం విశేషం. యూనివర్సిటీకి అనుకూలంగా రేటింగ్ ఇవ్వాలని భారీగా ముడుపులు చెల్లించినట్లు సాక్షాలతో సహా తేలింది. ఏకంగా నాక్ టీంకు లంచం ఇచ్చినట్లు సిబిఐ అధికారులు వెల్లడించారు. గుంటూరు, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, సంబల్పూర్, భోపాల్, బిలాస్పూర్ వంటి 20చోట్ల ఏకకాలంలో 15 సీబీఐ బృందాలు దాడులు చేసినట్లు తెలుస్తోంది. అక్రిడేటింగ్ వెయిటింగ్ కోసం ఇచ్చిన నగదు, బంగారం, లాప్టాప్ లు, సెల్ఫోన్లను సిబిఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దాదాపు 37 లక్షల రూపాయల నగదు, విలువైన సెల్ఫోన్లు వంటివి పట్టుబడ్డాయి.నాక్ అక్రిడేటింగ్ రేటింగ్ నకు సంబంధించి దేశవ్యాప్తంగా భారీగా అవకతవకలు జరిగాయని ఆరోపణలు ఉన్నాయి.దీనిపై పెద్దఎత్తున ఫిర్యాదులు రావడంతో సిబిఐ స్పందించింది. దేశవ్యాప్తంగా విద్యాసంస్థల కదలికలపై నిఘా పెట్టింది. అటు అక్రిడేటింగ్ ఇచ్చే నాక్ టీం పై సైతం ప్రత్యేక ఫోకస్ పెట్టింది. ఈ తరుణంలోనే దేశవ్యాప్తంగా జరిపిన తనిఖీల్లో.. భారీగా ముడుపులు అందించేందుకు విద్యాసంస్థలు సిద్ధపడినట్లు తేలింది. మొత్తానికైతే గుంటూరులో సిబిఐ దాడులు సంచలనం కలిగించాయి.

# రంగారెడ్డి, మహబూబ్ నగర్ లో బ్లేడ్ బ్యాచ్ హాల్ చల్

రంగారెడ్డి : మణికొండలో గంజాయి బ్యాచ్ హల్ చల్ చేసిన వీడియో వెలుగులోకి వచ్చింది. గంజాయి మత్తులో పోచమ్మ కాలనీ యువకుడిని ఈ గ్యాంగ్ చితకబాదింది. ఈ ఘటనలో యువకుడికి తీవ్ర గాయాలు అయ్యాయి. అయితే ఈ గ్యాంగ్ దాడి తర్వాత బైక్ వదిలి పరారైంది. పలు సార్లు పోలీసులకు ఫిర్యాదు చేసిన పోలీసులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. యువకుడి పై దాడి చేసిన గ్యాంగ్ పై రాయదుర్గం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయింది. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో గంజాయి బ్యాచ్ హడలెస్తున్నది. ఈ బ్యాచ్ పట్టణంలో రాత్రి అయితే చాలు ఎవరిపైనంటే వారిపై దాడులు చేస్తూ అడ్డూ అదుపు లేకుండా వ్యవహరిస్తుండడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. గతంలో గంజాయి బ్యాచ్ పాలమూరు పట్టణంలోని ఓ యువకుడిపై దాడి చేసిన ఘటన మరవకముందే మరో ఘటనలో రెండురోజుల కిందటే మహబూబ్‌నగర్ టు టౌన్ పోలీసులకు చిక్కారు. రెండు రోజుల కిందట న్యూటౌన్‌లోని గం జాయి బ్యాచ్ ఒకరిపై ఒకరు పదునైన ఆయుధాలతో దా డులకు పాల్పడుతుండగా స్థానికులు అందించిన సమాచారం మేరకు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.మహబూబ్‌నగర్ డీఎస్పీ ఆదేశాల మేరకు విచారణ చేపట్టి కేసు నమోదు చేసినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.

# ప్రియుడి కోసం భర్తను చంపి...

శ్రీకాకుళం : సంచలనం రేపిన శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస మండలం బొబ్బిలిపేటలో కిందటి నెల 25న జరిగిన వైసిపి నాయకుడు చంద్రయ్య హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసు దర్యాప్తులో పోలిసులకు విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి.ఈ హత్య కేసులో భార్య ఈశ్వరమ్మతో పాటు మొత్తం పది మందిని నిందితులుగా గుర్తించారు. అదుపులోకి తీసుకున్న నిందితుల్లో ఒకరు 15 ఏళ్ల మైనర్ కూడా ఉన్నాడు. ఈ కేసులోభార్య వివాహేతర సంబంధమే భర్తకు శాపంగా మారి చివరకు అతని ప్రాణాల్ని బలితీసిందని తేల్చారు పోలిసులు.మృతుడు గురుగుబిల్లి చంద్రయ్య భార్య ఈశ్వరమ్మ(32)తో అదే గ్రామానికి చెందిన చింతాడ బాలమురళి కృష్ణ(35)అనే యువకుడుకి వివాహేతర సంబంధం ఉంది. వారి వివాహేతర సంబందం భర్త చంద్రయ్యకు తెలిసి పలుమార్లు భార్యను నిలదీసాడు చంద్రయ్య. ఈశ్వరమ్మకు, బాలమురళీకృష్ణకు మధ్య ఎటువంటి సమాచారం ఉండకూడదని తలచి ఆమె ఫోన్ కూడా తీసుకున్నాడు చంద్రయ్య. అయితే తర్వాత గుట్టుగా వేరే ఒక ఫోనును బాలమురళీ? ఈశ్వరమ్మకి ఇచ్చాడు. దీంతో ఇద్దరు రహస్యంగా ఫోన్‌లో మాట్లాడుకుంటూ ఉండేవారు. ఈ క్రమంలోనే వారు శారీరకంగా కలవడానికి భర్త అడ్డుగా ఉన్నాడని భావించి అతడ్ని అంతం చేయాలని తలచారు. దీని కోసం వరుసకు తమ్ముడు అయిన ఆమదాలవలస మండలం శ్రీనివాసచార్యులపేటకి చెందిన అరవింద్‌ను సంప్రదించాడు బాలమురళీ కృష్ణ. అరవింద్ గతంలో ఒక డాబాను నిర్వహించేవాడుఅప్పట్లో దాబాలో పనిచేసే బూర్జ మండలం ఉప్పినివలసకి చెందిన గొల్లపల్లి వంశీ, సవలపురం గణేశ్, ప్రవీణ్, బొమ్మాళీ శ్రీ వర్ధన్, ఉమా మహేశ్, ఆమదాలవలస మండలం ఈశర్లపేటకి చెందిన కృష్ణ అనే యువకుల ద్వారా చంద్రయ్యను మర్డర్ చేసేందుకు పూనుకున్నాడు.ఈ గ్యాంగ్ ఆమదలవలసలోని స్థానిక డాబాలో బీర్లను సేవించి మూడు రోజులు రెక్కీ చేసి నాలుగవ రోజు బైక్ పై వస్తున్న చంద్రయ్యను దారి కాసి బీరు సీసాలు, కర్రలతో విచక్షణ రహితంగా చనిపోయినంత వరకు చంద్రయ్యను కొట్టారు నిందితులు. ఆపై చంద్రయ్య మృతదేహాన్ని గోనె సంచిలో వేసి ఆయనను చెరువు వరకు ఈడ్చుడు వెళ్లి అక్కడ పడేసారు. చంద్రయ్యను హత్య చేసిన తర్వాత అతని భార్య ఈశ్వరమ్మతో ఫోన్లో మాట్లాడి నీ భర్తని హత్య చేసేసాము ఇక మనకు ఎవరు అడ్డు లేరని ఆమెతో బాలమురళీ కృష్ణ చెప్పాడు.చంద్రయ్య స్థానిక వైసిపి నేత. అయితే గతంలో ఇదే గ్రామంలో రాజకీయ కక్షలతో ఇద్దరి హత్య గావించబడ్డారు. ఈ నేపథ్యంలో మొదట చంద్రయ్యది కూడా రాజకీయ హత్యే అయి ఉంటాదని అంతా భావించారు. అయితే కొందరు స్థానికులు హత్యకు ముందు ఆ మార్గంలో బైక్‌లతో కొందరు వ్యక్తులు చాలా సేపు ఉన్నారని , మద్యం కూడా సేవిరించారని చెప్పడంతో పోలీసులు దానిపై దర్యాప్తు చేపట్టుగా నిందితులు దొరికిపోయారు.నిందితులు హత్యకు ఉపయోగించిన ఒక కారు, మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. నిందితులను స్థానిక ఆముదాలవలస కోర్టులో హాజరు పరిచారు.

# బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు

రంగారెడ్డి:రంగారెడ్డి జిల్లా ఆమన్ గల్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు జరిగాయి. ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని చంద్రాయన్‌పల్లి, చిన్న తండా, పెద్ద తండా,శ్రీరామ్ నగర్ తండాలో కాంగ్రెస్, బీజేపీ ఖాళీ అయ్యాయి. బీఆర్ఎస్ సీనియర్ నేత ప్రత్యనాయక్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ లో భారీ చేరికలు జరిగాయి. 40 సంవత్సరాలు బీజేపీ, కాంగ్రెస్ లో పనిచేసిన సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు బీఆర్ఎస్ లో చేరారు.

# ర్యాగింగ్‌లో విద్యార్థి బలి

కరీంనగర్ : ఉన్నత విద్యాభ్యాసం చేస్తున్నా...ర్యాగింగ్ భూతం వీడటం లేదు. విద్యావ్యవస్థలో కాలనుగుణంగా ఎన్నో మార్పులు వచ్చినా...ఈ ర్యాగింగ్ జాడ్యం మాత్రం వదలడం లేదు. అమాయక విద్యార్థులు ర్యాగింగ్ ఒత్తిడి తట్టుకోలేక తీవ్ర మానసిక వేదనకు గురవుతుండగా...మరికొందరు బలవన్మరణానలకు( పాల్పడుతున్నారు. కరీంనగర్‌లో ఓ పీజీ విద్యార్థిని ఈ ర్యాగింగ్ కాటుకు బలైపోయింది. కరీంనగర( ప్రతిమ మెడికల్ కళాశాలలో పీజీ వైద్యవిద్యార్థిని ఆత్మహత్య కలకలం సృష్టిస్తోంది. తోటి విద్యార్థులు ర్యాగింగ్( చేయడం వల్లే ఆర్తీ సాహు బలవన్మరణం పాలైందని తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. హైదరాబాదలోని అబిడ్స్‌కు చెందిన రాజేంద్రసాహు కుమార్తె ఆర్తీసాహు...కరీనంగర్ వైద్య కళాశాలలో పీజీ సెకండీయర్ చదవుతోంది. అయితే కొంతకాలంగా తోటివిద్యార్థులు ఆమెను ర్యాగింగ్ చేస్తున్నారని...తీవ్ర అవమానాలకు గురిచేస్తున్నారంటూ ఆణె తల్లిదండ్రుల వద్ద వాపోయింది. అయితే వారు ఆమెకు నచ్చజెప్పి కళాశాలకు పంపిస్తున్నారు. మరికొన్నిరోజులు ఆగితే చదువు పూర్తవుతుందని...ఈ సమయంలో వారితో గొడవలు వద్దని బుజ్జగించారు. అయితే జనవరి 30న హాస్టల్ రూమ్ లో ఆర్తీ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించగా....గమనించిన విద్యార్థులు హుటాహుటిన ఆమెను ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్సపొందుతూ కీర్తిసాహు కన్నుమూసింది.అయితే తన కుమార్తె బలవన్మరణానికి తోటి విద్యార్థి ఆశిష్(కారణమని ఆర్తీ తండ్రి రాజేంద్రసాహు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కళాశాలలో చేరినప్పటి నుంచి ఆశిష్...ఆర్తీని ర్యాగింగ్ చేస్తున్నాడని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నాడు. రెండు నెలల క్రితం అందరి ముందు చెప్పుమీద కొట్టాడని ఆయన పోలీసులకు తెలిపాడు. ఈ విషయం తమతో చెబితే...మేమే సర్దుకుపొమ్మని చెప్పామని ఆయన కన్నీటిపర్యంతమయ్యాడు. రోజురోజుకు ఆశిష్ ఆగడాలు పెచ్చుమీరుతున్నాయని ఆర్తీ తమతో చెప్పేదన్నారు. జనవరి 28న తోటి వైద్య విద్యార్థులందరూ అశీష్ ఇంటికి వెళ్లగా... ఆర్తీ మాత్రం వెళ్లలేదని ఆయన వివరించారు. అందరూ వస్తే నువ్వు ఎందుకు రాలేదని ఆర్తీసాహును ఆశిష్ కోప్పడంతో...జనవరి 29న ఒంటరిగా ఆమె ఆశిష్ ఇంటికి వెళ్లిందని అక్కడ ఏం జరిగిందో తెలియదు కానీ...తిరిగి హాస్టల్‌కు వచ్చిన మరుసటి రోజే పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆర్తిసాహు తండ్రి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఆర్తీ మరణం వెనక డాక్టర్ ఆశిష్ హస్తం ఉన్నట్లు అనుమానాలు ఉన్నాయని...విచారణ జరిపి న్యాయం చేయాల్సిందిగా ఆయన పోలీసులనుకోరాడు. ముఖ్యంగా ఈ ర్యాగింగ్ భూతం వైద్యకళాశాలల్లోనే ఎక్కువగా ఉండటం కలకలం రేపుతోంది. కొద్దిరోజుల క్రితమే నల్గొండలోనే వైద్య కళాశాలలో ర్యాగింగ్‌కు పాల్పడ్డారని ఓ జూనియర్ డాక్టర్ సహా ముగ్గురు వైద్య విద్యార్థులపై వేటుపడింది. అలాగే ఖమ్మం వైద్యకళాశాలలోనూ నూతనంగా చేరిన విద్యార్థి హెయిర్‌స్టైల్ బాగోలేదని...మరోసారి ఇలా కనిపిస్తే ఊరుకోమంటూ సీనియర్ విద్యార్థులు హెచ్చరించడం కలకలం సృష్టించింది. పాలమూరులోనూ విద్యార్థులను సీనియర్లు గోడకుర్చీ వేయించడం వంటి ఘటనలు బయపడ్డాయి. ప్రతి వైద్య కళాశాలలోనూ యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఉన్నప్పటికీ....అవి తీసుకునే చర్యలు నామమాత్రమేనని విద్యార్థులు వాపోతున్నారు. కమిటీకి ఫిర్యాదు చేసినా...చిన్నచిన్న విషయాలు పట్టించుకోవద్దని బాధితులకు హితబోధలు చేస్తున్నారు.ర్యాగింగ్‌కు పాల్పడటం క్రిమినల్ చర్య అంటూ న్యాయస్థానాలు సహా యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ హెచ్చరించినా...సీనియర్ విద్యార్థుల ఆగడాలు ఆగడంలేదు. అటు కళాశాల యాజమాన్యాలు, ప్రిన్సిపాళ్లకు సైతం ప్రత్యేక మార్గదర్శకాలు ఉన్నా...ర్యాగింగ్ భూతం విజృంభిస్తూనే ఉంది.

# ఫిబ్రవరి 7న హలో మాదిగ చలో హైదరాబాద్.

## లక్ష డబ్బులు వేల గొంతులు కార్యక్రమం విజయవంతం చేద్దాం.

గజ్వేల్:04 ఫిబ్రవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

కోట్లాది ప్రజల ఆకాంక్ష అయిన ఎస్సీ వర్గీకరణ కోసం ఫిబ్రవరి 7న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో నిర్వహించ తలపెట్టిన లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమాన్ని మాదిగల సంస్కృతిగా మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని ప్రజ్ఞాపూర్ లోని ఏసీపి ఆఫీస్ ముందు గల అంబేద్కర్ విగ్రహం వద్ద



చలో హైదరాబాద్ వాల్ పోస్టర్లు ప్రజ్ఞాపూర్ అంబేద్కర్ సంఘం మరియు జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎంఈఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి, ఎంఈఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉప్పరపల్లి నాగభూషణం, ఎంఈఎఫ్ గజ్వేల్ మండల అధ్యక్షులు సల్ల శ్రీనివాస్ లు మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలోని మాదిగలంతా పార్టీలకు సంఘాలకు అతీతంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు గుండ్ర నర్సయ్య, డాకని బిక్షపతి, ఈదుగాని శివులు, నర్సి చంద్రయ్య, గుండ్ర నర్సింలు, సల్ల సత్తయ్య, సాయి నర్సింలు, లాయర్ ఎల్లం, చిత్ర ఆర్ట్స్ నర్సింలు, గుండ్ర రామచంద్రం, నర్సి మల్లేశం, గూండ్ర సాయిలు, డాకని దత్తయ్య, గుండ్ర యాదగిరి, డాకని నర్సింలు, భూమిని లక్ష్మీ నర్సయ్య, క్యాసారం కృష్ణ, సల్ల మహిపాల్, ఈది స్వామి, సల్ల కిరణ్, ఈది రవి, నర్సిలింగం, రాజి కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు దుస్తుల వితరణ చేసిన రాయపోల్ గ్రామ యువత

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఫిబ్రవరి 04.


సిద్దిపేట జిల్లా రాయపోల్ గ్రామానికి చెందిన సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయపోల్ పాఠశాలకు చెందిన విద్యార్థులకు క్రీడా దుస్తులను కనకయ్య, స్వామి, నరేష్, ప్రవీణ్, కుమార్, పర్శరాములు అందజేశారు. విద్యార్థులకు వాలీబాల్ ఆసుకోడానికి యూనిఫామ్ ఉండాలనే ఉద్దేశంతో గ్రామ యువకులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, ఫిజికల్ డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వాసికి సిల్వర్ మేడల్



నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04 (ప్రజా కలం) తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ స్టేట్ మీట్ లో భాగంగా షాట్పుట్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించిన ఉమెన్ పోలీస్ కానిస్టేబుల్ నీతా రెడ్డిని ఖైరతాబాద్ సీఐడీ ఎస్పీ మద్దిపాటి శ్రీనివాస్ అభినందించారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన నీతా రెడ్డి హైదరాబాదులోని ఇన్వెస్టిగేషన్ డిపార్ట్మెంట్లో విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల కరీంనగర్ లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో మెడల్ సాధించడంతో ఆమెను ప్రశంసించారు.

# నిజామాబాద్ జిల్లాలో పెరిగిన ఎంపీటీసీ స్థానాలు




నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04 (ప్రజా కలం) నిజామాబాద్ జిల్లాలో ఎంపీటీసీ స్థానాలు పెరిగాయి. ఇందుకు సంబంధించి తుది జాబితాను అధికారులు ప్రకటించారు. ఈ మేరకు గతంలో జిల్లాలో 299 ఎంపీటీసీ స్థానాలు ఉండగా కొత్తగా ఏర్పడిన మండలాలను కూడా కలిపి జనాభా ప్రాతిపదికన 307 స్థానాలను గుర్తించారు. కొత్తగా చందూర్లో 2, ఎంపీటీసీ మోస్రాలో, మాక్లూర్, నంది పేట్, డొంకేశ్వర్, సాలూర మండలానికి ఒకటి చొప్పున ఎంపీటీసీ స్థానాలను ఏర్పాటు చేశారు.

# జిల్లా బృందానికి సిల్వర్ మెడల్

నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04 (ప్రజా కలం) జాతీయస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్లో భాగంగా 4x100 మీటర్ల రిలేలో నిజామాబాద్ జిల్లా అథ్లెట్లు సిల్వర్ మెడల్ సాధించారు. కేరళ రాష్ట్రంలో జరిగిన మాస్టర్స్ అథ్లెటిక్స్లో భాగంగా జిల్లాకు చెందిన గోపి, దినేష్, ఉత్తమ్తో పాటు ఇది వరకు నిజామాబాద్లో ఎస్ఏహెచ్ఐగా పని చేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు ఇందులో పాల్గొన్నారు. అద్భుత ప్రతిభను ప్రదర్శించి సిల్వర్ మెడల్ సాధించారు.






# అరుంధతి వైద్య కళాశాల విద్యార్థుల క్యాన్సర్ వ్యాధి అవగాహన

మల్కాజిగిరి,ఫిబ్రవరి04,(ప్రజా కలం ప్రతినిధి)

మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి సూచన మేరకు మంగళవారం నేరేడుమెట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అరుంధతి వైద్య కళాశాల విద్యార్థుల ద్వార క్యాన్సర్ వ్యాధి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అరుంధతి హాస్పటల్ డైరెక్టర్ మర్రి దీరెన్ రెడ్డి తెలిపారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా అరుంధతి మెడికల్ సైన్సెస్ మరియు హాస్పటల్ విద్యార్థులు నేరేడ్ మెట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు నాటిక ప్రదర్శన ద్వారా క్యాన్సర్ వ్యాధికి గల కారకాలు,వాటి ప్రభావం, క్యాన్సర్ ని తగ్గించే వివిధ మార్గాల గురించి అవగాహన కల్పించారు. అంతకుముందు అరుంధతి మెడికల్ కాలేజీ విద్యార్థులు,ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు డిగ్రీ కళాశాల నుండి నేరెడ్ మెట్ చౌరస్తా వరకు క్యాన్సర్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేరెడ్మేట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రాజు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి అడవి రాజు,అరుంధతి మెడికల్ కాలేజీ డైరెక్టర్ మర్రి దీ రెన్ రెడ్డి,డీన్ డా,,ఉదయ్ కుమార్ ,వైద్యులు డాక్టర్ శశి కిరణ్ (ఆంకాలజిస్ట్),డాక్టర్ అభిలాష(గైనకాలజిస్ట్),ఎం ఎల్ ఆర్ ఐ టి ఎన్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నాయిని ఉదయ్ రంజన్ గౌడ్,ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు,అరుంధతి మెడికల్ కళాశాల మరియు డిగ్రీ కళాశాల విద్యార్థులు, నాయకులు నర్సింగ్, రెబ్బ వాసు,నాగు,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై పెద్ద ఎత్తున నిరసనలు



కూకట్ పల్లి, ఫిబ్రవరి 04, ప్రజా కలం ప్రతినిధి: ంంద్ర బడ్జెట్లో తెలంగాణకి జరిగిన అన్యాయంపై కాంగ్రెస్ పార్టీ నిరసనలు కొనసాగుతున్నాయి. టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ పిలుపుమేరకు కూకట్ పల్లి నియోజకవర్గంలో సోమవారం సాయంత్రం మూసాపేట చౌరస్తా వద్ద కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి రాస్తారోకో నిర్వహించారు. కేంద్రా ప్రభుత్వానికి మరియు నిర్మల సీతారామన్ కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తు నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. కేంద్ర బడ్జెట్ వల్ల తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని, రాష్ట్రం నుంచి 8 మంది ఎంపీలను గెలిపిస్తే కనీస కృతజ్ఞత లేకుండా రాష్ట్రానికి మొండి చేయి చూపించారని ధ్వజమెత్తారు. బడ్జెట్ కేటాయింపులపై ప్రతి వేదిక మీద బిజెపి తీరును ఎండగడతామన్నారు. బడ్జెట్లో రాష్ట్రానికి కేంద్రం పెద్ద గుండు సున్నా ఇచ్చిందని, తెలంగాణ ప్రజలు కూడా రానున్న ప్రతి ఎన్నికల్లో బిజెపికి అంతే స్థాయిలో తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. తెలంగాణ ప్రజల ఆత్మాభిమానాన్ని తక్కువ అంచనా వేయొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సి సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్ నిర్లక్ష్యం.. ఆగిన రోడ్డు నిర్మాణ పనులు...!!

వికారాబాద్ ఫిబ్రవరి 04(ప్రజాకలం ప్రతినిధి )

దేవుడు వరమిచ్చిన పూజారి అడ్డుకున్నట్లు ఉంది. ప్రభుత్వం కోట్లు నిధులతో రోడ్డుకు నిధులు విడుదల చేయగా కాంట్రాక్టు నిర్లక్ష్యం వలన ఎక్కడి గొంగళి అక్కడే వదిలేసినట్లు తెలుస్తుంది. నవాబుపేట మండలంలోని అక్నాపూర్ గ్రామం నుండి నారేగూడ గ్రామనికి వెళ్ళే రోడ్డుపనుల్లో అక్నాపూర్ గ్రామం ఊరి చివరలో కొంత దూరం కంకర పోసి రోడ్డు వేయడం మరిచారు. కాంట్రాక్టర్ అసమర్థతతోనే రోడ్డు నిర్మాణ పనులు నిలిచిపోయాయని వాహనదారులు ఆరోపిస్తున్నారు. అక్నాపూర్ గ్రామం నుండి నారేగూడ వెళ్లే నూతన రోడ్డు వేయడానికి నిధులు మంజూరయ్యాయి. పనులు మొదలుపెట్టిన కాంట్రాక్టర్ రోడ్డుకు మట్టి దొరుకడం లేదని దాదాపు మూడు సంవత్సరాలు గడుస్తున్నా రోడ్డు వేయకపోవడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. నిత్యం రాత్రింబవళ్లు చించల్ పేట్ నుండి అక్నాపూర్ గ్రామ ప్రజలు ఉపాధి పనినిమిత్తం హైదరాబాద్ వెళ్లే ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. రాత్రి వేళలో కంకర మీద ప్రయాణం చేయలేక ద్విచక్ర వాహనదారులు జారీపడి ప్రమాదాలు



జరిగిన సందర్భాలు ఉన్నాయి. రెండు సంవత్సరాలకు పైగా గడుస్తున్నా ఇంకా రోడ్డు వేయకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతోనే పనులు మధ్యలోనే వదిలేశారని పలువురు ఆరోపిస్తున్నారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఫలితం దక్కడం లేదని అక్నాపూర్ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇలా నిత్యం రద్దీగా ఉండే ఆ రోడ్డు పనులను ఇప్పటికైనా అధికారులు స్పందించి త్వరగా రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని వాహనదారులు కోరుచున్నారు.

# ఏఐయం లీడ్ స్కూల్ విద్యార్థి షణ్ముక్ సాయిని అభినందించిన డిఎస్పి ఆర్ సతీష్ కుమార్



ప్రజాకలం ప్రతినిధి పాల్వంచ ఫిబ్రవరి 04

శనివారం నాడు ఖమ్మంలో జరిగిన నేషనల్ లెవెల్ కరాటే కాంపిటీషన్లో పాల్వంచ ఏ ఐ యం లీడ్ స్కూలుకు చెందిన ఎనిమిదవ తరగతి విద్యార్థి షన్మక్ సాయి ప్రథమ బహుమతి పొందిన సందర్భంగా పాల్వంచ డిఎస్పి ఆర్ .సతీష్ కుమార్ మరియు సీఐ కే సతీష్ అభినందించారు... ఈ సందర్భంగా డిఎస్పి సతీష్ కుమార్ అభినందనలు తెలియజేస్తూ విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో కూడా తమ ప్రాతినిధ్యం కనపరచాలని ఆకాంక్షించారు. ఏ ఐ యం లీడ్ స్కూల్లో విద్యార్థుల కు చదువులతోపాటు ఆటల్లో కూడా వారి ప్రాతినిధ్యాన్ని అందించటం గొప్ప అంశమని అభినందించారు.. నేషనల్ లెవెల్ కరాటే కాంపిటీషన్లో మొదటి బహుమతి సాధించడం పాల్వంచకు దక్కిన ఒక అదృష్టంగా ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రెంటాల నాగభూషణం మాట్లాడుతూ ఏ ఐ యం లీడ్ స్కూల్ కాన్సెప్ట్ బేస్ డ్ లెర్నింగ్ లో విద్యాబోధన జరుగుతుందని విద్యార్థులు ప్రతిదీ వ్యక్తిగత అనుభవాల ద్వారా నేర్చుకుంటారని క్రీడలకు పాఠశాలలో ప్రాధాన్యత ఇస్తున్నా మని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో పాల్వంచ పట్టణ సీఐ కే సతీష్, ఎస్ఐ డి .రాఘవయ్య. పాఠశాల ఏవో మోహన్ రావు, పి ఈ టి రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి పరామర్శించిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్..

గజ్వేల్ : 04 ఫిబ్రవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ మండలంలోని కోమటి బండ గ్రామనికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఉబ్బని స్వామి వయసు 40 అనారోగ్యంతో మృతి చెందడంతో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పరామర్శించారు. ఇటీవల పలు అనారోగ్య సమస్యలు సంభవించి మృత్యువాత పడటం పట్ల సానుభూతిని వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఇంటికి పెద్ద దిక్కు కోల్పోవడంతో వారికి ధైర్యము చెప్పడం జరిగింది. పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుందని వారు పార్టీకి చేసిన సేవను గుర్తు చేయడం జరిగింది. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. వారిది నిరుపేద కుటుంబం కావడంతో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, గ్రామా పార్టీ అధ్యక్షుడు భాస్కర్ ప్రభాకర్ తుం నార్సింలు మరియు కార్యకర్తలు తదితరులు ఉన్నారు..



# బాధిత కుటుంబాలకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఫిబ్రవరి 04.

నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ కొండంత అండగా నిలుస్తుంది అని దౌల్తాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పడాల రాములు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కనకయ్య అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలో హైమద్ నగర్ గ్రామానికి చెందిన షేక్ సఫియాకు 30,000 వేల రూపాయలు, తిర్మలాపూర్ గ్రామానికి చెందిన వెంకన్నగారి రాములమ్మకు 60,000 వేల రూపాయలు, దౌల్తాబాద్ మండల అప్పాయిపల్లి గ్రామానికి చెందిన కాశబోయిన శేఖర్ కు 32,500 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బందారు లాలు, టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి తదితరులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తోటి డ్రైవర్ కుటుంబానికి చేయూత

## టి.జిఆర్ టిసి హైర్ బస్ యూనియన్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో మెంబర్స్

**గజ్వేల్ : 04 ఫిబ్రవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )**

గజ్వేల్ నియోజకవర్గంలోని కోమటి బండ గ్రామంలో కుటుంబ కలహాలతో ప్రైవేట్ ఆర్టీసీ డ్రైవర్ స్వామి మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న తోటి డ్రైవర్లు మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ,



టిజిఆర్ టిసి హైర్ బస్ యూనియన్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో మెంబర్స్ వారి ఖర్చుల నిమిత్తం 10,000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు నర్సింగరావు,పి.ప్రవీణ్, హుస్సేన్,శేఖర్,యం.ప్రవీణ్, యాదగిరి,లక్ష్మణ్ రెడ్డి,శ్రవణ్ కుమార్, జె.రాజు ఆర్టీసీ డ్రైవర్ లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 141 ఫిర్యాదులు

నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04 (ప్రజా కలం)

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. కలెక్టరేట్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 141 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీఆర్డీవో సాయాగౌడ్, ఆర్డీవో రాజేంద్రకుమార్ అర్జీలు అందజేశారు.



# ‘యువతలో పెరుగుతున్న హిందూ భావన, దేశభక్తి’.

- ప్రతి శనివారం ‘హనుమాన్ చాలీసా పారాయణంతో’ మారుమ్రోగుతున్న శ్రీరామదూత ఆలయాలు
- వి హెచ్ పి, బజరంగ్దళ్ ప్రతినిధుల చొరవతో ఆధ్యాత్మికత వైపు మళ్లుతున్న చిన్నారులు, యువత, మహిళలు ప్రజలు....
- హలో.. హాయ్.. నమస్తే... కు బదులుగా జైశ్రీరామ్ అంటూ పలకరింపు....
- గోరక్షణలో సైతం ముందుకు దూసుకెళ్తున్న యువత....

ప్రజా కలం ప్రత్యేకం..









ఆలయంలో హనుమాన్ చాలీసా పారాయణం చేస్తున్న దృశ్యం.

**ఎల్లారెడ్డి ఫిబ్రవరి 04 ప్రజా కలం ప్రతినిధి :** ప్రస్తుతం సమాజంలో ఎటు చూసినా క్షణం తీరిక లేకుండా ఉరుకుల, పరుగుల జీవితం.. ఏ వృత్తిలో అయినా తప్పని ఒత్తిడి ఆర్థిక, వృత్తి పరమైన లక్ష్యాల సాధనలో నిరంతరం మునిగి తేలాల్సిన పరిస్థితులు. ఇప్పుడు అందరూ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య ఇది. యువతపై ఈ ఒత్తిడి ఇంకా ఎక్కువగా ఉంది. అందుకే కుదిరినప్పుడల్లా వీలైనంత ప్రశాంతంగా గడిపేందుకు, మనసును సాంత్వన పరుచుకునేందుకు, తనను తాను కొత్తగా ఆవిష్కరించుకునేందుకు.. భగవంతుడే అంతిమ సత్యం అన్న విషయాన్ని గ్రహించేందుకు మనిషి ప్రయత్నాలు చేస్తున్నాడు. ఇక కరోనా సృష్టించిన కల్లోలాన్ని అనుభవించిన తర్వాత జీవితంలోని కల్లోల పరిస్థితులను అధిగమించడానికి ఆధ్యాత్మిక క్షేత్రాల దర్శన తప్ప మరో మార్గం కనిపించడం లేదు. ఎప్పుడు చూసినా ఆలయాల్లో భక్తుల రద్దీ..కృష్ణారామా అనుకుంటూ తీర్థయాత్రలు చేయాల్సిన వయసు అని.. వృద్ధాప్యం గురించి తెలుగు నాట ఓ సామెత ఉంది. బాధ్యతలన్నీ తీరిపోయి.. పిల్లలు, వారి పిల్లలు ఎవరి పనుల్లో వారు నిమగ్నమవ్వడంతో శేషజీవితం ప్రశాంతంగా గడిపేందుకు, మరణం తర్వాత ఏమవుతుందన్న సందేహాలకు దూరం జరిగేందుకు పుణ్యక్షేత్రాల సందర్శనకు బయలుదేరే వారు. కానీ ఇప్పుడా సామెత మార్చి రాయాల్సిన సందర్భం వచ్చేసింది. ఖాళీ దొరికితే ఆలయాలకు పరుగులు తీస్తున్న వారి జాబితా అంతకంతకూ పెరిగిపోతోంది. ప్రత్యేక పూజలు, పొర్లు దండాలు, ఉపవాసాలు, మొక్కులు అంటూ ఎప్పుడు చూసినా ఆలయాల్లో భక్తులు కనిపిస్తూనే ఉన్నారు.

**పుణ్యక్షేత్రాల సందర్శనకు యువత పోటీ..**

ఒకప్పుడు వెకేషన్ అంటే ఏ గోవానో ఇంకేదో బీచ్‌కు వెళ్లడమో అన్న అభిప్రాయం ఉండేది. కానీ గత వేసవికాలంలో దేశంలో ఎక్కువమంది ప్రజలు సోషల్ మీడియాలో చేసిన పోస్టులన్నీ ఆలయాల సందర్శనకు సంబంధించినవే. దక్షిణ భారతదేశంలో ఆలయాలతో పాటు చార్ ధామ్, అయోధ్య, వారణాసి, ఉజ్జయిని వంటి పుణ్యక్షేత్రాలన్నింటినీ సందర్శించేందుకు యువత పోటీ పడింది. పుణ్యక్షేత్ర దర్శనం, పర్యాటక ప్రాంతాల సందర్శనం కలిపి ఉన్న టూరిజం ప్యాకేజీలతో కొన్ని కంపెనీలకు కాసుల వర్షం కురిసింది. మన దేశంలోనే కాదు విదేశాల నుంచీ భక్తులు మన ఆధ్యాత్మిక క్షేత్రాలకు భారీగా తరలివస్తున్నారు.

**హాయ్.. హాలో.. నమస్తే... కు బదులు జైశ్రీరామ్...**

ముఖ్యంగా కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ ప్రతినిధులు చొరవతో ఎల్లారెడ్డి మున్సిపల్ కేంద్రంతో పాటు ప్రతి గ్రామంలో, మారుమూల తండాలలో కూడా ఆధ్యాత్మిక భావన రోజురోజుకు పెరుగుతోంది. గత సంవత్సర కాలంగా ప్రతి శనివారం మన ఆలయాల్లో నిర్విరామంగా హనుమాన్ చాలీసా పారాయణం కొనసాగుతూనే ఉంది. ఇందుకు విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ప్రతినిధులైన వినోద్ కుమార్, తులసీదాస్ లతో పాటు పలువురు యువకులు గ్రామ గ్రామం తిరిగి, తండా తండా తిరిగి ఆధ్యాత్మిక భావనపై అవగాహన కల్పించడమే కారణం. అలాగే విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ కమిటీలో ఏర్పాటు చేసి గ్రామాల్లో ఆధ్యాత్మిక భావన భక్తి భావన పెంచుతున్నారు. అంతేగాక గోసేవ చేస్తూ గోవులను కబేలాలకు తరలిస్తున్న లారీలను ఆపుతూ వాటిని రక్షిస్తూ ఉన్నారు. ఇందుకోసం యువత రాత్రింబవళ్లు శ్రమిస్తూ గోవులను కాపాడుతున్నారు. ప్రతి శనివారం రాత్రి 7:00 అయింది అంటే చాలు ఆయా గ్రామాల్లోని హనుమాన్ ఆలయాలు చాలీసా పారాయణానికి వచ్చే చిన్నారులు యువకులు మహిళలతో నిండిపోతున్నాయి.

## ప్రతి శనివారం తప్పకుండా చాలీసా కు వెళ్తా



నేను ఎల్లారెడ్డి పట్టణంలోని మోడల్ స్కూల్ లో ఆరో తరగతి చదువుతున్నాను. ప్రతి శనివారం తప్పకుండ హనుమాన్ చాలీసా పారాయణానికి వెళ్తాను. నేను హనుమాన్ చాలీసా పారాయణానికి వెళ్లినప్పటినుండి ఆధ్యాత్మిక గీతాలు పాడటం అలవాటు చేసుకున్నారు. అలాగే హిందూ సమాజం గురించి తెలుసుకుంటున్నాను. ఇప్పుడు నేను మా దోస్తులను జైశ్రీరామ్ అనే పలకరిస్తారు. చాలీసా పారాయణం తర్వాత భజన కీర్తనలతో పాటు దేశభక్తి గీతాలు ఆలపిస్తాను.

– గోనె సాయి చరణ్,
ఆరో తరగతి విద్యార్థి.

## హిందూ ధర్మరక్షణకు తన వంతు కృషి



హిందూ ధర్మ రక్షణకు నా వంతు కృషి చేస్తున్నాను. నాకు చిన్నప్పటి నుంచి హిందుత్వం ఉంటే ఎంతో ఇష్టం. అందు మూలంగానే ఆర్ఎస్ఎస్,భజరంగ్దళ్, విశ్వహిందూ పరిషత్ కార్యక్రమాల వైపు ఆకర్షతుడైనయ్యాను. ప్రస్తుతం కామారెడ్డి జిల్లాలో ఉన్న ప్రతి గ్రామంలో హనుమాన్ చాలీసా సత్సంగ కార్యక్రమాలు నిర్వహించేలా చూస్తున్న. విశ్వహిందూ పరిషత్ యొక్క సంకల్పం నెరవేర్చడానికి ఏ సమయంలో అయినా సరే ముందుంటా. చిన్నారులు, పెద్దలు, యువత, మహిళలు అందరూ కూడా ఆధ్యాత్మికత వైపు అడుగులేస్తే మన యొక్క సనాతన ధర్మం, మన సంస్కృతులను సంప్రదాయాలను మనం కాపాడుకోగలగా వ్యక్తులుగా తయారవుతాం.

–వినోద్ కుమార్
విశ్వహిందూ పరిషత్ కామారెడ్డి జిల్లా సంఘటన మంత్రి

## గోరక్షయే తన ప్రథమ కర్తవ్యం



చట్టానికి వ్యతిరేకంగా కొనసాగుతున్న గోవధ ను నిషేధించడమే తన ప్రథమ కర్తవ్యం. ఇందులో భాగంగా ఎన్నోసార్లు కబేళాలకు తరలిస్తున్న గోమాతలను అడ్డుకొని రక్షించడం జరిగింది. గోమాత తల్లి వంటిది దాన్ని కాపాడుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత. ఎప్పటికప్పుడు గ్రామాలలో తిరుగుతూ ప్రజలను గోవులను విక్రయించకూడదని చైతన్యం చేస్తున్నాను. ఈ నిరంతర ప్రక్రియలో తాను ఎల్లప్పుడూ ముందుంటాను.

– తులసీదాస్, కామారెడ్డి జిల్లా విశ్వహిందూ పరిషత్ గోరక్ష ప్రముఖ్

# డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

### జోనల్ కమిషనర్ కు కార్పొరేటర్ మేకల సునీత వినతి

మల్కాజిగిరి,ఫిబ్రవరి 04, (ప్రజా కలం ప్రతినిధి)

గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ మంగళవారం జోనల్ కమీషనర్ రవి కిరణ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొంతకాలంగా పెండింగ్ లో ఉన్న పనులు ఆగిపోవడంతో పలు ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లామని చెప్పారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ త్వరలో నిధులు మంజూరుకు చర్యలు చేపడతారని హామీ ఇచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్,మల్లికార్జున నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధి అచ్యుతరావు, కావాలి శ్రీనివాస్,నర్సింగ్ రావు తదితరులు ఉన్నారు.




# విధులకు హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకోవాలి

### లేబర్ కార్యాలయం ముందు సిపిఐ నాయకుల ఆందోళన

**సంగారెడ్డి ఫిబ్రవరి 04 ప్రజాకలం ప్రతినిధి:** సంగారెడ్డి నారాయణఖేడ్ లోని సహాయ కార్మిక కార్యాలయం ముందు సిపిఐ నాయకులు, కార్మికులు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఐ నాయకులు ఆనంద్, చిరంజీవిలు మాట్లాడుతూ..ఖేడ్ లోని కార్మిక శాఖ కార్యాలయం సహాయ కార్మిక అధికారి గిరిరాజు,జూనియర్ అసిస్టెంట్ సాయులు లు విధులకు సక్రమంగా హాజరు కావడం లేదన్నారు.చుట్టపు చూపుగా మాత్రమే విధులకు హాజరవుతు వేతనాలు మాత్రం పూర్తిగా పొందుతున్నారు అన్నారు.వివిధ పథకాల లబ్దిదారులు వారికి రావాల్సిన పథకాల కోసం ఏడాది కాలంగా చెప్పులు అరిగేలా కార్యాలయం చుట్టు తిరుగుతున్న అధికారుల జాడ కనిపించకపోవడంతో నిరాశగా వెళ్లిపోతున్నారు అన్నారు.కొత్త లేబర్ కార్డు నమోదు కోసం వచ్చిన వారిని నీవు కూలి పనిచేవాడిలా లేవని,మంచి దుస్తులు ధరించావు,బట్టలకు దుమ్ము పట్టలేదని, మహిళలకు లేబర్ కార్డ్ ఎందుకు ఇవ్వాలని కార్మికులతో దురుసుగా ప్రవర్తిస్తూ వారిని అవమానిస్తున్నారు అన్నారు.ఇలా అనేక కారణాలతో వారికి ఇబ్బందులకు గురిచేస్తున్నారు అన్నారు.కొంతమంది వారి కుటుంబ సభ్యులు మరణించడంతో ప్రభుత్వం నుండి వచ్చే ప్రమాద మరియు సాధారణ మరణం డబ్బుల కోసం 6 నెలలు,ఏడాది కాలంగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్న అధికారులు కనికరించడం లేదన్నారు.400 కార్డులు పెండింగులో ఉన్నాయని చెబుతు, వాటి పని నిమిత్తమే హైదరాబాద్ ప్రధాన కార్యాలయానికి వెళుతున్నానని రోజు చెబుతున్న సహాయ కార్మిక అధికారి గిరిరాజు మరి నెలల తరబడి కూడ పెండింగులో ఎందుకు ఉంచారు అని అన్నారు.ఎప్పుడైనా విధులకు వచ్చిన మధ్యాన్నం 1 గంటల తర్వాతనే వస్తున్నారు అన్నారు.నారాయణఖేడ్ లోనే గది అద్దెకు తీసుకున్నానని చెబుతున్న గిరిరాజు మరి రోజు విధులకు ఎందుకు రావడం లేదు అన్నారు. కార్యాలయంతో సంబంధం లేని వ్యక్తులతో ప్రతీ రోజు కార్యాలయం తెరిపించి వారితో సార్ రోజు వస్తున్నాడని మాట్లాడిస్తున్నాడు అన్నారు.విధులకు హాజరుకాకున్న పూర్తిస్థాయి హాజరుతో పూర్తిగా వేతనాలు పొందుతున్న వారిపై జిల్లా,రాష్ట్ర అధికారులు చర్యలు తీసుకోవాలని లేని యెడల జిల్లా లేబర్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్, పుప్పాల అశోక్,కార్మికులు విజయ్,పాపయ్య, అశోక్ తదితరులు ఉన్నారు.



Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com